గౌతమ్ న్యూస్ తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GTV GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GTV GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 99, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1 శనివారం - 11 - మే - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2

## కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు

మే 24వ తేదీకి వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు
బెయిల్ పిటిషన్‌పై వాదనలకు సమయం కోరిన ఈడీ
తదుపరి గడువులోగా స్పందన తెలియజేయాలన్న హైకోర్టు జడ్జి


2

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీం కోర్టులో ఊరట... మధ్యంతర బెయిల్ మంజూరు

ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేజ్రీవాల్ ను మార్చి 21న అరెస్ట్ చేసిన ఈడీ
సుప్రీంకోర్టులో న్యాయ పోరాటం చేస్తున్న కేజ్రీవాల్
కేజ్రీవాల్ కు ఊరట కలిగిస్తూ మధ్యంతర బెయిల్ ఇచ్చిన సుప్రీంకోర్టు

## రాహుల్ గాంధీకి అదానీ, అంబానీ డబ్బులిస్తే మీరేం చేస్తున్నారు?


2

- కాంగ్రెస్ పార్టీని చూసి మోదీ, అమిత్ షా భయపడుతున్నారని వ్యాఖ్య
- కాంగ్రెస్ పోటీనే కాదని పదేపదే విమర్శలు చేస్తున్నారని మండిపాటు
- ఎన్నికల కోడ్ కారణంగా తెలంగాణలో కొన్ని హామీలు అమలు చేయలేకపోయామని వెల్లడి

# సమయం లేదు మిత్రమా..!

## ఇక రణమే

### సార్వత్రిక సమరంలో గెలిచి నిలవాల్సిందే!


### పార్టీల ముప్పు తిప్పలు



వివరాలు 2లో..


హైదరాబాద్: సమయం లేదు మిత్రమా.. సార్వత్రిక ఎన్నికల సమరంలో సత్తాచాటాల్సిందే.. గెలిచి నిలవాల్సిందే.. అంటూ ఎర్రని ఎండలను సైతం లెక్క చేయకుండా ప్రచారాన్ని మరింత హోరెత్తిస్తున్నారు ప్రధాన పార్టీల నేతలు. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిదిలో ఇప్పటికే అగ్రనేతల ప్రచారాలు పూర్తికావడంతో కీలక వ్యూహాలను అమలు చేస్తూ ఓటరు దేవుళ్లను తమవైపు తిప్పుకునేందుకు ముప్పు తిప్పలు పడుతున్నారు. గెలుపు బాధ్యతలు భుజానికెత్తుకున్న ఇంఛార్జ్‌లు రాత్రి పగలు అనే తేడా లేకుండా ఎన్నికల వ్యూహాల్లో తలమునకలవుతున్నారు. కేవలం ప్రచారానికి మూడు రోజులు మాత్రమే సమయం మాత్రమే మిగిలి ఉండటంతో.. సమయం లేదు మిత్రమా.. ఇక రణమే అంటూ దూసుకెళ్తున్నారు ప్రదాన పార్టీల నేతలు. ఇంతకీ ఆదివాసీల ఖిల్లా ఆదిపత్యం దక్కించుకునేది ఎవరు.? ఏ సామాజికవర్గ ఓట్లు ఏ పార్టీ ఖాతాల్లోకి చేరే అవకాశాలు ఉన్నాయి..? కొత్తగా ఓటు హక్కును సాధించుకున్న యువ ఓటరు జై కొట్టెదెవరికి..? పార్లమెంటు పరిధిలోని అత్యధిక ఓట్లను కలిగి ఉన్న మహిళా ఓటర్ల తీర్పు ఎటూ..? ఆదివాసీల ఖిల్లాలో సత్తాచాటే నేత ఎవరు..? రెండు రోజుల్లో ఎవరి తలరాతలు ఎంతలా మారనున్నాయి.

## లోక్‌సభ ఎన్నికల వేళ హైదరాబాద్‌లో ఆంక్షలు.. హద్దులు మీరితే జైలుకే..!



హైదరాబాద్: తెలంగాణలో ఈ నెల 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో పోలీసులు ఆంక్షలు విధించారు. రోడ్లపై జనం ఎక్కువ మంది గుమిగూడటంపై ఆంక్షలు విధిస్తూ మూడు కమిషనరేట్లకు సంబంధించిన పోలీస్ కమిషనర్‌లు ఉత్తర్వులు జారీచేశారు. ఈ నెల 11న సాయంత్రం 6 గంటల నుంచి 14న ఉదయం 6 గంటల వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని అధికారులు స్పష్టంచేశారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలకు 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని పోలీసులు ప్రకటించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఐదుగురు అంతకుమించి గుమిగూడవద్దని

## జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిందే


2

- రాష్ట్ర ప్రజల ఆర్థిక, సామాజిక భద్రత, రాష్ట్రాభివృద్ధే ఎన్డీఏ లక్ష్యమన్న పవన్
- ఒక రాష్ట్రానికి మూడు రాజధానులు అనవసరమని స్పష్టీకరణ
- సరైన ఆలోచనా విధానం లేని పాలకులున్నా గొప్పచట్టాలు కూడా నిష్ప్రయోజనమేనన్న కల్యాణ్

## మీ భూములు మీవి కావు.. జగన్‌వి..


2లో

రాష్ట్రంలో సైకో పాలన పోవాలి.. వైసీపీకి ఓటు వేస్తే మీకు మీరు ఉరి వేసుకున్నట్లే.

రాష్ట్రాన్ని పరిపాలించేది ఒక సైకో, అహంకారి, దోపిడిదారి

మట్టి, ఆస్తులు కొట్టేసిన ఘనుడు జగన్

అని చంద్రబాబు ప్రశ్నించారు.

మద్యం పేరుతో కోట్లు దోచేశారు

టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో ఇళ్లు ఇస్తాం

# ఈ ఎన్నికలు కురుక్షేత్ర మహాసంగ్రామం

- నా చెల్లి రోజమ్మ... మనసు వెన్న
- చంద్రబాబు సాధ్యంకాని హామీలతో మేనిఫెస్టో ఇచ్చిన విషయం గుర్తించాలి
- 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు గెలవాల్సిందే
- ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు జరుగుతున్న ఎన్నికలు మాత్రమే కాదని... ఇంటింటా అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలు
- నగరి నియోజకవర్గంలో సీఎం


వివరాలు 2లో..

### జగన్ ఎన్నికల ప్రచారం

నగరి నియోజకవర్గం: ఏపీ సీఎం జగన్ నేడు నగరి నియోజకవర్గం పుత్తూరులో వైసీపీ ఎన్నికల ప్రచార సభకు హాజరయ్యారు. ఎండ మండిపోతున్నా ప్రజలు భారీగా తరలిరావడం ఉత్సాహం కలిగిస్తోందని, రెండు చేతులు జోడించి ప్రతి ఒక్కరికీ నమస్కరిస్తున్నానని పేర్కొన్నారు.

## తెరుచుకునున్న కేదార్‌నాథ్ ఆలయం


2

- వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఉదయం 7 గంటలకు తెరుచుకున్న ఆలయ ప్రధాన తలుపులు
- తొలి పూజలో పాల్గొన్న ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి
- ఉదయం నుంచే ఆలయానికి క్యూకట్టిన భక్తులు

# నీ ప్రభుత్వాన్ని గద్దె దించింది నేనే!

నువ్వు మాట్లాడితే సెక్యులర్... నేను మాట్లాడితే మతతత్వమా?

నీ గడీలు బద్దలు కొట్టింది... మెడలు వంచింది... ఫామ్ హౌస్ నుంచి గుంజుకొచ్చి నిలబెట్టింది తానే


80 శాతం ఉన్న హిందువుల గురించి మాట్లాడకుండా 20 శాతం ఉన్న ముస్లింల గురించి కేసీఆర్ మాట్లాడారని ఆగ్రహం

కరీంనగర్‌లో చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్


2లో

హైదరాబాద్: 'నీ గడీలు బద్దలు కొట్టింది బండి సంజయే... నీ మెడలు వంచింది బండి సంజయే... నిన్ను ఫామ్ హౌస్ నుంచి గుంజుకొచ్చి ధర్నా చౌక్ వద్ద నిలబెట్టింది బండి సంజయే... నీ ప్రభుత్వాన్ని గద్దె దించింది బండి సంజయే... ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రజల్ని కాపాడింది బండి సంజయ్... బీజేపీ కార్యకర్తలే. అందుకే నా మీద (కేసీఆర్) కసితో ఉన్నావ్. హిందూ ధర్మం మీద కసితో ఉన్నావ్. హిందువులు అంటే కోపంతో ఉన్నావ్. హిందూ దేవుళ్లంటే భయంతో ఉన్నావ్' అని కరీంనగర్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. నిన్న కరీంనగర్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. నిన్న కరీంనగర్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు గాను తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మతం గురించి మాట్లాడితే సెక్యులర్... మేం మాట్లాడితే మతతత్వమా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నిన్న కరీంనగర్‌కు వచ్చి 80 శాతం ఉన్న హిందువుల గురించి మాట్లాడకుండా..

# ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయండి..



## సుప్రీంకోర్టు ఆదేశం

- అక్రమ ఇసుక తవ్వకాలు ఆపాలని గతనెల 29న సుప్రీం కోర్టు ఆదేశం
- అయినా ఇష్టారాజ్యంగా తవ్వకాలు

కొనసాగించారని ఆధారాలతో కోర్టుకు వెళ్లిన ఎన్జీవో నేత

- అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేయడంతో పాటు క్షేత్రస్థాయిలో అధికారులు తనిఖీలు

## కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణను వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు

ఢిల్లీ: మద్యం పాలసీ కేసులో కవిత బెయిల్ పిటిషన్‌పై విచారణను ఢిల్లీ హైకోర్టు వాయిదా వేసింది. తదుపరి విచారణను మే 24వ తేదీకి వాయిదా వేసింది. బెయిల్ కోరుతూ కవిత మొదట రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. అక్కడ చుక్కెదురు కావడంతో ఆమె హైకోర్టును ఆశ్రయించారు. కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని, విచారణ అనంతరం నిర్ణయం వెలువరిస్తామని కోర్టు తెలిపింది. అయితే ఈ బెయిల్ పిటిషన్‌పై వాదనలకు ఈడీ సమయం కోరింది. దీంతో విచారణను రెండు వారాల పాటు వాయిదా వేసింది. గడువు లోగా ఈడీ తన స్పందనను తెలియజేయాలని జస్టిస్ స్వరణ కాంత శర్మ ఆదేశించారు.

## ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు సుప్రీం కోర్టులో ఊరట... మధ్యంతర బెయిల్ మంజూరు

ఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టయిన ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఊరట లభించింది. సుప్రీంకోర్టు కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జూన్ 1 వరకు ఈ మధ్యంతర బెయిల్ వర్తిస్తుందని, తిరిగి జూన్ 2న లొంగిపోవాల్సి ఉంటుందని తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం ఆరోపణలపై కేజ్రీవాల్ ను ఈడీ మార్చి 21న అరెస్ట్ చేసింది. కోర్టు కేజ్రీవాల్ కు జ్యుడిషియల్ రిమాండ్ విధించడంతో ఆయనను తీహార్ జైలుకు తరలించారు. ఆ తర్వాత కస్టడీ పొడిగించారు. ఈ నేపథ్యంలో, నేడు సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ ఇవ్వడం ఆయనకు పెద్ద ఊరట అని చెప్పాలి.

## రాహుల్ గాంధీకి అదానీ, అంబానీ డబ్బులిస్తే మీరేం చేస్తున్నారు?

హైదరాబాద్: రాహుల్ గాంధీకి అదానీ, అంబానీలు డబ్బులు ఇచ్చారని ప్రధాని మోదీ విమర్శలు చేస్తున్నారని, అదే నిజమైతే సీబీఐ, ఈడీ, ఐటీ ఏం చేస్తున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని చూసి ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు భయపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ తమకు అసలు పోటీనే కాదని కొంతమంది పదేపదే విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. నల్లధనం వెలికితీస్తానని ప్రగల్భాలు పలికి దానిని నెరవేర్చలేదన్నారు. నల్లధనం ప్రయోజనాలను తన మిత్రులకే అందించారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో తాము ఇచ్చిన ఎన్నో హామీలను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా కొన్నింటిని అమలు చేయలేకపోయినట్లు చెప్పారు. రైతుబంధు నిధులను రైతుల ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లిస్తామన్నారు. బీజేపీ చేసిన అభివృద్ధి గురించి చెప్పుకొని ఓట్లు అడగడం లేదని, తమ పార్టీపై నిందలు మోపడం ద్వారా ఓట్లు అడుగుతోందని విమర్శించారు. అధిక విడతల్లో ఎన్నికల నిర్వహణ వల్ల ఎవరికీ ఉపయోగం లేదని విమర్శించారు. అయితే ఎన్నికల కమిషన్ విధానాల మేరకు అందరూ నడుచుకోవాల్సిందే అన్నారు.

## జగన్ ప్రభుత్వాన్ని గద్దెదించాల్సిందే

అమరావతి: ప్రజల్ని, రాజకీయనాయకుల్ని మానసిక హింసకు గురిచేసే జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్నిగద్దె దించాల్సిన అవసరముందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రజలందరి ఆర్థిక, సామాజిక భద్రత, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యమే ఎన్డీఏ ఉమ్మడి అజెండా అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పాలనా వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులు రాష్ట్రానికి అవసరం లేదని శాసన, పాలన, న్యాయ విభాగాలన్నీ ఒకే చోట ఉన్న రాజధాని మాత్రమే ఉండాలని తేల్చి చెప్పారు. ఓ ప్రముఖ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వివిధ అంశాలపై తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సరైన ఆలోచనా విధానం లేని పాలకులుంటే ఎన్ని గొప్ప చట్టాలున్నా నిష్ప్రయోజనమేనని పవన్ కల్యాణ్ తెలిపారు. అందుకు నిదర్శనమే ల్యాండ్ టైటిలింగ్ చట్టమన్నారు. ప్రజల ఆస్తులపైనా, సరిహద్దులపైనా పాలకుల ముద్రలు సరికాదన్నారు. పట్టాదారు పాసుపుస్తకాలపై , సరిహద్దు రాళ్లపైనా జగన్ బొమ్మలు వేసుకోవడం వల్లే ఈ చట్టం పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరిగాయని వీటి వెనుక ప్రభుత్వ పెద్దల పాత్ర ఉందని ఆయన ఆరోపించారు. రైతులకు కనీసం గోదా సంచుల్ని కూడా సరఫరా చేయలేని రైతు భరోసా కేంద్రాలు రాష్ట్రంలో ఎన్ని ఉంటే ప్రయోజనమేముందని ప్రశ్నించారు. మానవతా దృక్పథం ఉన్న ప్రభుత్వాలే అధికారంలో ఉండాలని, ప్రజల కష్టాలను కనీసం వినలేని ప్రభుత్వాలెందుకని పవన్ కల్యాణ్ నిలదీశారు. రాష్ట్ర యువత శక్తి యుక్తుల్ని వాలంటీర్ల పేరిట జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని తీవ్రంగా విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ మీద గులకరాయి పడితే నిందితుల్ని 48 గంటల్లో పట్టుకోగలిగిన వ్యవస్థ ఉన్న జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన వైఎస్ వివేకానంద హత్య కేసు నిందితుల్ని ఎందుకు పట్టుకోలేకపోయిందని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. కావాలనే వివేకానంద హత్య కేసు నిందితుల్ని జగన్ ప్రభుత్వం కాపాడుతోందని తెలిపారు. ఈ ఎన్నికల్లో వివేకానంద హత్య ఉదంతం తీవ్రంగా ప్రభావితం చేస్తుందని పవన్ అన్నారు.

## తెరుచుకునున్న కేదార్‌నాథ్ ఆలయం

ఉత్తరాఖండ్: ఉత్తరాఖండ్‌లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేదార్ నాథ్ ఆలయం శుక్రవారం ఉదయం తెరుచుకుంది. వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులను అధికారులు తెరిచారు. అనంతరం ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరుడికి ముఖ్యమంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ప్రతి యేటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు పరమేశ్వరుడి దర్శనం కోసం కేదార్‌నాథ్‌కు వస్తుంటారు. కానీ, శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు. దాదాపు ఆరు నెలల పాటు ఇలాగే ఆలయం మూసి ఉంచడం జరుగుతుంది. నేడు ఆరు నెలల తర్వాత తిరిగి తెరిచిన సందర్భంగా అధికారులు ఆలయాన్ని పువ్వులతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సుమారు 40 క్వింటాళ్ల పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి క్యూ కట్టారు. మరోవైపు యమునోత్రి ఆలయం కుండా ఉదయం 7 గంటలకే తెరుచుకుంది. గంగోత్రి ఆలయం మాత్రం మధ్యాహ్నం 12:20 గంటలకు తెరుచుకోనుంది. ఇక చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 12న తెరవనున్నట్లు సమాచారం.

## లోక్‌సభ ఎన్నికల వేళ హైదరాబాద్‌లో ఆంక్షలు.. హద్దులు మీరితే జైలుకే..!

మొదటి పేజి తరువాయి

పోలీసులు స్పష్టం చేశారు. శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం వరకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమల్లో ఉంటుందని తెలియజేశారు. ఏ లైసెన్సు కింద అనుమతి ఉన్నప్పటికీ మద్యం విక్రయాలపై ఆంక్షలు ఉంటాయని స్పష్టంచేశారు. 13వ తేదీన పోలింగ్ కేంద్రానికి వచ్చిన ఓటర్లు రెండు క్యూలైన్లలో నిలబడాలని.. మహిళలకు, పురుషులకు వేర్వేరుగా క్యూలైన్‌లు ఉంటాయని పోలీసులు తెలిపారు. రెండు కంటే ఎక్కువ లైన్లలో ఉండటాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని చెప్పారు. ఈ ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు ఉంటాయని పోలీస్ కమిషనర్‌లు హెచ్చరించారు. ఆంక్షల సమయంలో మైకులు, స్పీకర్ల ద్వారా పాటలు పెట్టడం, ప్రజలను ఉద్దేశించి ప్రసంగాలు చేయడం నిషిద్ధమని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో షామియానాలు, పందిళ్లు వంటి తాత్కాలిక నిర్మాణాలు చేపట్టడానికి అనుమతి లేదన్నారు. వ్యక్తులు, వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే ప్లకార్డులు, చిత్రాలు, గుర్తులు ప్రదర్శించడం నిషేధమని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు కిలోమీటర్ దూరంలో కర్రలతో కూడిన జెండాలు, తుపాకులు, మారణాయుధాలతో సంచరించడం నిషేధమని పేర్కొన్నారు. ఆత్మరక్షణ పేరుతో కర్రలు, తుపాకులు, మారణాయుధాలు వినియోగించరాదని తెలిపారు.

'మద్యం డ్రై డే'ను అమలు చేయాలి : సీఈవో

మద్యం దుకాణాలు, కల్లు దుకాణాలు, బార్లు, మద్యం విక్రయించే అన్ని సంస్థలను మూసేయాలని, రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం ముగిసినప్పటి నుంచి పోలింగ్? పూర్తయ్యే వరకు మద్యం అమ్మకాలకు అనుమతి లేదని రాష్ట్ర ఎన్నికల ముఖ్య అధికారి (సీఈవో) వికాస్? రాజ్? ఆదేశాలు జారీచేశారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు రోజున మద్యం దుకాణాలు తెరవరాదని స్పష్టంచేశారు. ఈ నెల 11న సాయంత్రం 5 గంటల నుంచి 13న సాయంత్రం 6 వరకు మద్యం దుకాణాలు మూసివేయాలని సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. అదేవిధంగా జూన్ 4న ఓట్ల లెక్కింపు సందర్భంగా కూడా సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలను మూసేయాలని ఎన్నికల అధికారి ఆదేశించారు. ఒకవేళ ఎక్కడైనా రీపోలింగ్ ఉంటే అక్కడ సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలను మూసేయాలన్నారు. మద్యం డ్రై డేను కచ్చితంగా అమలు చేయాలని ఎక్సైజ్ శాఖకు సీఈవో స్పష్టం చేశారు.

## ఏపీలో ఇసుక అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయండి: సుప్రీంకోర్టు ఆదేశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ లో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే ఆపివేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లి తనిఖీలు చేపట్టాలని సుప్రీం కోర్టు ఆదేశించింది. రాష్ట్రంలో అక్రమ తవ్వకాలను తక్షణం నిలిపివేయాలని, అనుమతి ఉన్న చోట కూడా యంత్రాలు ఉపయోగించవద్దని ఏప్రిల్ 29న సుప్రీం కోర్టు ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఈ తర్వాత కూడా అడ్డగోలుగా ఇసుక తవ్వకాలు చేపట్టారని, దీనికి సంబంధించి ఇసుక రవాణ చేస్తున్న వాహనాలతో పాటు ఫొటోలు, తేదీ, సమయంతో కూడిన ఆధారాలను స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు నాగేంద్ర కుమార్ సుప్రీం కోర్టు ముందు ఉంచారు. దీంతో విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు ఏపీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అక్రమ ఇసుక తవ్వకాలను తక్షణం నిలిపివేయడంతో పాటు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ తవ్వకాలు నిలిపివేశారా లేదా అన్నది తనిఖీ చేయాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. విచారణ సందర్భంగా అక్రమ ఇసుక తవ్వకాలపై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలన్నీ కేవలం కాగితాలపైనే ఉన్నాయని క్షేత్రస్థాయిలో చర్యలు కనిపించవని న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా వ్యాఖ్యానించారు.

# సమయం లేదు మిత్రమా..!ఇక రణమే

మొదటి పేజి తరువాయి

రెండు రోజుల్లో ఎవరి తలరాతలు ఎంతలా మారనున్నాయి. ఈ స్పెషల్ స్టోరీలో చూద్దాం. ఆదిలాబాద్ ఆదివాసీల ఖిల్లా బరిలో ఉన్న ముగ్గురు నేతలు ఆదివాసీలే.. అందులోను గోండు సామాజిక వర్గానికి చెందిన మాజీ ఉపాధ్యాయులే. ఇప్పుడీ ముగ్గురికి గెలుపు తప్పని సరికావడంతో అభ్యర్థులు తీవ్రంగా చమటోడుస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారానికి ఇంకా కేవలం మూడు రోజులు మాత్రమే సమయం మిగిలి ఉండటం.. ప్రచార వేగాన్ని మరింత పెంచారు. ఇప్పటికే మూడు ప్రధాన పార్టీల అగ్రనేతలు ప్రచారాలు పార్లమెంట్ పరిధిలో ప్రచారం పూర్తిచేశారు కూడా. అయితే బీజేపీ, బీఆర్ఎస్ లు మాత్రం ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో తాజా అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల శాతాన్ని నమ్ముకుని ముందుకు సాగుతుంటే కాంగ్రెస్ మాత్రం ప్రజలు కట్టబెట్టిన అధికారంతో ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీల అమలుతో భారీ ఆశలు పెట్టుకుంది. దీంతో మూడు పార్టీలు గెలుపు ఆశలు పెట్టుకోగా.. త్రిముఖ పోరులో ఎవరు గట్టెక్కుతారో అన్న చర్చ జోరుగానే సాగుతోంది. అయితే ఆదివాసీ ఖిల్లా ఆదిలాబాద్ లో ఆరు నూరైనా తమ జెండా ఎగరేయాలన్న దృఢసంకల్పంతో ఉన్న కాంగ్రెస్ అదే తీరులో ప్రచారాలు కూడా కొనసాగిస్తోంది. గెలుపు బాధ్యతలు భుజానికెత్తుకున్న ఇన్‌ఛార్జి మంత్రి సీతక్క.. తానే అభ్యర్థి అనే స్థాయిలో గడపగడపకు ప్రచారం చేస్తూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. అటు సీఎం రేవంత్ రెడ్డి సైతం ఆదిలాబాద్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టి ఏకంగా మూడు సార్లు పార్లమెంట్ పరిధిలో పర్యటించి ఆదిలాబాద్ సీటు కాంగ్రెస్‌కు ఎంత అవసరమో చెప్పకనే చెప్పారు. ఏప్రిల్ 22న ఆదిలాబాద్ లో, మే 2న ఆసిఫాబాద్ లో, మే 5న రాహుల్ గాంధీ తో కలిసి నిర్మల్లో ముచ్చటగా మూడు బహిరంగ సభల్లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగాలతో కార్యకర్తల్లో ఫుల్ జోష్ నింపారు. దీంతో రెట్టించిన ఉత్సాహంతో కార్యకర్తలు దూకుడుగా వ్యవహరిస్తూ పార్టీ గెలుపు కోసం శ్రమిస్తున్నారు. అయితే సిట్టింగ్ సీటును కాపాడుకోవడానికి బీజేపీ సైతం అదే స్థాయిలో దూసుకెళ్తుండటంతో ఆదిలాబాద్ గెలుపు హస్తానికి అంత సులువు కాదన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. అయితే మహిళా అభ్యర్థిని బరిలోకి దింపిన కాంగ్రెస్ పార్లమెంటు పరిధిలో పురుష ఓటర్ల కంటే 40వేల ఆధిక్యంలో ఉన్న మహిళా ఓటర్లనే గంప గుత్తగా తమ వైపు తిప్పుకుంటామని ధీమా వ్యక్తం చేస్తోంది. మరోవైపు కొత్తగా ఓటు హక్కును సాధించిన యువతను సైతం తమవైపు తిప్పుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంటులోని ఏడు నియోజకవర్గాలలో కలిపి 2.50 లక్షల ఓట్లను మాత్రమే సాధించిన కాంగ్రెస్ మహిళా ఓటర్లు, యువ ఓటర్లు, పథకాలతో కలిసి వచ్చిన నూతన ఓటర్లు, ఆపరేషన్ ఆకర్ష్ తో కొత్తగా చేరిన కీలక నేతల బలం బలగంతో కలిపి మరో రెండు లక్షల ఓట్లు తమకు అదనంగా కలిసి వస్తాయని భావిస్తోంది కాంగ్రెస్. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు పూర్తికాకపోవడం గ్రామీణ ప్రాంతాల్లో కాస్త వ్యతిరేకతను మూటగట్టుకున్నట్టుగా కనిపిస్తున్నప్పటికీ.. అగ్రనేతల ప్రచారం.. ప్రత్యర్థి పార్టీల బలహీనతలు తమకు బలంగా మారుతాయని భావిస్తోంది కాంగ్రెస్. గత పార్లమెంటు ఎన్నికలతో పోల్చితే పోలింగ్ శాతం పెరిగితే విజయం తమదే అన్న ధీమాను సైతం వ్యక్త పరుస్తోంది హస్తం పార్టీ. 2019లో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో 14,88,353 ఓటర్లు ఉండగా తాజాగా ఆ ఓట్ల సంఖ్య 16,50,175కి చేరడంతో పెరిగిన 1.12లక్షలకు పైగా ఓటర్లు గంపగుత్తగా మా వైపే నిలుస్తారని కాంగ్రెస్ భావిస్తోంది. అయితే సొంత పార్టీలోనే అసమ్మతి నివురుగప్పిన నిప్పులా ఉండటం చాపకింద నీరులా ఇన్‌ఛార్జీల వ్యవహారం పార్టీకి నష్టం చేస్తుండటం.. ఆపరేషన్ ఆకర్ష్ తో కలిసి వస్తుందనుకున్న బీఆర్ఎస్ ఓటు బ్యాంకు సైలెంట్ గా మారడంతో ఓట్ల పండగలో తీర్పు ఎంత వైలెంట్ గా ఉంటుందోనన్న ఆందోళన కాంగ్రెస్ ను వెంటాడుతోంది. కాంగ్రెస్ పరిస్థితి అలా ఉంటే సిట్టింగ్ సీటును కాపాడుకునే సమరంలో బీజేపీ పరిస్థితి మరోలా ఉంది. మోదీ హవాతో పక్కా గెలుస్తామని క్యాడర్ చెపుతున్నా.. అభ్యర్థిమార్పు కాస్త సంక్లిష్ట పరిస్థితుల్లో పడేసిందని తెలుస్తోంది. పార్లమెంట్ పరిదిలో కార్యకర్తల బలానికి లోటు లేకున్నా.. అసెంబ్లీ ఎనదనికల్లో ప్రజలిచ్చిన తీర్పుతో.. బలం.. బలగం పెరిగినా.. నేతల మధ్య సమన్వయ లోపం బీజేపీకి ఈ పార్లమెంట్ పరిధిలో నష్టం చేసే ఛాన్స్ ఉందన్న టాక్ నడుస్తోంది. బీజేపీ గెలుపును పక్కా చేసేందుకు కొమురంభీం జిల్లా సిర్పూర్ నియోజక వర్గంలో అమిత్ షా పర్యటించడంతో పార్టీలో మార్పు వచ్చిందని తెలుస్తోంది. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు ఇచ్చిన తీర్పుతో ఏకంగా నాలుగు అసెంబ్లీ స్థానాలు కైవసం చేసుకుని 4.48లక్షలకు పైగా ఓటు బ్యాంకును సొంతం చేసుకున్న కాషాయ పార్టీ అదే జోష్ ను ఈ పార్లమెంట్ ఎన్నికల్లోను కంటిన్యూ చేయాలని చూస్తోంది. ఈ పార్లమెంట్ లో యువ ఓటర్లు కలిసి వస్తే విజయం సునాయాసమే అనే ధీమాతో ముందుకెళ్తుంది కాషాయ పార్టీ. ఆదిలాబాద్ పార్లమెంటులో 18 నుంచి 29ఏండ్ల ఓటర్లు 4,31,357 మంది ఉండగా.. మోదీ ఛరిష్మా కలిసి వచ్చి ఈ యువ ఓట్లలలో 80 శాతం తమకే పడుతుందని ధీమా వ్యక్తం చేస్తోంది బీజేపీ. నూతన ఓటర్లు, యువ ఓటర్లు, సంప్రదాయ ఓటర్లతో కలిపి ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో 5 లక్షల ఓట్లను సంపాదించుకుని లక్ష మెజార్టీతో విజయం సాదిస్తామనే ధీమా వ్యక్తం చేస్తోంది బీజేపీ. అయితే బీజేపీ పార్టీ అభ్యర్థి గోడెం నగేష్ దూకుడుగా వ్యవహరించకపోవడం, అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన నలుగురు ఎమ్మెల్యేలు.. ఎవరికివారే యమునా తీరే అన్నట్లు సాగుతుండటంతో.. కార్యకర్తల్లో ఆ స్థాయిలో జోష్ కనిపించడం లేదు. చార్ సౌ పార్.. ఫిర్ ఏక్బార్ మోడీ సర్కార్ అన్న ఒకే ఒక్క నినాదం కాషాయ క్యాడర్ ను లీడర్ ను ముందుకు నడిపిస్తుండగా.. గెలుపు బాధ్యతలు భుజానికెత్తుకున్న నేతలు మాత్రం సమన్వయంతో సాగకపోవడం కాషాయానికి గడ్డుకాలాన్ని తెచ్చిపెడుతోంది. ఇక నిన్న మొన్నటి వరకు ఫుల్ జోష్ లో కనిపించిన కారు పార్టీ అధికారం కోల్పోవడంతో ఆదిలాబాద్ పార్లమెంటు పరిదిలో ఆ స్థాయి జోష్ తో ప్రజల్లోకి వెళ్లలేకపోతోంది. కీలక నేతలు సైతం ఆదిలాబాద్ పార్లమెంటును లైట్ తీసుకోవడంతో బాధ్యతలన్నీ తన భుజానెత్తుకున్న మాజీ మంత్రి జోగు రామన్న అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్లతో కార్యకర్తల అండదండలతో వంద రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతతో గెలిచి నిలుస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్‌లో కేటీఆర్ రోడ్ షోతో కార్యకర్తల్లో జోష్ నిండినా.. ఆపరేషన్ ఆకర్ష్ తో కోల్పోయిన క్యాడరు, లీడర్లను వారి వెంట వెళ్లిపోయిన ఓటు బ్యాంకును తిరిగి సంపాదించుకోవడం కారు పార్టీకి ఆదిలాబాద్ పార్లమెంట్ పరిదిలో అంత సులువు కాదన్న భావనకు వచ్చేసింది బీఆర్ఎస్. ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో కేవలం రెండు నియోజకవర్గాలను మాత్రమే గెలుచుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు చరిష్మా పైనే ఆధారపడి ముందుకు సాగుతోంది. ఆదివాసీల్లో అభ్యర్థికి మంచి పేరు ఉండటం గెలిచిన బోథ్, ఆసిఫాబాద్ ఎమ్మెల్యేలు ఇద్దరు ఆపరేషన్ ఆకర్ష్ కు లొంగకుండా పార్టీ గెలుపు కోసం శ్రమిస్తుండటం కలిసి వచ్చే అంశం. తాజా అసెంబ్లీ ఎన్నికల్లో 4.65లక్షల ఓటు బ్యాంకును సంపాదించుకున్న బీఆర్ఎస్ కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ ఇప్పటికే 1.50లక్షలకు పైగా ఓటు బ్యాంకును కోల్పోగా కొత్త ఓటర్లుగా తమ ఓటు హక్కును వినియోగించుకోబోయే 4లక్షలకు పైగా ఓటర్లలో కేవలం 20శాతం కూడా ఓటు బ్యాంకును రాబట్టుకోలేని పరిస్థితిలో బీఆర్ఎస్ ఉండటంతో ఆదిలాబాద్ సీటు గెలుపు కారు పార్టీకి గగనమే అన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో త్రిముఖ పోరు కనిపిస్తున్నప్పటికీ కాంగ్రెస్‌లో లో సమన్వయ లోపం, బీఆర్ఎస్ లో నాయకత్వ లోపం గెలుపుపై ఆశలను సన్నగిల్లేలా చేస్తున్నాయి. ఇటు బీజేపీలోనూ అసమ్మతి చాపకింద నీరులా కనిపిస్తున్నప్పటికీ నేతల కంటే దూకుడుగా కార్యకర్తలు గెలుపు బాధ్యతలు భుజానికెత్తుకోవడం కలిసి వచ్చే అంశం. బీజేపీకి అండదండగా నిలుస్తూ మూడోసారి మోదీ సర్కార్ రావాలన్న దృఢనమ్మకంతో హిందూ సంఘాలు బీజేపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేస్తుండటం కూడా ఆ పార్టీ అవకాశాలను మెరుగుపరుస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఇటు బీజేపీలో పన్నా కమిటీలతో కమల దళం గల్లీ గల్లీలో ప్రచారం చేస్తుండటం.. బూత్ కమిటీలు, శక్తి కేంద్రాలు క్రియాశీలక పాత్ర పోషిస్తుండటం మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఈ కమిటీలు ఇంటింటికి చేరుస్తుండటం గ్రామాల్లో యువకులు, మేధావులు, రైతులు, మహిళలతో ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనాలు కొనసాగుతుండటం బీజేపీకి కలిసి వచ్చే అంశంగా మారుతోంది. కాంగ్రెస్ సైతం అదే స్థాయిలో ప్రచారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ బాధ్యతలన్నీ ఇన్‌చార్జి మంత్రి సీతక్క, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సత్తు మల్లేష్ మాత్రమే మోయాల్సి వస్తుండటంతో ఎదురీదాల్సి వస్తోంది. ఆపరేషన్ ఆకర్ష్ తో బీఆర్ఎస్ నుండి గంప గుత్తగా పార్టీలో చేరిన కారు పార్టీ నేతలు ఇంకా కాంగ్రెస్ నాయకులమన్న ధీమాలోకి రాకపోవడం.. ఘర్ వాపసీని కొత్త నేతలు అడ్డుకోవడం కూడా మైనస్ గా ఉంది.అయితే వంద రోజుల పాలనలో మహిళలు, యువత, పట్టణ ప్రాంత ఓటర్లు హస్తం కు మరొక్క అవకాశం ఇస్తే పోలా.. అన్న తీరును కనబరుస్తుండటం కాంగ్రెస్‌కు ఈ పార్లమెంట్ పరిదిలో కలిసి వచ్చే అంశం. అటు గ్రామీణ ప్రాంతాల్లోను బీజేపీకి జై కొడుతున్న ఓటర్ల సంఖ్య పెరుగుతుండటం కాషాయ దళానికి కలిసొచ్చే అంశం. ఇద్దరి ప్రభావంతో బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో సంపాదించుకున్న ఓటుబ్యాంక్ ను కాపాడుకోవడం కష్టమే. చూడాలి మరీ.. ఈ లెక్కలన్నీ పక్కాగా అమలైతే.. గెలుపు మంత్రం తూచ తప్పకుండా సాగితే మార్పు తథ్యం. లేదంటే పాత నేతకే పట్టం.

# ఈ ఎన్నికలు కురుక్షేత్ర మహాసంగ్రామం

మొదటి పేజి తరువాయి

మూడ్రోజుల్లో జరగనున్న ఈ ఎన్నికలు కురుక్షేత్ర మహాసంగ్రామం అని అభివర్ణించారు. ఇవి ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు జరుగుతున్న ఎన్నికలు మాత్రమే కాదని... ఇంటింటా అభివృద్ధికి సంబంధించిన ఎన్నికలు అని పేర్కొన్నారు. మీ బిడ్డ జగన్ కు ఓటేస్తే పథకాలన్నీ కొనసాగుతాయని, పొరపాటున చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్నీ నిలిచిపోతాయని అన్నారు. చంద్రబాబు సాధ్యంకాని హామీలతో మేనిఫెస్టో ఇచ్చిన విషయం గుర్తించాలని స్పష్టం చేశారు. 130 సార్లు బటన్ నొక్కి వివిధ పథకాల ద్వారా ఏకంగా రూ.2.70 లక్షల కోట్లు అక్కచెల్లెమ్మల కుటుంబాల ఖాతాల్లోకి, చేతుల్లోకి నేరుగా వెళ్లిపోతున్నాయని చెప్పారు. గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా? అని సీఎం జగన్ ప్రశ్నించారు. "రాష్ట్రం ఏర్పడినప్పుడు ఉన్న ఉద్యోగాల సంఖ్య 4 లక్షలు. మరి మీ బిడ్డ పాలనలో ఈ 59 నెలల కాలంలో 2.30 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. మేనిఫెస్టో అనే పదానికి విశ్వసనీయత చేకూర్చాం. మేనిఫెస్టోలో చెప్పిన 99 శాతం అమలు చేశాం. మేం తీసుకువచ్చిన పథకాలు గతంలో ఎప్పుడూ లేవు. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా చేశానని, మూడు సార్లు ముఖ్యమంత్రినని చెప్పుకుంటూ ఉంటాడు. మరి చంద్రబాబు పేరు చెబితే పేదలకు చేసిన ఒక్క మంచి పని అయినా గుర్తుకువస్తుందా? దీన్ని బట్టే ఆయన పాలన ఎలాంటిదో అర్థమవుతుంది. చంద్రబాబుకు అధికారం వచ్చేదాకా అబద్ధాలు, మోసాలు...

అధికారం ఒక్కసారి దక్కితే చేసే మాయలకు 2014 నాటి కూటమి మేనిఫెస్టోనే నిదర్శనం. చంద్రబాబు సంతకం చేసిన ఈ మేనిఫెస్టోను ప్రతి ఇంటికి పంపించారు. ప్రజలు నమ్మి ఓట్లేసి గెలిపించారు. కానీ, వారి మేనిఫెస్టోలో చెప్పినవి ఒక్కటైనా అమలు చేశారా? మరి ఇదే చంద్రబాబు ఇప్పుడు కేజీ బంగారం అంటున్నాడు, బెంజి కారు అంటున్నాడు. సూపర్ సిక్స్ అంటున్నాడు, సూపర్ సెవెన్ అంటున్నాడు... ఇలాంటి వ్యక్తులను నమ్మవచ్చా అన్నది ప్రజలే ఆలోచించుకోవాలి. వాలంటీర్లు మళ్లీ మీ ఇంటికి రావాలన్నా... బటన్లు నొక్కడం, బటన్లు నొక్కగానే నేరుగా మీ ఖాతాల్లోకి డబ్బులు రావాలన్నా... పేదల భవిష్యత్ మారాలన్నా, లంచాలు, వివక్షత లేని పాలన కావాలన్నా, మన పిల్లలు, మన బడులు బాగుపడాలన్నా, మన వైద్యం, మన వ్యవసాయం మెరుగుపడాలన్నా... ఇవన్నీ జరగాలంటే ఫ్యాన్ గుర్తు మీదు రెండు బటన్లు నొక్కాలి. 175కి 175 అసెంబ్లీ స్థానాలు, 25కి 25 ఎంపీ స్థానాలు...

ఒక్కటి కూడా తగ్గేందుకు వీల్లేదు. నా చెల్లి రోజమ్మ నగరి నుంచి పోటీ చేస్తోంది... మంచి మనసున్న మనిషి... మంచి చేస్తుందన్న సంపూర్ణ విశ్వాసం, నమ్మకం నాకున్నాయి. అప్పుడప్పుడు మాట కొంచెం కటువు గానీ, మనసు మాత్రం వెన్న. నా చెల్లిని ఆశీర్వదించాల్సిందిగా మీ బిడ్డగా ప్రతి ఒక్కరినీ పేరు పేరునా ప్రాధేయపడుతున్నా. ఇక్కడే ఎంపీ అభ్యర్థిగా రెడ్డప్ప ఉన్నారు. మంచివాడు, సౌమ్యుడు, భీష్మాచార్యుడి వంటి వారు. మీ చల్లని దీవెనలు ఆయనపై ఉంచాలని ప్రార్థిస్తున్నా" అంటూ సీఎం జగన్ ప్రసంగించారు.

# మీ భూములు మీవి కావు.. జగన్‌వి..

ఉండి: ఏపీలో ఎన్నికల ప్రచారానికి మరికొన్ని గంటలే మిగిలి ఉండడంతో ప్రధాన పార్టీల నేతలు జోరుగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు ఉండి ప్రజాగళం సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజు సేవలు పార్టీకి అవసరమని అన్నారు. ఆయన సేవలు పార్టీ ఏ విధంగా ఉపయోగించుకుంటుందో మీరు చూస్తారన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించేది ఒక సైకో, అహంకారి, దోపిడీదారు అని తెలిపారు. ప్రశ్నించినందుకు ఎంపీ రఘురామ కృష్ణరాజును ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిందో మీకు తెలుసని చంద్రబాబు పేర్కొన్నారు. రఘురామకు న్యాయం చేయడం కోసమే, సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజుని కాదని,

ఆయనకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చామన్నారు. ఆర్ఆర్ఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ అధినేత పిలుపునిచ్చారు. మరోసారి జగన్‌ను గెలిపిస్తే, మీ ప్రతీ ఇంటికి గొడ్డలి వస్తుంది.. గొడ్డలి పోటు మీకు అవసరమా? అని చంద్రబాబు ప్రశ్నించారు. మద్యం పేరుతో కోట్లు దోచేశారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో జరగని కుంభకోణం అంటూ లేదని మండిపడ్డారు. మీ భూములు కొట్టేయడానికి ప్లాన్ వేశాడని, పట్టాదార్ పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ ఎందుకని ధ్వజమెత్తారు. మీ భూములు మీవి కావు.. జగన్‌వి.. వాటిని తాకట్టు పెట్టి అప్పులు తెస్తాడంటూ ఫైర్ అయ్యారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చాలా దుర్మార్గమైందన్నారు.

ఒకవేళ ఫ్యాన్‌ను మళ్ళీ తీసుకు వస్తే, మీకు ఉరి వేస్తాడని టీడీపీ అధినేత అన్నారు. అది మీకు అవసరమా..? అని ప్రశ్నించారు. అందుకే మీరు వైసీపీకి ఉరి వేయాలి.. ఫ్యాన్‌కు ఉరి వెయ్యాలన్నారు. పచ్చి మోసగాడు ఈ జలగ జగన్ అని ఘాటు విమర్శలు చేశారు. మద్యపాన నిషేధం, సీపీయస్ రద్దు చేస్తానన్నాడని, కానీ చేయలేదంటూ చంద్రబాబు ధ్వజమెత్తారు. 30 లక్షల ఇళ్లు కడతానని చెప్పిన రంగుల పిచ్చోడు.. ఆ ఇళ్లు కట్టించాడా? అని ప్రశ్నించారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో ఇళ్లు ఇస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు హామీ ఇచ్చారు. కాపుల సంక్షేమానికి కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. గంజాయిని వంద రోజుల్లోనే అణచివేస్తామన్నారు. అందరికీ మంచినీళ్లు ఇవ్వాలనే ఉద్దేశంతో జలజీవన్ స్రవంతిని తీసుకు వచ్చామన్నారు. కానీ, దానిలోనూ జగన్ అవినీతికి పాల్పడ్డాడని విమర్శించారు.

టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే యూనిట్‌కు రూ. 1.50కే విద్యుత్ ఇస్తామని హామీ ఇచ్చారు. మట్టి, ఆస్తులు కొట్టేసిన ఘనుడు జగన్ అంటూ దుయ్యబట్టారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచితంగా ఇసుక ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రంలో సైకో పాలన పోవాలని, వైసీపీకి ఓటు వేస్తే, మీకు మీరు ఉరి వేసుకున్నట్లే చంద్రబాబు చెప్పుకొచ్చారు. అందుకే ఆలోచించి ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

# నీ ప్రభుత్వాన్ని గద్దె దించింది నేనే!

మొదటి పేజి తరువాయి

80 శాతం ఉన్న హిందువుల గురించి మాట్లాడకుండా... 20 శాతం ఉన్న ముస్లింలను ఒక్కటి కావాలని పిలుపునిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందుగాళ్లు... బొందుగాళ్లు అన్న కేసీఆర్‌కు కరీంనగర్ ప్రజలు బుద్ధి చెప్పారని... ఇప్పుడు మరోసారి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన పెట్టిన పోలీస్ వలయాన్ని ఛేదించుకుని హైదరాబాద్ భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు వెళ్లి జైశ్రీరామ్ అని గర్జించిన వ్యక్తిని తానే నన్నారు.

హిందువుల కోసం... కరీంనగర్ అభివృద్ధి కోసం పని చేస్తా

తాను సూటిగా చెబుతున్నానని... తాను హిందువుల కోసం పని చేస్తానని, కరీంనగర్ అభివృద్ధి కోసం పని చేస్తానని, మోదీ బాటలో పయనిస్తానని చెప్పారు. కరీంనగర్‌కు వచ్చిన కేసీఆర్ ఓ వర్గం ఓట్లను ఏకం కావాలని చెబుతున్నారని... ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతే ఆ మతం పుచ్చుకుని రాజకీయాల నుంచి తప్పుకుంటావా? అని సవాల్ చేశారు. హిందూ ధర్మాన్ని హేళన చేసేలా కేసీఆర్ మాట్లాడుతున్నారని... దీనిని అందరూ గుర్తించాలన్నారు. తాను మతం గురించి ఎప్పుడూ మొదట మాట్లాడలేదని... ఇప్పుడు కూడా కేసీఆర్ వచ్చి ఓ వర్గానికి అనుకూలంగా మాట్లాడితే తాను మీడియా ముందుకు వచ్చానన్నారు. హిందువులంతా ఒక్కటైతే ఎలాంటి



గుణపాఠం ఉంటుందో నిరూపించుదామన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలారా... బండి సంజయ్ హిందువుల గురించి, హిందూ సమాజం గురించి మాట్లాడుతున్నారని, మీ కోసం కొట్లాడే వ్యక్తిని తాను మాత్రమే అన్నారు. వారు మతం గురించి మాట్లాడితే సెక్యులర్, నేను మాట్లాడితే మతతత్వమా? అని నిలదీశారు. కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చి తమాషాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న కేటీఆర్ భైంసాకు వెళితే హనుమాన్ భక్తులు నిలదీశారని గుర్తు చేశారు. అసలు ముస్లింలు కూడా బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారన్నారు. మేం ధర్మం కోసం, అభివృద్ధి కోసం రాజకీయం చేస్తామన్నారు.

అప్పుడు కేటీఆరే అధికారం చెలాయించారు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ కంటే ఎక్కువగా కేటీఆరే అధికారం చలాయించారని విమర్శించారు. తండ్రి కంటే కేటీఆరే ఎక్కువగా దాదాగిరి, గూండాగిరి చేశారన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... సిరిసిల్లలోని సమస్యలను మాత్రం పరిష్కరించలేదని విమర్శించారు. అధికారం పోయాక కాంగ్రెస్, బీఆర్ఎస్ పరస్పరణ దూషణలకు దిగుతున్నాయన్నారు. నేతన్నలకు బకాయిలు చెల్లించకుండా ముప్పుతిప్పలు పెట్టారని ఆరోపించారు. నేతన్నలకు 50 శాతం విద్యుత్ రాయితీ ఇస్తామని చెప్పి మోసగించారన్నారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** నాగర్ కర్నూలు జిల్లా పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన కర్తల బాలకిష్టి వడదెబ్బతో మరణించిన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నారు, రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారం వల్ల ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఆ పార్టీ నాయకులు అన్నారు,,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధు, దామోదర్ గౌడ్, జి రాముడు, బుచ్చన్న గౌడు, కే రాంబాబు, తదితరులు పాల్గొన్నారు, పేద కుటుంబాన్ని ఆర్థిక సాయం చేసి ఆదుకున్నందుకు గ్రామ ప్రజలు మంత్రి జూపల్లి ని అభినందించారు,

## ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గారిని గెలిపించాలని కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



మెట్పల్లి (**గౌతమ్ న్యూస్ ):** శుక్రవారం రోజు నా ప్లంబర్ సంఘం వారిని టిఆర్ఎస్ పార్టీ నాయకులు కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ గారు సంఘ సభ్యులను కలిసి టిఆర్ఎస్ పార్టీ నిజాంబాద్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గారిని గెలిపించాలని కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ జావిద్ ,అలీముద్దీన్, ఫయాజ్ ,ఇలియాస్ ,యాదగిరి, శ్రీనివాస్ ,మహేందర్, ముజాహిద్, తదితరులు పాల్గొన్నారు

## అదే జెండా... అదే కండువా



మెట్టుపల్లి (**గౌతమ్ న్యూస్ ):** పార్టీ, సిద్ధాంతం అనేది లేకుండా స్వార్థపూరిత సంకుచిత స్వలాభం కోసం పార్టీలు మారుతున్న నేటి సమాజంలో కొందరు నాయకులు నమ్మిన పార్టీ కోసం సుదీర్ఘకాలంగా సేవలందిస్తూ ప్రజలచే మన్ననలు అందుకుంటున్నారు. మెట్టుపల్లి పట్టణంలో నిరుపేద రైతు కుటుంబానికి చెందిన ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్.. అప్పట్లో ఇందిరా గాంధీ గరీబి హటావో నినాదానికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన.. నాటి నుండి నేటి వరకు పార్టీ మారకుండా యుక్త వయసు నుండి యువజన కాంగ్రెస్ నాయకుడిగా మెట్టుపల్లి పాత తాలూకా పరిధిలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలను కాంగ్రెస్ పట్ల చైతన్యవంతులను చేస్తూ పలు విధాలుగా సేవలందించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో చురుకుగా పాల్గొనే ఆయన.. మొన్నటి సార్వత్రిక ఎన్నికలలో సైతం కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం ఆరు గ్యారంటీల ప్యాకేజీని ఇంటింటికి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డి కోసం మండుటెండలను సైతం లెక్కచేయకుండా పట్టణంలో ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. పూటకో పార్టీ మారుస్తూ కండువాలు ధరిస్తున్న నాయకుల తీరు చూసి అసహ్యించుకుంటున్న ప్రజలు, సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ.. నేటికీ భుజంపై అదే కండువాతో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్ యాదవును చూసి ప్రజలు అభినందిస్తున్నారు. పార్టీ అప్పజెప్పిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించే ఇలాంటి అరుదైన సీనియర్ నాయకులను అధిష్టానం గుర్తించి, నామినేటెడ్ పోస్టులతో వారికి సముచితమైన గౌరవం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారులి.

## ఢిల్లీ పీఠం కాంగ్రెస్ వశం!!

### ప్రధానిగా రాహుల్ గాంధీ!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** జూన్ 4న ఫలితాల తర్వాత కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ పీఠం ఎక్కడం ఖాయమని పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామానికి చెందిన కద్దాల రాంబాబు ధీమా వ్యక్తం చేశారు, కేంద్రంలో పది సంవత్సరాలు పాటు పరిపాలించిన బిజెపి ప్రభుత్వాన్ని గద్దెక్కింపడానికి ప్రజలు కంకణం పట్టుకుని పనిచేస్తున్నారని ఎక్కడ చూసినా రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు, దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర కు విశిష్ట స్పందన లభించిందని కాశీ నుంచి కన్యాకుమారి వరకు అలుపెరగకుండా ఆయన పాదయాత్ర చేయడం ఈ దేశ ప్రజలకు శుభ సూచకమని అన్నారు, రైతుల పట్ల నిరుద్యోగుల పట్ల బిజెపి ప్రభుత్వం ఈ దేశాన్ని అంబానీ ,అదానికి తాకట్టు పెట్టిందని ఆయన విమర్శించారు, ఎక్కడ కూడా ఇలాంటి అభివృద్ధి జరగలేదని కేవలం కొన్ని రాష్ట్రాల మాత్రమే బిజెపి ప్రభుత్వ రాష్ట్రాలలో నరేంద్ర మోడీ స్వార్థం తో పని చేశాడని తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వెనుకబడి పోయిందని ఆయన అన్నారు, తెలంగాణలో టిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టినట్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని కూడా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బొంద పెట్టే రోజులు దగ్గరలో ఉన్నాయని అందులో ఎలాంటి అనుమానం లేదని అన్నారు, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేయడం ఖాయమని ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని అన్నారు, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో కోడేరు, పెద్దకొత్తపల్లి, పానగల్, వీపనగండ్ల కొల్లాపూర్ మండలాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవికి మెజార్టీ దిశగా పయనిస్తున్నారని లికద్దాల రాంబాబు అన్నారు, కల్వకోలు గ్రామంలో అత్యధిక భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కి వస్తుందని అన్నారు, ప్రజలు ఇప్పటికైనా గమనించి టిఆర్ఎస్, బిజెపి పార్టీలను, ఆ పార్టీ అభ్యర్థులకు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు,

# కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఖాయం

### 6 గ్యారంటీలు గాడిద గుడ్లు !!

### బిజెపి జిల్లా నాయకులు కృష్ణ గౌడ్



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్ ): పార్లమెంటు ఎన్నికలలో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తిరిగి దేశానికి ప్రధానమంత్రి కావడం ఖాయమని వనపర్తి జిల్లా బిజెపి ఓబిసి మోర్చా జనరల్ సెక్రెటరీ కాటమోని కృష్ణ గౌడ్ అన్నారు, దేశవ్యాప్తంగా ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో 14 స్థానాలను బిజెపి కైవసం చేసుకుంటుందని కేంద్రంలో నరేంద్ర మోడీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులకు ప్రజలు ఆకర్షితులయ్యారని ఈ దేశం సురక్షితంగా సుభిక్షంగా ఉండాలంటే దేశంలో బిజెపి ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు గాడిద గుడ్లు అయ్యాయని ఆయన విమర్శించారు,,వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో బిజెపి పార్టీ అభ్యర్థి పోతుగంటి భరత్ కుమార్ కు భారీ మెజార్టీ రావడం కార్యకర్తల శక్తి వచ్చిన లేకుండా కృషి చేస్తున్నారని ఆయన అన్నారు, ప్రచారంలో బిజెపి పార్టీకి అపూర్వస్పందన లభించిందని కృష్ణ గౌడ్ అన్నారు, కాంగ్రెస్ పార్టీ కేవలం ఈ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల తర్వాత పూర్తిగా కనుమరుగై పోతుందని ఇచ్చిన హామీలు అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు, ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేయకుంటే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన సవాలు విసిరారు, ఈనెల 11న వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఈ బహిరంగ సభకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా వస్తున్నట్లు కార్యకర్తలు భారీ ఎత్తున ఈ బహిరంగ సభకు తరలిరావాలని కాటమోని కృష్ణ గౌడ్ పిలుపునిచ్చారు, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటుతో తగిన గుణపాఠం బుద్ధి చెప్పాలని అప్పుడే ఈ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన అన్నారు,

# కూటమికె మాదిగల మద్దతు

### తెలుగుదేశాన్ని గెలిపించుకుందాం... ఎస్సి వర్గీకరణ సాధించుకుందాం... ఆంధ్రప్రదేశ్ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు పొన్నెకంటి రమేష్ మాదిగ





నందిగామ (**గౌతమ్ న్యూస్ ):** నందిగామ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరవ శ్రీ తంగిరాల సౌమ్య గారిని మాదిగ, మాదిగ ఉపకులాలు ప్రజలు ఓట్లేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ మాదిగ కుల సంఘాల పిలుపు. బహిరంగంగా వర్గీకరణ నుంచి మాట్లాడుతున్న చంద్రబాబు నాయుడు. వర్గీకరణ గురించి మాట్లాడడానికి సిగ్గుపడుతున్న జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ మాదిగల మద్దతు తెలుగుదేశం పార్టీకి ఏండిఏ కూటమికి జగన్ ప్రభుత్వంలో రద్దయిన 27 దళిత పథకాలను తిరిగి సాధించుకోవాలంటే తెలుగు దర్శన గెలిపించుకోవాలని



చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి చేసుకోవాలి. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం పేరును జగన్ ప్రభుత్వం వైయస్సార్ పార్టీ తీసివేసి జగన్ విదేశీ విద్య దీవెన పేర్లు మార్చడాన్ని మాదిగ దండోరా ఖండిస్తుంది. జగన్ పేరు తీసివేసి అంబేద్కర్ విదేశీ విద్య పథకాన్ని మరల తిరిగి అంబేద్కర్ విద్యార్థిమైన పథకాన్ని సాధించుకోవాలంటే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంకు రావాలి మూడు కార్పొరేషన్ చేసి ఒక రూపాయి కూడా వేయకుండా కార్పొరేషన్ జీరో చేసిన ఘనుడు వైఎస్ఆర్ ప్రభుత్వం జగన్మోహన్ ప్రభుత్వం. మాదిగలకు 29 ఎస్సీ రిజర్వ్ స్థానాలు 15 ఎమ్మెల్యే టికెట్లు కేటాయించిన తెలుగుదేశం ప్రభుత్వం అని కొనియాడారు. వైఎస్ఆర్ వైఎస్ఆర్ పార్టీ జగన్ 29 స్థానాల్లో మాదిగలకు 10 ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి మాదిగ జాతిని అవమానపరిచిందని రాజకీయంగా తిరోగమనం చేసిన జగన్ ఇంటికి పంపాలి తెలుగుదేశం పార్టీ జనసేన ,ఎన్డీఏ కూటమి ఎంపీ .ఎమ్మెల్యే అభ్యర్థులకు . మాదిగ రెల్లి పాకీ పైడి దక్కలి దళితులందరూ కూడా ఓట్లు వేసి, గెలిపించాలి . చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసుకుంటేనే వర్గీకరణ సాధించుకుంటాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాదిగ దండోరా రాష్ట్ర నాయకులు .మాదిగ దండోరా ఎంఐఫ్ అధ్యక్షుడు ఎడ్లపల్లి అనిల్ కుమార్. కాకర్లమూడి రమేష్ మాదిగ కొలకలూరు జాన్ మాసిపోగు అశోక్ మాదిగ శుద్దపల్లి వినోద్ మాదిగ మాదిగ దండోరా రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు మాదిగ దండోరా వ్యవస్థాపక వ్యవస్థాపక అధ్యక్షుడు. పొన్నేకంటి రమేష్ మాదిగ

## మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపుకై యాబై వేల మెజారిటీతో గెలిపించాలి

నర్సంపేట (**గౌతమ్ న్యూస్ ):** నర్సంపేట ఎమ్మెల్యే మన ప్రియతమ నాయకులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట పట్టణ ఎనిమిదో వార్డులో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



పోరిక బలరాం నాయక్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎనిమిదవ వార్డు ఇన్చార్జి నాడెం నాగేశ్వర్, వార్డు అధ్యక్షులు గిరి గాని రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల సాంబయ్య, ముత్యాల వీరస్వామి, ఆకుల శ్రీనివాస్, బండారి శివ, కంది ఐలయ్య,తుమ్మ ఈశ్వరయ్య,ముత్యం రంజిత్,దండు నవీన్, వార్డు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు పాల్గొన్నారు,

## బలరాం నాయక్ గెలుపు కోసం కాంగ్రెస్ నేతల విస్తృత ప్రచారం

### ప్రచారాన్ని ముందుండి నడిపిస్తున్న పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి.

బయ్యారం,(**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం



నాయక్ గెలుపు కోరుతూ బయ్యారం మండలంలో ఉప్పలపాడు,లక్ష్మి నర్సింహా పురం గొల్లగూడెం గ్రామాలలో జరుగుతున్న వంద రోజుల పని వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అయ్యింది,కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా 6 గ్యారంటీలని 100 రోజుల్లో అమలు చేసిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని, రేపు జరిగే ఎన్నికలలో దేశంలో రాబోయేది ఇండియా కూటమి అని రాహుల్ గాంధీని ప్రధాని చేయడం కోసం అందరు చేతి గుర్తుకు మీ ఓటు వేసి బలరామ్ నాయక్ ని భారీ మెజార్టీ తో గెలిపించి పార్లమెంటు కి పంపించాలనీ అని అన్నారు,బయ్యారం



గ్రామ పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపు కోసం మహిళా నేతలు ఇంటింటి




ప్రచారాన్ని విజయవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేస్తూ ప్రభుత్వం అమలు చేసిన ఆరు గ్యారంటీలు గురించి వివరిస్తూ ప్రతి ఓటర్ ని మహబూబాద్ జిల్లా ఎంపీ అభ్యర్థి బలరాం నాయకుడు కి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చెయ్యాలని ప్రతి ఒక్కరూ 13వ తారీకు చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థి బలరాం నాయకుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రతి ఒక్కరిని కోరుకున్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

ఏటూరునాగారం (గోవిందరావుపేట)(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్:



గోవిందరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. మొదటిగా ఇటీవల నిర్మించిన బర్త్ వెయిటింగ్ వార్డుని పరిశీలించి, ముందు ఉన్న చెత్తను, పిచ్చి మొక్కలను తొలగించాల్సిందిగా వైద్య అధికారి డాక్టర్ చంద్రకాంతిని ఆదేశించడం జరిగింది. తర్వాత ఓపి రిజిస్టర్ ని, గర్భిణీ స్త్రీల రిజిస్టర్ ,అసంక్రమిత వ్యాధుల రిజిస్టర్స్ ని కూడా పరిశీలించి, ఈరోజు డెలివరీ డేట్ ఉన్న మౌనిక అనే గర్భిణికి ఫోన్ చేసి, డెలివరీ అయింది లేనిది తెలుసుకోవడం జరిగింది. ఆమె అక్క సమాధానం ఇస్తూ మౌనిక అనే గర్భిణి ఈనెల 8వ తారీఖున వరంగల్లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఆపరేషన్ ద్వారా మగ బిడ్డకు జన్మనిచ్చింది అని తెలుపగా, ఆరోగ్యశాఖ సిబ్బంది మీకు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పు చేయించండి అని



చెప్పినప్పటికీ మీరు ఆత్రుతతో ప్రైవేటు ఆసుపత్రిని సంప్రదించడం జరిగింది. ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. దీనివల్ల మీరు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా ఆమెకు ఆపరేషన్ వల్ల ముందు, ముందు అనర్థాలు ఏర్పడే అవకాశం ఉందని వివరించడం జరిగింది. దీని దృష్టిలో పెట్టుకొని సంబంధిత సూపర్వైజర్ లక్ష్మిని మందలించగా, ఆమెకు మన ఆశలు, ఏఎన్ఎంలు చెప్పినప్పటికీ ,తల్లి వాళ్ళ ఊరైన వరంగల్ కు వెళ్లారని వివరించారు. ఈ నెలలో 14 డెలివరీలు ఉండగా ఇప్పటివరకు మూడు డెలివరీ లు అయినవి అని వైద్యాధికారి వివరించారు. డి ఎం హెచ్ ఓ కల్పించుకొని వారం రోజుల నుండే గర్భిణీ స్త్రీలకు ఫోన్లు చేసి ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించండి, పరిస్థితిని బట్టి ములుగు జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయండి, అని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. తర్వాత ప్రస్తుతమైతే ప్రతి గ్రామములో జరుగుతున్న పనుల స్థలాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆశలు పంచుతున్నారు, అది ఇంకా ఉధృతం చేయాలని, ప్రజలందరికీ వడదెబ్బపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ అనూష, సూపర్వైజర్ లక్ష్మి మరియు స్టాఫ్ నర్స్ వైద్య సిబ్బంది ఉన్నారు.

## సీఎం రమేష్ సమక్షంలో భారీ చేరికలు



అనకాపల్లి (**గౌతమ్ న్యూస్ ):** అనకాపల్లి పార్లమెంట్ మామిడిపాలెం గ్రామ సర్పంచ్ పూడి పరదేశినాయుడు బీజేపీ ఎంపి ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ సమక్షంలో బీజేపీ లో చేరారు.సీఎం రమేష్ ముందుగా బీజేపీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేసిన అరాచకాలు భరించలేక బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు.చేరిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు.కూటమి అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు.అనకాపల్లి అభివృద్ధికి కట్టుబడి ఉన్నానన్నారు.సూపర్ సిక్సు పథకాలు కాకుండా కేంద్రం నుంచి వచ్చిన ప్రతి పథకాన్ని అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో అమలు అయ్యేలా ప్రయత్నం చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గేవింద్ సత్యనారాయణ,బీజేపీ జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు, కోట్నీబాలాజీ, తాతారావు,మాకవరపు సత్యనారాయణ, చందకలక్ష్మి, కోరుకొండఅప్పారావు, బత్తినమురళి, ప్రసాదు, వీరునాయుడు,లక్ష్మి,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల యూత్ అధ్యక్షులు జన్మదిన వేడుకలు. కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య





ఏటూరునాగారం **(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలమేరకు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్ ల సూచనలమేరకు రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ఏటూరునాగారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గద్దల నవీన్ జన్మదిన వేడుకలు హాజరై గద్దల నవీన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేసి ఆశీర్వదించిన రాష్ట్ర యువజన కార్యదర్శి ధనసరి సూర్య. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సోదారి రామయ్య, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డొంగిరి మధుబాబు, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సరికొప్పుల శ్రీనివాస్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ ,కే రంజిత్,ముస్తఫా,నాగవత్ కిరణ్, గణేష్ ,చోటు,సద్దాం, రమేష్, పెద్ది రాజ్ కుమార్,అన్వార్,చోటు,ఫరూక్, ప్రకాష్, చంద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 84 లక్షల జీవరాసుల్లో చాలా గొప్పనైనది పవిత్రమైనది ఈ మానవ జన్మ

### శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** 84 లక్షల జీవరాసుల్లో చాలా గొప్పనైనది పవిత్రమైనది ఈ మానవ జన్మ, పుణ్య పాపముల ఫలితంగా ఏర్పడ్డ ఈ జన్మ పుణ్యఫలితంగా సుఖాలను, పాప ఫలితంగా దుఃఖాలను, అనుభవిస్తూ ఉంటుంది. ఏ మనిషి దుఃఖాలను



కోరుకోడు మరియు దుఃఖములు కలగకుండా కేవలం సుఖాన్ని పొందాలంటే సత్కర్మలను ఆచరిస్తూ పుణ్యాన్ని సంపాదించుకుంటేనే సాధ్యమవుతుంది. అలా సత్కర్మలు చేయడానికి ఒక మార్గ నిర్దేశకుడు కావాలి ఆ మార్గ నిర్దేశకుడే గురువు అని చెప్పబడుతాడు. అంటే పవిత్రమైన మానవజన్మ సార్థకం కావాలంటే సుఖసాధనమైన పుణ్య సంపాదనము చేయాలన్న చివరగా ఏది సత్యం ఏది అసత్యం అనే జ్ఞానాన్ని పొంది మోక్షాన్ని పొందాలంటే గురువే ప్రధానం భారతదేశంలో ఎన్నో గురు స్థానాలు ఉన్నప్పటికిని కేవలం గురువు కొరకే ఒక ప్రత్యేకమైన పీఠము స్థాపించి తద్వారా మానవులకు సుఖసంతోషాలను శ్రేయస్సును కలగజేయాలని నా సంకల్పమే ఈ శ్రీ గురు పీఠ స్థాపనకు మూలం. మందిరాలలో మాధవసేవ బయట మానవసేవే పరమధర్మముగా భావించి మన ప్రాంతాన్ని ఒక దివ్యమైన భవ్యమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా శ్రీ భగలాముఖి ఉపాసకులు శ్రీ బ్రహ్మశ్రీ శాస్త్రుల వెంకటేశ్వర శర్మ సంకల్పించిన భగలాముఖి దేవాలయం వారి ఆధ్వర్యంలో చారిటబుల్ ట్రస్ట్ ఏర్పరిచి అతి స్వల్ప వీధిలో భగలాముఖి దేవాలయాన్ని భక్తులందరి సహకారంతో ట్రస్ట్ సభ్యుల అవిరల కృషితో నిర్మించుకున్న విషయం మీకు అందరికీ తెలుసు. అమ్మవారి ప్రాంగణంలో గల గురు గురుత్రయాన్ని స్థాపించుకుని మనం ఒక ప్రత్యేక గురు పీఠం స్థాపించాలని భావనతో శ్రీ దత్తాత్రేయ మహాస్వామి పంచాయతనం మరియు సద్గురు శ్రీ షిరిడి సాయిబాబా మందిర నిర్మాణాలను చేపట్టి భగవాన్ శ్రీశ్రీశ్రీ విశ్వ యోగి మహారాజు గారి కరకములములచే శిలాన్యాసము జరిపించిన విషయం శ్రోతలందరికి తెలుసు.

### శ్రీ గురు ఫీఠం మందిరం నిర్మాణంలో అందరూ భాగాస్వాములు కావాలి

మెదక్ జిల్లా శివంపేట మండలం గూడూరు గ్రామంలోని.. లో నిర్మించబోయే సాయిబాబా దేవాలయం, దత్తాత్రేయ స్వామి దేవాలయం నిర్మించడానికి ప్రతి ఇటుక పైన సాయినామం తో ముద్రించి, భక్తులందరిని ఈ మహత్తర కార్యక్రమంలో భాగాస్వాములను చేసే ఉద్దేశంతో ప్రతి భక్తుడు 100 రూపాయలు లేదా వారి స్తోమత బట్టి విరాళాలను సమర్పించాలన్నారు . ఇటుకలు 1, 5, 15, 20 ఈ విధంగా అందించి, మీ చేతుల మీదుగా ఇటుకల నిర్మాణం చేసి శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో భాగాస్వాములు కావాలని శ్రీ గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ భక్తులకు పిలుపునిచ్చారు. ఆసక్తిగల భక్తులు తమ విరాళాలను శ్రీ గురుపీఠం సభ్యులు జి. సూర్య కుమార్ గౌడ్ కు అందజేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

## దేశ భవిష్యత్తుకు ఓటింగ్ కీలకం!!

### ప్రలోభాలకు గురి కావద్దు!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** భారతదేశ భవిష్యత్తును మార్చే పార్లమెంటు




ఎన్నికలకు తెలంగాణ రాష్ట్రం సిద్ధమయ్యింది, ఐదు సంవత్సరాలకు ఒకసారి జరిగే పార్లమెంటు ఎన్నికలు దేశ భవిష్యత్తుకు దిక్సూచి లాంటి ఈ ఎన్నికలు ఎంతో కీలకమని చెప్పవచ్చు, ఒకసారి ఓటును దుర్వినియోగం చేస్తే జీవితాంతం కష్టాల సుడిగుండంలో పడక తప్పదని ఇందుకోసం ప్రతి ఒక్కరు ఓటును ప్రలోభాలకు కూడికకుండా స్వచ్ఛందంగా పార్లమెంట్ భవనంలో పార్లమెంటు సభ్యులుగా మీకు నచ్చిన ఈ




దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో తీసుకుపోయే నాయకులను ఎన్నుకోవాలని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు, గత కొన్ని రోజుల నుంచి వివిధ రాజకీయ పార్టీల నాయకులు కేంద్రంలో అధికారం కోసం పడరాని పాట్లు పడుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు, ఎక్కడ చూసినా మైకుల మోత డిజె సౌండ్ ర్యాలీలు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టి ఓటర్లను ఆకట్టుకున్నారు, ఈనెల 13న తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల భవిష్యత్తు ఈవిఎంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారు, ఈనెల 11 సాయంత్రం వరకు ఇంత రాజకీయ పార్టీల నాయకులు తమ తమ ప్రచారంలో నిలిపివేయాలని వైన్ షాపులు బార్ అండ్ రెస్టారెంట్ 13వ తారీకు వరకు పూర్తిగా బంద్ పెట్టాలని ఎన్నికల అధికారులు ఇప్పటినుంచి తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాం, మొట్ట మీద పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగిసింది అని చెప్పవచ్చు,

## మన భారత రాజ్యాంగంలో ప్రజాస్వామ్య వ్యవస్థ

### రాజకీయాలలో ఉండే వ్యక్తులు కనీస విద్యార్హతతో నిలబడాలి.

### శ్రీ గురు పీఠం ఫౌండర్ అండ్ చైర్మన్, హైకోర్టు సీనియర్ న్యాయవాది పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** మన రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్స్ ను సవరించుకునే సదుపాయాన్ని మన రాజ్యాంగం కల్పించింది. మొట్టమొదటిసారిగా మొట్టమొదటి పార్లమెంట్ సభ్యులు ఎంతో విద్యత కలిగిన వారు పై చదువులు చదువుకున్నవారు వారితో పోలిస్తే ఇప్పుడున్న పార్లమెంట్ సభ్యులకు ఏలాంటి పోలిక లేదు. ఎలాంటి కనీస విద్యార్హత కూడా నిర్ణయించబడలేదు. ఇది చాలా విచారించ దగిన విషయం. మన పార్లమెంటు రూపొందిస్తున్న చట్టాలు మరియు రాష్ట్రాలు రూపొందిస్తున్న చట్టాలు అన్నీ కూడా రాజ్యాంగ పరిధిలో ఉండాలి కావున రాజ్యాంగ కోవిదులైన పార్లమెంట్ సభ్యులు కనీస విద్యార్హత గ్రాడ్యుయేషన్ ఎక్కువ మంది సభ్యులు లా గ్రాడ్యుయేషన్ అయి ఉండాలి. చాలామంది పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు క్రిమినల్ కేసులలో ఉన్నారు కేసులు పరిష్కారం అయ్యేవరకు కూడా ఒకసారి ఎఫ్ఐఆర్ నమోదు అయితే వారిని అనర్హులుగా ప్రకటించాలి. ఇక ఎన్నికల సర్వేని పరిశీలిస్తే 45 శాతం నుండి 90% వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగిస్తున్నట్లుగా గణాంకాలు తెలుపుతున్నాయి కొన్నిచోట్ల ముఖ్యంగా పట్టణ ప్రాంతంలో 35% ఓట్లు నమోదైన సంఘటన కూడా ఉన్నాయి. ఈ పద్ధతిని అరికట్టాలి. 30% 40% ఓట్లు నమోదు అయిన పట్టణ ప్రాంతాల్లో వివిధ పార్టీల ఓట్లను పరిశీలిస్తే 15% లేక 20% ఓట్లు నమోదు చేసుకున్న పార్టీలు ప్రభుత్వాల ను ఏర్పరుస్తున్నాయి ఈ విధంగా ప్రతి రాష్ట్రంలో తక్కువ శాతం ఓట్లు నమోదు చేసుకున్న పార్టీలు మాత్రమే ప్రభుత్వాలను ఏర్పాటు చేస్తున్నాయి మిగతా ఓటర్లు కొంత శాతం వ్యతిరేకంగానూ మరి అధిక శాతం ఎన్నికల్లో పాల్గొనకుండా వారి అభిప్రాయాలను తెలియజేయకుండా ఉంటున్నారు ఇలాంటి ఎన్నికల సరలళి సరైనది కాదు. ప్రజాస్వామ్య మనుగడకే ముప్పు మరియు శాస్త్ర పరంగా ఆలోచిస్తే అధర్మమైన ప్రభుత్వాలు మనం ఏర్పరచుకోవడం జరుగుతుంది. మనము కొన్ని దేశాల్లో పరిశీలిస్తే ఉదాహరణకు ఆస్ట్రేలియ, లెగ్జం బర్గ్, బెల్జియం, నెదర్లాండ్, అర్జెంటినా, బ్రెజిల్ కోస్టారిక, యిక్కుడార్ ఇలాంటి ఎన్నో దేశాలు ప్రాముఖ్యం కలిగిన ఆస్ట్రేలియా దేశం అనుసరిస్తున్న విధానాన్ని అనుసరిస్తూ ఓటింగ్ వేయడము ప్రతి ఒక్కరి బాధ్యత మరియు చట్టపరం చేశారు అంటే తప్పనిసరి ఓటింగ్ అలా చేయడంవల్ల 90 నుంచి 100% ఓటు నమోదు అవుతున్నాయి చిన్నాచితక పార్టీలను నిషేధిస్తే రెండు లేక మూడు పార్టీలు మాత్రమే పోటీలో ఉంటాయి. అధిక శాతం ఓట్లు లభించిన పార్టీ తప్పనిసరి ఓటింగ్లో పాల్గొనాలనే నిబంధనలను రాజ్యాంగంలో పొందుపరిస్తే ఓటింగ్ శాతం పెరుగుతుంది. సరైన కారణం లేకుండా ఓటింగ్ లో పాల్గొనలేని వ్యక్తులు ప్రభుత్వ ఉచిత సదుపాయాలు కానీ మరే సదుపాయాలు కానీ పొందడంలో అనర్హులుగా ప్రకటించాలి. అదేవిధంగా వివిధ ప్రాంతాల్లో వివిధ రాష్ట్రాల్లో వివిధ దేశాల్లో ఉన్న పౌరులందరికీ ఆన్లైన్ ద్వారా వారి వారి ఓటర్ ఐడి లేదా ఆధార్ కార్డు ద్వారా ఓటింగ్ లో పాల్గొని సదుపాయాన్ని రాజ్యాంగంలో పొందుపరచాలి. పార్లమెంటులో రెండింత 3వంతులు మెజార్టీ ఉన్న ప్రభుత్వాలకు మాత్రమే ఇలాంటి నిబంధనలు పొందుపరచడం జరుగుతుంది. ఈనాడు జరుగుతున్న మన ఎన్నికలు మన పార్లమెంటుకు సంబంధించినవి కావున ఓటర్ మహాశయులందరికి నేను సూచించినది ఏమనగా మన ఓటును దుర్వినియోగం చేసుకోకుండా సరైన వ్యక్తులను పార్లమెంటుకు పంపించినప్పుడే మన ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడని కొనసాగిస్తుంది సరైన చట్టాలు వస్తాయి దేశం అభివృద్ధిలో నడుస్తుంది ఆర్థిక అసమానతలు తొలుగుతాయి పౌరులందరూ తమ ఓటు హక్కును సద్వినియోగపరచుకుంటారని ఆశిస్తున్నాను

## మెదక్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపు కోసం పలు గ్రామాల్లో ఇంటిట ప్రచారం...

### దొంతి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న మెదక్ జిల్లా ఎంపీపీ ఫోరం అధ్యక్షుడు కల్లూరు హరికృష్ణ


### కారు గుర్తుపై ఓటు వేసి వెంకటరామిరెడ్డి గెలిపించాలని కోరారు...



నర్సాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** శివంపేట్ మండలంలోని దొంతి గ్రామంలోని మెదక్ పార్లమెంట్ టిఆర్ఎస్అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపు కోసం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఉపాధి హామీ కూలీలను కలవడం జరిగినది శివంపేట ఎంపీపీ అధ్యక్షులు కల్లూరు హరికృష్ణ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం జరిగినది ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి ని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపియాల్సిందిగా కోరడమైనది కార్యక్రమంలో పాల్గొన్నవారు నర్సాపూర్ మాజీ ఆత్మ కమిటీ అధ్యక్షుడు గొర్రె వెంకట్ రెడ్డి దొంతి ఎంపిటిసి లక్ష్మి కుమార్ మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు లాయక్ ఉపసర్పంచ్ సత్యనారాయణ ఆత్మ కమిటీ సభ్యులు ముత్యాలు బిక్షపతి వార్డు సభ్యులు నిరుడి బాబు పిట్ల సత్యనారాయణ శ్రీకాంత్ రెడ్డి చంద్రం ఉపాధి హామీ కూలీలు మహిళలు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగినది

## నిర్దేశించిన 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ పాటించాలి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి

ఏటూరునాగారం (ములుగు)**(గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి పోలింగ్ ముగిసే సమయం వరకు సైలెన్స్ పీరియడ్ గా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సైలెన్స్ పిరియడ్ లో ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలు లేదని, ఫలితాల వివరాలను వెల్లడించడం, పత్రికల్లో ప్రచురించడం, ఎలక్ట్రానిక్






మీడియాలో ప్రసారం చేయడం, ఇతర మాధ్యమాల ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లడం నిషేధించామని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పిరియడ్ లో ఎటువంటి ఎన్నికల ప్రచారం నిర్వహించ డానికి వీలులేదని, ఎన్నికలకు సంబంధించి వీడియోలు, పాటలు ప్రదర్శించడానికి వీలులేదని, రాజకీయ నాయకులు పోటీ చేస్తున్న అభ్యర్థులు, వారి అనుచరులు ఎక్కడ ఎటువంటి రాజకీయ ప్రసంగాలు చేయవద్దని, ప్రచారానికి ఇతర ప్రాంతాలను వచ్చిన వారు వారి ప్రాంతాలకు వెళ్లిపోవాలని అన్నారు. 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్ లో స్థానికులు మాత్రమే ఉండాలని, స్థానికేతరులు లాడ్జిలను ఖాళీ చేసి సొంత ప్రాంతాలకు వెళ్లిపోవాలని కలెక్టర్ తెలిపారు. రాజకీయ ప్రచారానికి సంబంధించిన బల్క్ మెసేజ్ లు పంపడం నిషేధించామని తెలిపారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సీ.ఎం.సీ.) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని, వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎం.సీ.ఎం.సీ. ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధృవీకరణ పొందాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## మోడీ, బీజేపీ ప్రభుత్వన్ని గద్దె దించితేనే దేశానికీ మనుగడ

టేకులపల్లి **(గౌతమ్ న్యూస్ ):** కుండ గుర్తుపై ఓటు వేద్దాం ప్రజాస్వామిక హక్కుల పరిరక్షకై పోరాడుదాం..సి పి ఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్లమెంటు అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ గారి కుండ గుర్తు పై ఓటు వేసి ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకై పోరాడదాం అని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అన్నారు టేకులపల్లి లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో మూడోసారి ప్రధానమంత్రి కావాలని నరేంద్ర మోడీ దేశ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు గత ఎన్నికల్లో మోడీ ప్రభుత్వం హామీలను విస్మరించిందని విమర్శించారు . జన్ ధన్ ఖాతాలో 15 లక్షల రూపాయలు జమ చేస్తానని సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తానని నల్లధనాన్ని వెలికి తీస్తానని భారతదేశానికీ అచ్చేదిన్ తీసుకువస్తానని అనేక వాగ్దానాలు చేసి ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు తిరిగి నేడు నరేంద్ర మోడీ అధికారంలోకి రావడం కోసం దేవుడి పేరుతో కులం పేరుతో ముందుకు వస్తున్నాడని దీనిని ప్రజలు. ప్రజాస్వామిక వాదులు .మేధావులు విజ్ఞత తో ఆలోచన చేసి దేవుడు పేరుతో మరోసారి అధికారంలోకి రావాలని కంటున్న కలలను వమ్ము చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి దాని మిత్రపక్షాలను ఓడించాలని కోరారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతున్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ మురళీకృష్ణ గారిని గెలిపించుకొని పోడు భూములను ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు తోడ్పడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి .ప్రసాద్. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు .నాయకులు గుగులోతు రామచందర్ . ఎట్టి నరసింహారావు. ధరావత్ వెంకన్న .మేకల వినోదు. సమ్మయ్య .రాయండ్ల కోటిలింగం తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లి భద్రత సిబ్బంది కి దిశా నిర్దేశం సూచినలు తెలిపిన జిల్లా ఏస్పీ

అనకాపల్లి,**(గౌతమ్ న్యూస్ ):** అనకాపల్లి జిల్లా 6 అసెంబ్లీ నియోజక వర్గ పరిధి మరియు పెందుర్తి నియోజకవర్గం లోని పరవాడ, సబ్బవరం మండలాల్లో ఈ నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బందిని పోలింగు కేంద్రాలు వద్ద, రూట్ మొబైల్స్ వారు నిర్వహించాల్సిన బందోబస్తు విధులు, భద్రత ఏర్పాట్లు గురించి జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఐపిఎస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేసారు. స్ట్రాంగ్ రూము నుండి ఈవీఎంలు ఇతర పోలింగ్ సామాగ్రి పోలింగ్ సిబ్బందిని తీసుకువెళ్లడం మొదలు పోలింగ్ ప్రక్రియ ముగిసిన తరువాత వారిని తిరిగి రిసెప్షన్ కేంద్రాలకు సురక్షితంగా కేంద్ర పోలీస్ బలగాల ఎస్కార్టుతో తీసుకువచ్చే వరకు సెక్టర్ అధికారులు, రూట్ ఆఫీసర్ల సహకారంతో పోలింగ్ బూత్ సిబ్బందిని చేర్చడం వారికి అనువైన పరిస్థితులు కల్పించడం చేయాలన్నారు. ఎన్నికల విధుల్లో ఎటువంటి అలసత్వం వద్దని, పార్టీలకు అతీతంగా విధులు నిర్వహించాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్లు మినహా ఇంకెవ్వరూ ఉండకుండా చూడాలని, 200




మీటర్లు దూరంలోనే ఓటర్ల వాహనాలను నిలిపి వేయాలని, ప్రశాంతయూతంగా ఎన్నికల నిర్వహణకు కృతనిశ్చయంతో పని చేయాలని, ఏ చిన్న సమస్య తలెత్తినా వెంటనే సంబధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ ఐపిఎస్ ఆదేశించారు.లి ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, డీఎస్పీలు బి.అప్పారావు, పి.నాగేశ్వరరావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, కుమారస్వామి, గణేష్, సతీష్, మన్మధరావు మరియు ధనుంజయ నాయుడు, ఎస్సై రఘు వర్మ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన గుండాల నర్సయ్య

ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక



తొర్రూరు(**గౌతమ్ న్యూస్ ):** తొర్రూర్ నాలుగు దశాబ్దాల పాటు కాంగ్రెస్ కు సేవలందించిన సీనియర్ రాజకీయ నాయకుడు దళిత రత్న గుండాల నరసయ్య సొంతగూటికి చేరారు. మూడేళ్ల క్రితం బీఆర్ఎస్ లో చేరిన ఆ పార్టీలో ఇమడలేకపోయారు. కాంగ్రెస్ కార్యకర్తల కోరిక మేరకు నరసయ్య తిరిగి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో నరసయ్య కాంగ్రెస్ లో చేరారు. ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నరసయ్య సతీమణి, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యురాలు గుండాల ఏకాంత సైతం బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. గతంలో నరసయ్య కాంగ్రెస్ లో వివిధ హోదాల్లో పని చేశారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గా, తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శిగా, కాంగ్రెస్ మండల కార్యదర్శిగా పనిచేశారు. దళిత వర్గాల సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా వ్యవహరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో అంబేద్కర్ , జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఏర్పాటు చేయడంలో గుండాల నరసయ్య కీలక పాత్ర వహించారు. ఆయన సేవలను గుర్తించిన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం దళిత రత్న పురస్కారాన్ని ప్రకటించింది. రియల్ అంబేద్కరైట్, సేవా రత్న పురస్కారం, డాక్టర్ అంబేద్కర్ నేషనల్ పురస్కారం వంటి అవార్డులు ఎన్నో నరసయ్యను వరించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి వివిధ హోదాల్లో సేవలు అందించానని, కాంగ్రెస్ లో చేరడం సొంత ఇంటికి వచ్చినట్లుగా ఉందని తెలిపారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని, లోక్సభ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై రైడ్ నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు





అనకాపల్లి **(గౌతమ్ న్యూస్ ):** నాతవరం మండలం, గన్నవరం మెట్ట జంక్షన్ పోలీసులకు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసులను చూసి తప్పించుకునే క్రమంలో ఒక నిందితుడు పట్టుబడ్డాడు. అతని బ్యాగును తనిఖీ చేయగా 4 కేజీల గంజాయి లభ్యమయ్యింది. అక్రమ రవాణా కు పాల్పడుతున్న నిందితుడిని మధ్యవర్తులు సమక్షంలో అరెస్టు చేసి, , గంజాయిని, 1 మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్న నాతవరం పోలీసులు. ప్రజలకు దిశా??యాప్ పట్ల అవగాహన కల్పించి, 00 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు. 6,03,829 మంది తో యాప్ ను డౌన్లోడ్ చేయించగా, 2,13,917 మందితో రిజిస్ట్రేషన్ చేయించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 19 కేసులు నమోదు చేసి, 19 మంది నిందితులను అదుపులోనికి తీసుకుని, 54 లీటర్ల అక్రమ మద్యం, 10 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, 1640 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసిన పోలీసులు. ఎస్పీ ఆదేశాలతో రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టాలని, పోలింగు కేంద్రాలను సందర్శించి, గ్రామస్తులతో సమావేశమయ్యి ఎన్నికలకు సంబంధించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం, ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకొనేలా ప్రజల భద్రతకు భరోసా కల్పించాలని అధికారులను ఆదేశించారు.

## అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలి

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ఐటిడిఎ పి.ఓ. చిత్రా మిశ్రా.



ఏటూరునాగారం (ములుగు)(గౌతమ్ న్యూస్ ): ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: పకడ్బందీగా ఈవీఎంలను డిస్ట్రిబ్యూషన్ చేయాలి. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ఐ టి డిఎ పి. ఓ. చిత్రా మిశ్రా సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నోడల్ ఆఫీసర్లు, ఈవీఎంలు డిస్ట్రిబ్యూషన్ చేసే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని ఐ టి డి ఎ పి. ఓ. చిత్రా మిశ్రా ముఖ్యఅతిథిగా హాజరై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పి. ఓ . మాట్లాడుతూ సెక్టార్ అధికారులు పోలింగ్ రోజున అన్ని ఏర్పాట్లు సరిగా ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు. మే 13వ తేదీన ఆరు గంటలకే సిబ్బంది మాక్ పోలింగ్ నిర్వహించాలని, ఏమైనా ఈవీఎంలు



సక్రమంగా పనిచేయకపోతే వెంటనే మార్చాలని తెలిపారు. చెక్ లిస్ట్ ప్రకారం సిబ్బంది ఈవీఎంలు, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ చేయాలని సూచించారు. అన్ని సక్రమంగా అందించాలని, పోలింగ్ సజావుగా సాగేలా అందరూ సహకరించాలని తెలిపారు. బ్యాలెట్ యూనిట్స్, కంట్రోల్ యూనిట్స్, వీవీ ప్యాట్స్, తగిన మెటీరియల్ అంతా సక్రమంగా అందజేయాలని చెప్పారు. ఎండల నేపథ్యంలో సిబ్బంది తగిన జాగ్రత్తలు తీసుకొని విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, ఆర్ డి ఓ కే. సత్యాపాల్ రెడ్డి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టి అభ్యర్థి మలోత్ కవిత ను భారీ మెజార్టీతో గెలిపించండి

టేకులపల్లి మండల అధ్యక్షుడు మాజీ తేజావత్ రవి తెలిపారు.



టేకులపల్లి (గౌతమ్ న్యూస్ ): మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ కేంద్ర మంత్రి వర్యులు మలోత్ కవిత ను భారీ మెజారిటీతో గెలిపించాలని తేజావత్ రవి. ముఖ్యంగా బీజేపీ, మరోసారి కేంద్రంలో అధికారంలో వస్తె, యస్సి ఎస్టీ బీసీ మైనారిటీ సామజిక వర్గాలకు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటారని మరియు భారత రాజ్యాంగాన్ని మార్చేసి పేద ప్రజలకు ఘోరమైన అవమానం తప్పదని ప్రతి ఒక్కరూ ఆలోచించి బిఆర్ఎస్ మీద మీ అమూల్యమైన ఓటు చేసి బిఆర్ఎస్ అభ్యర్థిని సుమారు మూడు లక్షల పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలిపించాలని మహబూబాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు తేజావత్ రవి ప్రజలను వేడుకొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉన్నా బెల్ట్ దందా ఆగదా...


- బెల్ట్ షాపులకు సఫ'రేటు' దుకాణం..
- ప్రత్యేక వాహనంలో బెల్ట్ షాపులకు మద్యం సరఫరా..
- మామూలుగా తీసుకుంటున్న అధికారులు..
- గ్రామాల్లో జోరుగా నడుస్తున్న. పట్టించుకోని ఎక్సైజ్ , అధికారులు..
- గ్రామాల్లో కిరాణం షాపు యజమానులకు వృత్తిగా మారిన వైనం



టేకులపలి(**గౌతమ్ న్యూస్ ):** మండలం వ్యాప్తంగా బెల్ట్ దందా యధేచ్ఛగా, స్వేచ్ఛగా కొనసాగుతుంది. వైన్స్ యాజమాన్యానికి ఎన్నికల కోడ్ పనిలేదు వాళ్ల టార్గెట్ మద్యం అమ్మకం. దీన్ని ఆసరాగా



చేసుకున్న వైన్స్ యాజమాన్యం సిండికేట్ గా ఏర్పడి పల్లె పట్నం అనే తేడా లేకుండా వీధికో బెల్ట్ షాపు పెట్టించి వైన్స్ లో ఉండాల్సిన మద్యం మొత్తం ఓపెన్ గా గ్రామాలకు తరలిస్తూ ఎమ్మార్పీ కంటే రూ.30 నుండి రూ.50 వరకు అధిక ధరలకు విక్రయిస్తూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. అప్పుడు అంతా ప్రభుత్వ కంట్రోల్ లో ఉంటుంది కాబట్టి ప్రజలూ అలవాటుపడిపోయారు. కానీ, ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు మొత్తం వ్యవస్థలు ఎలక్షన్ కమిషన్ కంట్రోల్ కి వస్తుంది. మామూలు సమయంలో మామూళ్ల మత్తులో ఉంటే కొందరు అధికారులు, ఎన్నికల సమయంలో కూడా అదే రీతిలో ఉండడంపై ఎన్నికల నిర్వహణ తీరుపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పాలకులు అలాగే ఉండి, ఎలక్షన్ కమిషన్ అలాగే ఉంటే ఇక వ్యవస్థలను చక్కదిద్దే వారెవరూ అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. సాధారణ సమయంలో బెల్ట్ దందా నడిచి, ఎలక్షన్ కోడ్ ఉండగా మరింత ఎక్కువగా నడుస్తుంటే ఇక బెల్ట్ దందా బెండ్ తీసే వారెవరూ? ఎందుకు బెల్ట్ దందాపై ఎవరూ నోరు మెదపడం లేదూ? ఎక్కడపడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా ఎందుకు నివారణ చర్యలు తీసుకోలేక పోతున్నారు? అంటే అసలే కరువు తాండవిస్తూ ప్రజలు అల్లాడుతుంటే బెల్ట్ షాపులను ప్రోత్సహించి తాగుబోతులను చేయడానికి అందరూ కంకణం కట్టుకున్నారా? మద్యానికి బానిసలై పేదలు ఆర్థికంగా, శారీరకంగా, ఆరోగ్య పరంగా, కుటుంబ పరంగా ఇబ్బందులు పడుతుంటే చోద్యం చూస్తున్న పాలకులకు ఏం తెలుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే జరగాల్సిన నష్టం జరిగింది. ఈ నెల రోజులు కూడా ఇలాగే కొనసాగితే ఎన్నికల కోడ్ ఉన్నా లేనట్లేనని పలువురు సామాజిక వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ వీధికి రెండు బెల్ట్ షాపులు వెలసి ఎన్నికల కోడ్ ను తుంగలో తొక్కుతున్నారు. ఇదే అదునుగా మద్యం షాపులు బెల్ట్ షాపుల ద్వారా విచ్చలవిడిగా అమ్మకాలు జరిపి సొమ్ము చేసుకుంటున్నారని. నిబంధనలు ఉన్నప్పటికీ గ్రామాలలో అక్రమంగా అధిక ధరలకు మద్యాన్ని విక్రయిస్తున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్లు




వ్యవహరిస్తున్నారని, గ్రామాల్లో మంచినీటికైనా కొరత ఉన్నదేమో గానీ, బెల్ట్ షాపుల ద్వారా మద్యం కొరత లేకుండా ఉందన్నారు. ఇప్పటికైనా మద్య అమ్మకాలను అరికట్టి ప్రజా ఆరోగ్యాలు కాపాడాలని మండల ప్రజలు, మహిళలు కోరుతున్నారు.

### వైన్స్ నిల్... సిండికేట్ గోడౌన్ ఫుల్.?

ప్రతి ఒక్క మద్యం బాటిల్ పై 30 రూపాయలు చొప్పున, అధిక ధరలకు అమ్మకం చేస్తున్నారు తెకులపల్లి వైన్ షాప్ యాజమాన్యం. అసలే ఎండాకాలం అటుపై భానుడి ప్రతాపం ఎండలో తిరిగి అలసి వస్తున్న మద్యం ప్రియులు చల్లటి బీరు తాగుదామని వైన్ షాప్ కి వెళితే అక్కడ చేదు అనుభవం ఎదురవుతుంది. వైన్ షాపులో బీర్లు, కోటర్ సీసాలు దొరకవు బెల్టు షాపులో ఉంది అక్కడ పోయి తాగండి అనే సమాధానం వినిపిస్తుంది. సరేనని బెల్ట్ షాపులకు ఆశ్రయించగా 160 రూపాయల గల బీరు 210 అంటూ విక్రయిస్తున్న వైనం టేకులపల్లి మండలంలో ఏర్పడింది. టేకులపల్లి మండలానికి నాలుగు మద్యం దుకాణాలు ఉండగా వైన్ షాప్ యజమానులు కుమ్మక్కై మూడు షాపులలో మాత్రమే రిటైల్ కౌంటర్ నిర్వహిస్తూ... ప్రత్యేకంగా నాలుగవ షాపు మాత్రం మొత్తం బెల్ట్ షాపులకే పరిమితం చేశారు. అందులో నుండి సరుకు మొత్తం బెల్ట్ షాపులకు హోల్సేల్ గా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. వైన్స్ యజమానులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తూలుతూ చూసీచూడ నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజలు మద్యానికి బానిసలుగా మారిపోతున్నారు. ఎక్కువ మంది మహిళలు వితంతువు లుగా మారిపోతున్నారు. పట్టించుకోవాల్సిన పాలకులు అధికారులు చోద్యం చూడడం వల్ల ప్రజలకు భారీగా నష్టం జరుగుతుందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని బెల్టుషాపులను మూసివేయాలని, అధిక ధరలకు విక్రయిస్తున్న మద్యం షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు. మండలంలోని గ్రామాలలో బెల్టు షాపు లేని ఊరు లేదంటే అతిశయోక్తి కాదు. ఒక్కొక్క గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపులు ఉన్నాయి అంటే బెల్టు షాపుల అక్రమ దందా ఏ విధంగా నడుస్తుంది అనేది అర్థం చేసుకోవచ్చు. వైన్ షాప్ లో మైనర్లకు మద్యం అమ్మడం నిషేధం అవ్వడం వల్ల వారికి బెల్టు షాపులు ఒక అవకాశంగా మారాయి. అర్ధ రాత్రి కూడా ఎప్పుడు అంటే అప్పుడు బెల్టుషాపుల్లో మద్యం దొరకడం వల్ల చిన్న పెద్ద అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. ఉదయం లేచిన మొదలు రాత్రి పడుకునే దాకా ఏ సమయంలో అయినా మద్యం దొరకడం తో చాలా మంది యువత మద్యానికి బానిసలు అవుతున్నారు. ముఖ్యంగా యువతనీ ఆకట్టుకునే విధంగా వారు ఎక్కడ పార్టీ చేసుకుంటే అక్కడికి మందు సరఫరా చేస్తూ యువతను ఆకట్టుకుంటూ దందా నిర్వహిస్తున్నాడు. ఫోన్ పే, గూగుల్ పే లాంటి ఆన్లైన్ ఆప్ ల సహాయం తో పేమెంట్ చేసి లొకేషన్ షేర్ చేస్తే డైరెక్ట్ గా మద్యం సప్లై చేయడంతో పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. బెల్ట్ షాప్ వలన వైన్ షాపు వలన తన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు కళ్ళు తెరిచి పిల్లల భవిష్యత్తు కాపాడాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు. బెల్టుషాపులను అనుబంధంగా ఏర్పాటు చేసుకున్న వైన్ షాప్లను సీజ్ చేయాలని మైనర్ కుటుంబాలు అధికారులను కోరుతున్నాయి. అంతేకాకుండా బెల్టుషాపులదందాకు అవకాశం ఇస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ప్రధానంగా వినిపిస్తుంది.

### పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు..

ముఖ్యంగా ఎన్నికలవేళ గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షించేందుకు గ్రామాల్లో బెల్ట్ షాపులను అరికట్టాల్సిన పోలీస్ శాఖ చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో ఈ దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. మండలంలో దాదాపుగా 2000 పైగా బెల్ట్ షాపులు ఉన్నాయి. వైన్ షాపులు సిండికేట్ గా ఏర్పడి తాను ఇష్టాను రీతిలో నిబంధనలు విరుద్ధంగా గ్రామాలలో బెల్ట్ షాపులను



ప్రోత్సహిస్తున్నారు. బెల్ట్ షాపుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. మరింత ఆదాయం పెంచుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వము బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తుందని ఆరోపణలు వస్తున్నాయి. ఈ విషయంలో మహిళల నుండి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో ఇల్లందు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో కోట్ల రూపాయలలో అమ్మకాలు జరుగుతున్నాయి. వైన్స్ యజమానులు ఎక్సైజ్ అధికారుల అండదండలతో మండలంలోని అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. పైకి మాత్రం పేరుకు కిరాణా షాప్ నడుస్తున్న లోపల మద్యం అమ్మకాలు కొనసాగిస్తున్నారు మరోపక్క గ్రామాలలో ఉన్న బెల్టు షాపులపై దాడులు చేయవద్దని అందుకు ప్రతిగా ప్రతి నెల ఎక్సైజ్ సిబ్బందికి మరియు పోలీస్ శాఖకు డబ్బులు ఇస్తున్నట్లు సమాచారం. పేరుకు మాత్రం ఎక్సైజ్ సిబ్బంది అడపాదడపా తూతూ మంత్రంగా దాడులు జరిపి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో రోజురోజుకు గ్రామాల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా సాగుతుండడంతో సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు పోలీస్ శాఖ సిబ్బంది సంయుక్త ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ లను అరికట్టి గ్రామాలు శాంతియుతంగా ఉండేటట్లు చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి....

15 స్థానాలు గెలిచి రాహుల్ గాంధీని బలాన్నివ్వాలి...

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు.

మానుకోట ప్రాంతంలో నా హయాంలోనే అభివృద్ధి: బలరాం నాయక్.

డోర్నకల్ నుంచి 70వేల మెజార్టీ తేవాలి: ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్.



మరిపెడ **(గౌతమ్ న్యూస్ ):** కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా పాలన సాధ్యమని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని వ్యవసాయశాఖ



మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. కాంగ్రెస్ మాటిస్తే ఎట్టి పరిస్థితుల్లో చేసి తీరుతుందని, అందులో భాగంగానే రాష్ఠం అప్పుల ఊబిలో ఉన్నా ఐదు గ్యారంటీలు నెరవేర్చామన్నారు. ఆగస్టు 15లోపు రూ.2లక్షల రుణ మాఫీ చేసి తీరుతామని, రైతులకు ఇటీవలే పూర్తి రైతు బంధు కూడా విడుదల చేశామన్నారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా.రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ రోడ్ షో కార్యక్రమానికి మంత్రి ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తో కలిసి హాజరైయ్యారు. తొలుత ఎమ్మెల్యే ఆధ్వర్యంలో బలరాం నాయక్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి కార్గిల్ సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్ లో మంత్రి తుమ్మల మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలంటే తప్పనిసరిగా తెలంగాణలో 15స్థానాలు గెలవాలని, మానుకోట నుంచి బలరాముడిని బంపర్ మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ గెలుపుతోనే విభజన చట్టంలో పొందుపర్చిన ఫలాలు రాష్టానికి దక్కుతాయన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు తెలంగాణకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీని, బయ్యారం ఉక్క కర్మాగారాన్ని నిర్వర్యం చేశాయని మండిపడ్డారు. డోర్నకల్ వెనుక బడిన నియోజకవర్గమని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకుందామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట తప్పే వారు కాదని ఈ నెల తొమ్మిదో తేదీన వేస్తామన్న రైతుబంధు రెండు రోజుల ముందుగానే వేసి రైతుల పట్ల ఆయన పట్ల ఉన్న చిత్తశుద్ధి చాటుకున్నారు. బలరాం నాయక్ బోల శంకరుడని గడచిన పదేళ్లలో ఎందరు పార్టీనీ వీడినా ఆయన మాత్రం మానుకోట ప్రాంతంలో కాంగ్రెస్ ను అట్టిపెట్టుకని తన వద్దకు వచ్చిన ప్రతి నాయకుడికి ఏదో సాయం చేసిన నేత అన్నారు. రాష్ట్రంలో 15 స్థానాలు కాంగ్రెస్ గెలిస్తే సీఎం రేవంత్ రెడ్డి మరో బాహుబలి అవుతారన్నారు. అందు కోసం అంతా కలిసి సమిష్టిగా బలరాం నాయక్ గెలుపు కోసం పని చేయాలన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ తెచ్చి ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ బలాన్ని చూపించాలని పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో చాలా పెద్ద నాయకుడిని ఓడించిన సత్తా మీ నాయకుడికి ఉందని, అదే ఊపులో ఎంపీ ఎన్నికల్లో మెజార్టీ తీసుకువస్తే ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ కు రాష్ట్ర స్థాయిలో అండగా నిలుస్తానన్నారు. ఎంపీ గా బలరాం నాయక్ ను గెలిపిస్తే దేశంలో ఏర్పాటైయ్యే కాంగ్రెస్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా తిరిగి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా ఇప్పుడు జరిగే ఎన్నికలు ఎంపీ ఎన్నికలే కాదు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నహాకం, ప్రతి గ్రామంలో కష్టపడిన నాయకులు కార్యకర్తలకు భవిష్యత్ ఉంటుందన్నారు. అధిక శాతం గ్రామాల నుంచి ఎకగ్రీవాలు అయ్యే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

### ఎంపీగా ఈ ప్రాంతానికి ఎంతో పని చేశా: బలరాం నాయక్

గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఈ ప్రాంతం ఎంతగానో అభివృద్ధి చెందిందని, తన హయాంలోనే జాతీయ రహదారులు మంజూరు చేయించి గిరిజన ప్రాంతాలకు రవాణా వ్యవస్థను మెరుగు పర్చానని మానుకోట ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ అన్నారు. వెనుకబడిన గిరిజన, లంబాడ, గోండు, ఆదివాసీల కోసం ఏకలవ్య పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, వెల్ఫేర్ పాఠశాలలు, సింగిల్ టీచర్ బడులు ఇలా ఎన్నో మంజూరు చేయించానన్నారు. ఎందరు పార్టీని వీడిన తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ మాటే శిరోధార్యంగా పని చేశానని, మరో మారు గెలిపిస్తే ఈ ప్రాంతానికి మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ఈ నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించాలన్నారు.

### 53వేలకు మించి మేజార్టీ రావాలి: ఎమ్మెల్యే రాంచంద్రునాయక్

నియోజకవర్గంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, ప్రతి ఒక్క కార్యకర్త రాబోయే మూడు రోజులు కష్టపడాలని నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల మెజార్టీ కంటే ఎక్కువ రావాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ అన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో గత పాలకుల తీరుతో నేడు తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందన్నారు. పదేళ్లలో ఏఒక్క పథకాన్ని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయని కేసీఆర్ నేడు సీఎం రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేయటం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఏర్పాటై ఐదు నెలలే అయినా ప్రజల కోసం అనునిత్యం ఆలోచిస్తూ ఎప్పటికప్పుడు పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పని గట్టుకుని కేసీఆర్ కుటుంబం విషం చిమ్ముతుందన్నారు. 2018ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ హామీని ఐదేళ్లపాటు అధికారంలో ఉండి అమలు చేయని కేసీఆర్ నేడు ఐదు నెలల్లో రూ.2లక్షలు రుణమాఫీ చేయలేదని ప్రశ్నించటం హాస్యాస్పదంగా ఉందన్నారు. అశాస్త్రీయంగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి మూడేళ్లకే మేడిగడ్డ పిల్లర్లు కుంగేలా నాణ్యతా లోపంతో నిర్మించిన తప్పు బీఆర్ఎస్ ప్రభుత్వానిది కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో కృష్ణా జలాలు, గోదారి జలాలు కిందకి వదిలి రైతులకు సాగు, తాగు నీరు లేకుండా చేసిన పాపం కేసీఆర్ దే అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలు తూచ తప్పకుండా పూర్తి చేస్తుందన్నారు. అందుకు గాను బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, నూకల అభినవ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజొద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి, గంగయ్య, ఐలమల్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు అజ్మీర శ్రీను, మండల నాయకులు కాలం రవీందర్ రెడ్డి, పానుగోతు రాంలాల్, గంధసిరి అంబరీష, గుండాగని వెంకన్న, వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి, ఉపేందర్, మరిపెడ టౌన్ మైనార్టీ యూత్ నాయకులు సయ్యద్.షానవాజ్, తేజావత్ నెహ్రు, తేజావత్ భరత్, వెంకన్న, కుడితి నర్సిరెడ్డి, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యం లో 303వ రోజు అన్నదాన కార్యక్రమం



వరంగల్ (గౌతమ్ న్యూస్ ): యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాకు చెందిన " సంగని సునీత - రమేష్ దంపతుల కుమారుడు సంగని భరద్వాజ్ మొదటి నెల జీతం వచ్చిన శుభ సందర్భంగా సంగని సునీత - రమేష్ దంపతుల సహకారంతో స్వయంకృషి మహిళా సొసైటీ వృద్ధాశ్రమం ములుగు రోడ్డు , హనుమకొండ లో ఉన్న వృద్ధులకు 303వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంగని తరుణ్ , కుమ్మరి సాయి చరణ్ , ఇమ్మడి శివ , మునిగల రాంప్రసాద్ , పులి కిరణ్ కుమార్ , ముద్దు రాజశేఖర్ , యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్ , వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ) , కానిస్టేబుల్ బొట్టు కమలాకర్ , కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి , ఉప్పరపల్లి రాజ్ కుమార్ , సృజన , జ్యోతి , భావన , బిటుకూరి యాకయ్య , పాలకుర్తి విష్ణు , ఎస్.కె ముస్తఫా , లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ ( హైకోర్ట్ అడ్వకేట్ ) , ఊరటి రవికుమార్ , యాద రవి కుమార్ , చెలిమల్ల అశోక్ కుమార్ , తూనం రాము , సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్ , మోడెం రాజశేఖర్ గౌడ్ , నాగవెల్లి కార్తిక్ గార్లు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ ను గెలిపిద్దాం ... భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు కిషన్ నాయక్



ఖానాపురం (గౌతమ్ న్యూస్ ): కాంగ్రెస్ ను గెలిపిద్దాం ...భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం అని ఖానాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు కిషన్ నాయక్ అన్నారు. ఖానాపురం మండలం గొల్లగూడెం తండా,బోటిమిది తండా నాజీ తండా గ్రామల లో చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి పోరిక



బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు కిషన్ నాయక్ అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రమాదం ఉందన్నారు. రిజర్వేషన్లు ఎత్తివేస్తారని బిజెపి, బీఆర్ఎస్ ఒకటేనని బీఆర్ఎస్ కు ఓటేస్తే అది బిజెపికే పోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని చేతికి గుర్తుకు ఓటు వేసి ఇందిరమ్మ వారసుడు రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యస్ టీ సెల్ అధ్యక్షులు భూక్య భాను,నాజీ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునవత్ మోహన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు సొమ్లా,భూక్యా భద్రు,సభావట్ సురేష్,గుగులోతు హచ్యా,భూక్యా అనిల్,యస్ కే ఫరీద్ పాషా,నునవత్ బిచ్య, బానోతు కోటి,గుగులోతు లింబా,గుగులోతు దేశి, గుగులోతు సంతోష్, గుగులోతు హరిలాల్,బోడ దేవులా,బానోతు సదర్ లాల్, బాధవత్ రవి , పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి జిల్లాలో రోడ్డు ప్రమాదం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు మృతి



భూపాలపల్లి (గౌతమ్ న్యూస్ ): భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కీర్తి భాయ్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి గురువారం సాయంత్రం నిమ్మగూడెం వైపు వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కీర్తి బాయి అక్కడికక్కడే మృతిచెందగా ఆమె భర్త జాడి రాజయ్య కు తీవ్ర గాయాలు అయ్యా యి. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కీర్తి భాయ్ కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పాల్గొంటూ విశేష సేవలు అందించేది అంటూ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూ రాలని ఆమె బంధుమిత్రు లు కోరుకుంటున్నారు.

## కడపలో షర్మిలపై జగన్ ఫైర్-పోటీ అసలు కారణమిదే..!



ఏపీలో ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. ముఖ్యంగా రాష్ట్రం దృష్టిని ఆకర్షిస్తున్న కడప లోక్ సభ ఎన్నికలపై సీఎం వైఎస్ జగన్ ఇవాళ మరోసారి స్పందించారు. కడపలో నిర్వహించిన మేమంతా సిద్ధం సభలో పాల్గొన్న సీఎం జగన్....లోక్ సభ బరిలోకి దిగిన సోదరి షర్మిలపై ఆమె పేరెత్తకుండానే విమర్శలు చేశారు. అంతే కాదు ఆమె పోటీ వెనుక ఉన్న కారణాన్ని కూడా జగన్ తేల్చేశారు. మన ఓట్లు చీల్చాలని, చంద్రబాబును గెలిపించాలని కాంగ్రెస్ కుట్ర అని సీఎం వైఎస్ జగన్ కడప సభలో ఆరోపించారు. చంద్రబాబు పగలు బీజేపీతో, రాత్రి కాంగ్రెస్ తో కాపురం చేస్తున్నాడన్నారు. మన దివంగత నేత రాజశేఖర్ రెడ్డి చనిపోయిన ఇన్ని సంవత్సరాల తర్వాత ఇవాళ ఎన్నికల కోసం నాన్న సమాధి దగ్గరకు ఢిల్లీ నుంచి వస్తారట అంటూ రాహుల్ గాంధీపై జగన్ మండిపడ్డారు. రేపు కడపకు రాహుల్ గాంధీ రానున్న నేపథ్యంలో జగన్ ఆయన్ను టార్గెట్ చేశారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే మన కళ్లను మనం పొడుచుకున్నట్లే అని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. చంద్రబాబును గెలిపించేందుకు ఏపీలో కాంగ్రెస్ రంగప్రవేశం చేసిందన్నారు. కాంగ్రెస్ కి ఓటు వేస్తే మన ఓట్లను చీల్చి ఎన్డీయేను గెలిపించడం కాదా అని అడిగారు. చంద్రబాబు పగలు బీజేపీతో రాత్రి కాంగ్రెస్ తో కాపురం చేస్తారంటూ జగన్ విమర్శలు గుప్పించారు. రాజకీయాలు ఎంతగానో దిగజారిపోయాయన్నారు.

## అవినీతి బాధితులకు ఇప్పటికే రూ. 17,000 కోట్లు తిరిగి ఇచ్చాం



అవినీతిలో దోచుకున్న సొమ్మును ప్రజలకు ఎలా తిరిగి ఇవ్వాలనే దానిపై న్యాయ సలహా తీసుకుంటున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. స్వాధీనం చేసుకున్న డబ్బులో మరో రూ. 1.25 లక్షల కోట్లను బాధితులకు తిరిగి ఇవ్వవచ్చని ప్రధాని తెలియజేశారు. 'కేరళలో పెద్ద కోఆపరేటివ్ బ్యాంక్ స్కామ్ జరుగుతోంది. వీటిని కమ్యూనిస్టులు నియంత్రిస్తున్నారు. ఆ డబ్బు మధ్యతరగతి, పేదలకు చెందినది. ఇందులో ప్రమేయం ఉన్న రాజకీయ నాయకుల ఆస్తులను అటాచ్ చేశాను. దీనిపై న్యాయ సలహా తీసుకుంటున్నాను కానీ చాలా మందిలో అవినీతి బాధితులకు మేము ఇప్పటికే 17,000 కోట్ల రూపాయలను ఎవరు చెల్లించారో మాకు తెలుసు, 'అని ప్రధాని అన్నారు.మా ఏజెన్సీలు మరో రూ. 1.25 లక్షల కోట్లను కూడా స్వాధీనం చేసుకున్నాయి, టీవీలలో కుప్పలు మరియు కుప్పలుగా నగదు స్వాధీనం చేసుకోవడం మేము చూస్తున్నాము, ఈ డబ్బు పేద మరియు మధ్యతరగతి సమాజానికి చెందినది అని ఆయన అన్నారు.

# అయోమయంలో భూహక్కులు!




భూ రికార్డుల ఆధునీకరణ సాకుతో నీతిఆయోగ్ సూచించిన రీతిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైట్లింగ్ చట్టం భూ యజమానులకున్న హక్కులను అయోమయంలో పడేసింది. భూ హక్కు విషయమై సివిల్ కోర్టుల్లో కేసు సైతం వేయడానికి వీలులేదని చట్టం పేర్కొనడంతో రెవెన్యూ మాయాజాలంతో తమ భూములు ఏమైపోతాయోనన్న గందరగోళం రైతాంగంలో ఏర్పడింది. దాంతో ఈ సార్వత్రిక ఎన్నికల్లో ఇది ఒక ప్రచారాంశంగా మారింది. టిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన 'ధరణి' పోర్టల్‌పై ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో తీవ్ర వివాదం నడిచిన సంగతి గుర్తు చేసుకుంటే భూ హక్కులకు భూ యజమానులు ఎంత ప్రాధాన్యతనిస్తారో బోధపడుతుంది. అయితే, తెలంగాణలో ధరణి తెచ్చింది టిఆర్ఎస్ కాగా కాంగ్రెస్‌కు దానితో సంబంధం లేదు కాబట్టి ప్రతిపక్షం గట్టిగా ఎదుర్కోగలిగింది. అదే ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే ఆ చట్టం చేసింది వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వమే అయినా మూల చట్టం రూపొందించింది కేంద్ర బిజెపి సర్కారు. ప్రధాని మోడీ ఏరికోరి ఏర్పాటు చేసిన నీతి ఆయోగ్ నమూనా చట్టాన్ని అన్ని రాష్ట్రాలకు పంపించి ఆమోదించాలని ఆదేశించగా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం మారుమాటాడకుండా అసెంబ్లీలో వెంటనే ఆమోదించేసింది. అదే బిజెపితో ఇక్కడి ప్రతిపక్ష టిడిపి, జనసేన కూటమి కట్టాయి. కాబట్టి ప్రమాదకరమైన ల్యాండ్ టైట్లింగ్ చట్టానికి బిజెపి, వైసిపి, టిడిపి, జనసేనలదే బాధ్యత అవుతుంది. రైతాంగంలో తీవ్ర భయాందోళనలు కలిగిస్తున్న ఈ చట్టంపై వామపక్షాలు తొలినుండీ అభ్యంతరపెడుతూనే ఉన్నాయి. ప్రజా సంఘాలు పలు ఆందోళనలు చేసినా రాష్ట్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోయింది. వివాదాస్పద చట్టం విషయంలో కాంగ్రెస్ పాత్ర కనిపించదు. కనుక ఇండియా వేదికగా ఏర్పడిన పార్టీలకే ఆ చట్టాన్ని విమర్శించే లేదా ఎదిరించే దమ్ముంటుంది. అంతేతప్ప ఇటు వైఎస్ఆర్‌సిపి, అటు ఎన్‌డిఎ కూటమి పార్టీలూ నేరం చేసినవే! ఈ చట్టంతో భూములపై సొంత హక్కులు ప్రశ్నార్థకం అవుతాయని, తాత ముత్తాతల రికార్డులు చూపించి నిరూపించుకోకపోతే భూములపై హక్కులను పెండింగ్‌లో పెడతారని రైతులు ఆందోళనగా ఉన్నారు. దాంతో ఇక ల్యాండ్ టైట్లింగ్ యాక్టుతో భూములు లాగేసుకుంటారని తెలుగుదేశం,జనసేన నాయకులు కూడా ప్రచారం చేస్తున్నారు. అయితే, ఆ చట్టాన్ని తీసుకొచ్చిన బిజెపితో కలిసి ఎందుకు కూటమి కట్టారో మాత్రం వారు ప్రజలకు చెప్పకపోవడం నయవంచనే కదా! నయా ఉదారవాద ఆర్థిక విధానాల అమలుతో భూమిని ఒక ఉత్పత్తి వనరు, జీవనాధారం అన్నది కాకుండా కొని అమ్మే ఒక సరుకుగా మార్చే ప్రయత్నం తీవ్రతరమైంది. భూ రికార్డుల ఆధునీకరణ, కంప్యూటరీకరణ పేరుతో కేంద్రం రాష్ట్రాలపై రకరకాల ఒతిళ్లు తీసుకొచ్చింది. దానికితోడు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కోసం ప్రపంచంలో ఎక్కడున్నవారైనా ఇక్కడి భూమి గురించిన సకల సమాచారం తెలుసుకోవడమే కాకుండా దాన్ని కొనుకోవడానికి చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ అవకాశం కూడా కల్పించాలన్నది ముందుకొచ్చింది. చంద్రబాబు హయాంలో వచ్చిన 'మీభూమి' పోర్టల్ ఆ క్రమం లోనిదే! దాన్ని ఆయన ఎంతగానో ప్రస్తుతించుకునేవారు. ఆ తరువాత వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి సర్కారు ఈ టైట్లింగ్ చట్టాన్ని చేసింది. సివిల్ కోర్టుల పరిధి నుండి తొలగించడం, ఇతరత్రా పారదర్శకత కొరవడడంతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. అటువంటి స్థితిలో ప్రజాస్వామిక పాలనలో అన్ని విషయాలనూ గ్రామసభలో వివరించి, సందేహాలను నివృత్తి చేశాక రికార్డుల్లో నమోదు చేయడం, వివరాలన్నిటినీ గ్రామ సచివాలయాల్లో, బహిరంగ ప్రదేశాల్లో ప్రదర్శించడంతోపాటు దిద్దుబాటు ప్రక్రియ కూడా స్థానికంగా అందుబాటులో ఉండేలా చేయడం జరగాలి. కానీ వివిధ పాలనాపరమైన అంశాల్లో నిరంకుశ పోకడలు పోతున్న వైసిపి ప్రభుత్వం భూ హక్కుల విషయంలోనూ ఏకపక్షంగానే వ్యవహరించింది. పైపెచ్చు సర్వే రాళ్లపైన, పట్టాదారు పాస్‌బుక్‌పైన సిఎం ఫొటో ప్రచురించడం మరిన్ని సందేహాలకు కారణమైనాయి. భూ యజమానుల్లో తీవ్ర గందరగోళానికి కారణమైన వివాదాస్పద ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని ఇప్పటికైనా నిలుపుదల చేయాలి. అందుకోసం ఆ నాలుగు పార్టీలపై మరింతగా ప్రజల ఒత్తిడి పెరగాలి.

# గళమెత్తిన విద్యార్థిలోకం




యుద్ధోన్మాదంతో పాలస్తీనా ప్రజలను బలిగొంటున్న ఇజ్రాయిల్ పాలకుల అమానుషత్వాన్ని, నిరంకుశత్వాన్ని నిరసిస్తూ, అమెరికా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థిలోకం పెద్దపెట్టున గళం వినిపిస్తోంది. తక్షణమే ఈ దారుణ మారణ హొమానికి స్వస్తి పలకాలని డిమాండు చేస్తోంది. కళ్లెదుటే జరుగుతున్న ఘోరకలిని అడ్డుకోకుండా, ఆ అకృత్యాన్ని అడ్డదారుల్లో ఎగదోస్తున్న అమెరికా పాలకులకు ఈ పరిణామం మింగుడుపడటం లేదు. నిరసన గళాలను ఎలాగైనా అదిమేయాలని దుందుడుకు చర్యలకు దిగుతోంది. ఒకపక్క భావ ప్రకటనాస్వేచ్ఛకు భంగం కలిగించబోమని చెబుతూనే, యూనివర్సిటీల్లో అడుగడుగునా పోలీసు బలగాలను మోహరించింది. గొంతెత్తిన విద్యార్థులను అప్రజాస్వామికంగా అరెస్టు చేయించింది. క్రమశిక్షణ చర్యల పేరిట వేధింపుల పర్వానికి తెర తీసింది. భయపెట్టాలనుకోవటం ద్వారా కాదుబీ భరోసా ఇవ్వటం ద్వారా మాత్రమే ఆగ్రహావేశాలు చల్లారతాయన్న ప్రజాస్వామిక సూత్రాన్ని విస్మరించింది. విశ్వ విద్యాలయాలంటే వేయి ఆలోచనలు సంఘర్షించి, నూరు భావాలు వికసించే విజ్ఞాన ప్రాకారాలు. సర్వ మానవాళి సుఖసంతోషాలతో వర్ధిల్లటానికి కొత్త ఆలోచనలూ, ఆచరణలూ మోసులెత్తాల్సిన అక్షర క్షేత్రాలు. అలాంటి చోట, స్వేచ్ఛాస్వాతంత్ర్యాలకు తమదే గొప్ప దేశమని బాజాలు భజాయించే చోట నిరసన గళాలపై అమెరికా అధికార గణం విరుచుకుపడుతున్న తీరు దాని ద్వంద్వ ప్రమాణాలకు, దౌర్జన్య కాండకూ అద్దం పడుతోంది. అసలు అమెరికా అన్ని యూనివర్సిటీల్లో విద్యార్థులు ఇంతగా హొరెత్తటానికి కారణం ఏమిటి? దాదాపు ఏడు నెలల నుంచి ఇజ్రాయిల్ బలగాలు విచక్షణారహితంగా పాలస్తీనా ప్రజల మీద పాశవికంగా యుద్ధకాండ సాగిస్తున్నా - అమెరికా అడ్డుకునే ప్రయత్నం చేయటం లేదు. నెతన్యాహు రక్తదాహానికి ఇప్పటికే 35 వేల మంది బలయ్యారు. అందులో 14 వేల మంది పిల్లలే! హాస్పటళ్ల మీద, శరణార్థి శిబిరాలపైనా, ఆకలితో నకనకలాడుతున్న నిరాశ్రయుల పైనా, పాఠశాలల పైనా బాంబులతో, కాల్పులతో ఇజ్రాయిల్ మూకలు విరుచుకుపడుతున్నా అమెరికా 'అయ్యో .. పాపం!' అనటం లేదు. అంతర్జాతీయ సమాజం తీవ్రంగా విమర్శిస్తున్నా, ఈ పైశాచికాన్ని ఆపాలని సూచిస్తున్నా ఇజ్రాయిల్ లెక్క పెట్టటం లేదు. పాలస్తీనా భూభాగాన్ని దౌర్జన్యపూరితంగా ఆక్రమించటమే కాక, ఓ పక్కకు జరిగిపోయి తల దాచుకుంటున్న ఆ దేశ ప్రజలపై నిరంతరం దాడులు చేస్తూనే ఉంది. ఈ దురాక్రమణదారుకు అమెరికా అన్ని వేళలా ఆయుధ, ఆర్థిక, దౌత్యపరమైన సహాయ సహకారాలు అందిస్తూనే ఉంది. ఈ ధూర్త ధోరణిపై ఐక్యరాజ్య సమితితో సహా ప్రపంచ దేశాలు అభ్యంతరం చెబుతున్నా దాని వైఖరిలో ఎలాంటి మార్పు లేదు. అమెరికా దన్ను చూసుకొని, ఇజ్రాయిల్ యుద్ధాన్ని అంతకంతకూ విస్తరిస్తోంది. వర్తమాన కాలంలో ఈ భూగోళం మీద ఇంతటి యుద్ధోన్మాదం చెలరేగుతున్నప్పుడు విశ్వవిద్యాలయాలు, విద్యార్థులూ స్పందించటం సహజ పరిణామం. దానిని కూడా బైడన్ - నెతన్యాహు జోడీ వక్రరీతిన వ్యాఖ్యానించే దుస్సాహసం చేసింది. విద్యార్థుల యుద్ధ వ్యతిరేక గళాన్ని యూదు వ్యతిరేక చర్యగా అభివర్ణించింది. నిరసనల ఉద్దేశాన్ని పాఠంగా తీసుకొని, యుద్ధకావరాన్ని వదులుకోవాల్సింది పోయి, విద్యార్థులను మరింత రెచ్చగొట్టే ఉన్మాద ప్రేలాపనలకు బరి తెగించింది. అరెస్టులు, కేసులు, బహిష్కరణలు, పోలీసు మోహరింపులు, అశ్విక దళాల ఉసిగొలుపు చర్యలతో యూనివర్సిటీల్లో ఉద్రిక్త వాతావరణాన్ని సృష్టించింది. జరుగుతున్న పరిణామాలన్నిటినీ ప్రపంచం కళ్లారా చూస్తోంది. అమెరికా ఇకనైనా కళ్లు తెరచి, యుద్ధోన్మాద నెతన్యాహుకి కళ్లెం వేయాలి. నిరంకుశ, నిరంతర మారణహొమానికి స్వస్తి చెప్పించాలి. ఆక్రమిత పాలస్తీనా భూభాగాల నుంచి తక్షణమే వైదొలగి, అక్కడి ప్రజలకు కలిగించిన నష్టానికి పరిహారం చెల్లించాలి. ఇజ్రాయిల్ బేషరతుగా అలా వ్యవహరించేలా దానికి దాపుగా నిలిచిన అమెరికాయే అన్ని చర్యలూ చేపట్టాలి. అలాకాక విద్యార్థుల నిరసనలపై అణచివేత చర్యలను కొనసాగిస్తే- అది దాని పక్షపాతాన్ని, ప్రజాస్వామ్య వ్యతిరేక ధోరణినీ ప్రదర్శించడమే అవుతుంది. బంతిని బలంగా నేలకేసి కొడితే, అది అంతే బలంగా పైకి లేస్తుంది. ఇది మరవకూడని ప్రకృతి సూత్రం!

# పత్రికా స్వేచ్ఛలో మనం



మానవ హక్కులలో భాగంగా పత్రికా స్వేచ్ఛను చూడాలని ఐక్యరాజ్యసమితి, యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం మన రాజ్యాంగంలో భావప్రకట నా స్వేచ్ఛ కలిగించారు. పౌరులు, పత్రికలు, మీడియా ప్రభుత్వాల పని తీరును ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశ్నించే హక్కు ఇవ్వబడింది. కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడిపే ప్రధాని, ముఖ్యమంత్రులు విలేకరుల సమావేశంలో మాట్లాడ్డమే దాదాపు దశాబ్ద కాలంగా మానేశారు. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు ప్రజా వ్యతిరేకంగా ఉన్నాయి అని ఏ పత్రికైనా, పౌరుడు అయినా మాట్లాడితే ముఖ్యంగా ప్రశ్నించే గొంతులను నేటి పాలకులు అణగ దొక్కుతున్నారు. నిర్బంధాలు, అక్రమ అరెస్టులు జరుగుతున్నాయి. సరికదా దాదాపు ప్రతీ పార్టీ ఒక ఛానల్, పత్రిక నడుపుతూ పాలక పక్షాలకు కొమ్ము కాస్తున్నాయి. ప్రజా ప్రతినిధులు, అధికారులు నిజాయితీగా పని చేయాలంటే పత్రికలకు, సోషల్ మీడియాకు, ఎలక్ట్రానిక్ మీడియాకు స్వేచ్ఛ ఉండాలి. రాజ్యాంగ పరిమితులకు లోబడి ప్రతీ ఒక్కరికీ భావప్రకటనా స్వేచ్ఛ ఉండాలి. కానీ ఈ దశాబ్ద కాలంగా అనేక మంది జర్నలిస్టులు, పౌర హక్కుల నేతలు నిర్బంధాలకు లోనవటమే కాకుండా కొంతమంది చేసిన దాడుల్లో మరణించారు కూడా. న్యూస్ క్లిక్, బిబిసి వంటివి ప్రభుత్వాగ్రహాన్ని చవిచూస్తున్నాయి. అందుకే కదా అంతర్జాతీయ స్థాయిలో పత్రికా స్వేచ్ఛలో మనం 161 స్థానంలో వున్నాం. అంతే కాకుండా, తరచూ మీడియాపై ఆంక్షలు, షట్ డౌన్‌లు మన దేశంలో అధికంగా ఉంటాయి. 370 ఆర్టికల్ రద్దు సమయంలో, మణిపూర్ అల్లర్ల సందర్భంగా ఎన్ని రోజులు ఆంక్షలు విధించారో మనందరికి విదితమే. ప్రజాస్వామ్య దేశంలో తరచూ భావప్రకటనా స్వేచ్ఛపై దాడులు జరగటం బాధాకరం. ప్రపంచ వ్యాప్తంగా పత్రికా స్వేచ్ఛ దినోత్సవం (మే 3) జరుపుకుంటున్న ఈ సమయంలోనైనా మన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పాలకులు ప్రజాస్వామ్య వ్యవస్థకు నాలుగో స్తంభంగా పరిగణించే పత్రికలు, మీడియా నిష్పక్షపాతంగా పనిచేసే విధంగా ప్రోత్సహించాలి.

## ఇండియా కూటమి నేతలు పాకిస్తాన్‌కి మద్దతుగా మాట్లాడుతున్నారు.. 5 ఉదాహరణలు వివరించిన బీజేపీ..




ఇండియా కూటమి నేతలు పాకిస్తాన్ స్వరాన్ని వినిపిస్తున్నాయని బీజేపీ దుయ్యబట్టింది. అలాంటి ద్రోహుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సోమవారం బీజేపీ కోరింది. ఇండియా కూటమి నేతలు దేశప్రయోజనాలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించింది. ఇటీవల ఇండియా కూటమి పాకిస్తాన్‌కి మద్దతుగా మాట్లాడిన 5 సందర్భాలను బీజేపీ అధికార ప్రతినిధి సుధాన్షు త్రివేది ప్రస్తావించారు. తాజాగా ఈ రోజు జమ్మూ కాశ్మీర్ సీనియర్ నేత ఫరూఖ్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు మరింత వివాదాన్ని పెంచాయి. భారత్ పీఓకేని స్వాధీనం చేసుకుంటుందనే విషయంపై మాట్లాడుతూ "పాకిస్తాన్ గాజులు తొడుక్కుని లేదు, వారి వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి" అని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం మహిళల్ని అవమానించడమే అని త్రివేది అన్నారు. జమ్మూలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సిబ్బందిపై ఉగ్రవాద దాడి ఎన్నికల స్టంట్ అని పంజాబ్ మాజీ సీఎం చరణ్ జీత్ సింగ్ చన్నీ వ్యాఖ్యానించడం, ముంబై దాడుల్లో అజ్మల్ కసబ్ ఐపీసఎస్ అధికారి హేమంత్ కర్కరేని చంపలేదని కాంగ్రెస్ నేత విజయ వాడెట్టివార్ చెప్పడం వంటి అంశాలను త్రివేది ఉహరించారు. భారత ప్రధాని నరేంద్రమోడీని విమర్శిస్తూ, పాకిస్తాన్ మాజీ మంత్రి ఫవాద్ హుస్సేన్ రాహుల్ గాంధీని పొడగటం, పాకిస్తాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయని ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడటాన్ని ఆయన ప్రస్తావిస్తూ.. ఇండియా కూటమి నేతలు పాక్ అనుకూల స్వరాన్ని వినిపిస్తున్నారని అన్నారు. నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూఖ్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు దిగ్భ్రాంతికరమైనవిగా త్రివేది వర్ణించారు. జరుగుతున్న లోక్‌సభ ఎన్నికలను విశ్లేషిస్తూ, మోడీని విమర్శిస్తూ బంగ్లాదేశ్‌లోని ఓ వార్తాపత్రికకు కాంగ్రెస్ నేత శశిథరూరన్ కాలమ్ రాశారని అన్నారు. భారత్‌లో ఎన్నికలు జరుగుతుంటే బంగ్లాదేశ్ ప్రజాభిప్రాయాన్ని పెంచుతున్నారని త్రివేది మండిపడ్డారు. జమ్మూకాశ్మీర్‌ని కాంగ్రెస్ నాయకులు భారత పరిపాలనలో ఉన్న కాశ్మీర్ అని పేర్కొన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముంబై ఉగ్రదాడుల గురించి కాంగ్రెస్ నాయకుడు పాకిస్తాన్‌కి మద్దతుగా వ్యాఖ్యలు చేస్తున్నాడని, మరొకరు అణ్వాయుధాల గురించి మాట్లాడుతుంటే, ఇంకొకరు జవాన్ల బలిదానాలను అనుమానిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో ముస్లింలీగ్ ముద్ర ఉందని మోడీ చెప్పారని, వారు మాట్లాడే ప్రతీ మాటలో పాకిస్తాన్ వైఖరి కనిపిస్తోందని చెప్పారు. దేశంలో అణు నిల్వల్ని తొలగించాలని వామపక్షాలు కోరుకుంటున్నాయని త్రివేది అన్నారు. ఈ నాయకులు ఎవరి చేతిలో ఉన్నారని ప్రశ్నిస్తూ, ద్రోహుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

### కడప జిల్లాలో పుట్టి అదే కడపకు ద్రోహం చేసిన జగన్

## బెంగళూరు నుంచి రావాలంటే ఎలా



బెంగళూరులో నివాసం ఉంటున్న రాయలసీమలోని కడప, అన్నమయ్య జిల్లా ప్రజలను వైసీపీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని, ప్రజల అవసరాలను తీర్చకుండా వారి సమస్యలను గాలికి వదిలేసిన జగన్ ప్రభుత్వం నాటకాలు ఆడిందని కడప లోక్ సభ నియోజక వర్గం టీడీపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి అన్నారు.ఎకడప జిల్లాలో పుట్టిన వైఎస్ జగన్ అదే కడపకు ద్రోహం చేశాడని భూపేష్ రెడ్డి ఆరోపించారు. రాయలసమీకు చెందిన లక్షలాది మంది ప్రజలు ఐటీ హబ్ బెంగళూరులో నివాసం ఉంటున్నారని భూపేష్ రెడ్డి గుర్తు చేశారు. బెంగళూరులో నివాసం ఉంటున్న మదనపల్లె, కడప, పులివెందుల, రాయచోటి, రాజంపేట, కదిరి, పీలేరు, వాల్మీకిపురం, పుంగనూరు, సదుం, సోమల, కలికిరి, వాల్మీకిపురం, తంబళపల్లె తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇప్పటికే బస్సుల్లోనే సంచరిస్తున్నారని టీడీపీ నాయకుడు భూపేష్ రెడ్డి అన్నారు. బెంగళూరు-కడపకు రైల్వే లైన్ ప్రాజెక్టు పూర్తి చెయ్యడమే తన లక్ష్యం అని భూపేష్ రెడ్డి అంటున్నారు. కడప జిల్లాకు జగన్ చేసింది ఏమీ లేదని, ఇదే కడప జిల్లాలో పుట్టిన జగన్ మా జిల్లా ప్రజలకు మేలుకంటే ఎక్కువ ద్రోహం చేశాడని భూపేష్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ ఆయన సొంత నియోజక వర్గం పులివెందులకు అయినా న్యాయం చేశారా ? అని భూపేష్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ కలికిరి పర్యటనకు వచ్చిన సందర్భంలో ఆయనతో తాను మాట్లాడానని, బెంగళూరు- కడప రైల్వే ప్రాజెక్టు గురించి మాట్లాడానని, తొలి ప్రధాన్యత ఇదే రైల్వే ప్రాజెక్టుకు ఇస్తామని మోదీ తనకు చెప్పారని భూపేష్ రెడ్డి అన్నారు. తాను ఎంపీగా విజయం సాధించిన వెంటనే బెంగళూరు- కడప రైల్వే ప్రాజెక్టుకు అనుమతి తీసుకుంటానని, తరవాత కడప స్టీల్ ప్లాంట్ పనులు పూర్తి చేసి యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని, కడప జిల్లాలో రౌడీయిజాన్ని అంతం చేస్తామని కడప లోక్ సభ నియోజక వర్గం టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి అన్నారు. ఓ ప్రైవేట్ టీవీ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడిన టీడీపీ నాయకుడు భూపేష్ రెడ్డి కడప జిల్లాలోకు చెందిన సీఎం వైఎస్ జగన్ మా జిల్లాకు చేసిన మేలు ఏమీలేదని ఆరోపించారు. కనీసం కడప-బెంగళూరు రైల్వే ప్రాజెక్టు మంజూరు చేయించుకోలేని జగన్ సీఎంగా పని చేసి ఏం ఉపయోగం అని భూపేష్ రెడ్డి వైసీపీ నాయకులను ప్రశ్నించారు. బెంగూరు-కడప రైల్వే ప్రాజెక్టు మాకు అవసర లేదని సీఎం జగన్ స్వయంగా కేంద్ర ప్రభుత్వానికి చెప్పారని భూపేష్ రెడ్డి ఆరోపించారు ని

### ఈసారి ఎన్నికల్లో గేమ్ ఛేంజర్ ఇదే !

## అన్ని పార్టీలదీ అదే మాట..!



ఏపీలో ఎన్నికల పోలింగ్ కు మరో రెండు రోజులు మాత్రమే మిగిలుంది. రేపు సాయంత్రంతో ప్రచార పర్వం కూడా ముగియనుంది. ఈ తరుణంలో వచ్చే ఎన్నికల్ల ఓటరు నాడి ఎటుందని తెలుసుకునేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, సర్వేలు తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే ఒక్క విషయంలో మాత్రం ప్రస్తుతం రాజకీయపార్టీలన్నీ ఏకతాటిపైకి వచ్చినట్లు కనిపిస్తున్నాయి. అయితే అది మ్యానిఫెస్టోనో, సంక్షేమమూ, అభివృద్ధో మాత్రం కాదు. రాష్ట్రంలో ఈసారి ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకున్న క్రమంలో అనూహ్యంగా ల్యాండ్ టైట్లింగ్ చట్టం తెరపైకి వచ్చింది. రాష్ట్రంలో భూములపై హక్కుల విషయంలో సందిగ్ధతకు తెరదించేందుకు ఇది పనికొస్తుందని ప్రభుత్వం దీన్ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం కూడా పొందింది.అయితే అప్పట్లో వైసీపీ కానీ, ఇతర పార్టీలు కానీ దీన్ని సీరియస్ గా తీసుకోలేదు. కానీ విపక్షాలు రెండు వారాల క్రితం ఇందులో లా పాయింట్లను ఒక్కొక్కటిగా బయటికి తీయడం మొదలుపెట్టాయి. దీంతో వైసీపీ సహజంగానే ఆత్మరక్షణలో పడింది. ముఖ్యంగా మీ భూముల ఆస్తి పత్రాలు ప్రభుత్వం వద్దే ఉంచుకని మీరు జిరాక్స్ కాపీలు ఇస్తారని, వాటిపైనా జగన్ ఫొటోయే ఉంటుందంటూ జనంలోకి విపక్షాలు తీసుకెళ్లిన ప్రచారం వారిలో ఆలోచన రేకెత్తించింది. అయితే ప్రభుత్వం డ్యామేజీ గ్రహించి స్పందించింది. ఈ చట్టం కేంద్రంలో బీజేపీయే తెచ్చిందని తొలుత చెప్పినా ఆ తర్వాత మాత్రం దీంతో మీ భూములు భద్రంగా ఉంటాయని జనానికి వివరించి చెప్పడం మొదలుపెట్టింది. ఈ వివరణతో జనం సంతృప్తి చెందారని వైసీపీ చెబుతోంది. అయితే ఈసారి ఎన్నికల్లో మాత్రం భూహక్కు చట్టం ప్రభావం మాత్రం తీవ్రంగా ఉంటుందనే అంశాన్ని మాత్రం అధికార, విపక్షాలు అంగీకరిస్తున్నాయి. ముఖ్యంగా జనంలోకి విపక్షాలు దీన్ని తీసుకెళ్లిన తీరు వైసీపీకి పట్టున్న గ్రామీణ ప్రాంతాలల్లోని ప్రజల్లో ఆందోళన నింపినట్లు తెలుస్తోంది. అర్బన్ ప్రాంతాల్లో ప్రజలు మాత్రం దీంతో లాభనష్టాలను తెలుసుకుంటున్నారని, అంతిమంగా వారు ఏ నిర్ణయానికి వస్తే అటువైపే ఎన్నికలు మొగ్గవచ్చనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఇప్పటికే ఈ వివాదాస్పద చట్టానికి అనుకూలంగా, వ్యతిరేకంగా ఆయా పార్టీలు ప్రచారం నిర్వహిస్తున్నాయి.

### కేజ్రీవాల్ బెయిల్ సందర్భంగా సుప్రీంకోర్టు ఏం చెప్పిందంటే..!




ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు 50 రోజుల తర్వాత భారీ ఊరట లభించింది. శుక్రవారం ఆయనకు దేశ సర్వోన్నత న్యాయస్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం కీలక తీర్పు వెలువరించారు. పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికల ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉందని.. న్యాయస్థానానికి కేజ్రీవాల్ విన్నవించుకున్నారు. మొత్తానికి కేజ్రీవాల్ అభ్యర్థనను మన్నించిన ధర్మాసనం.. జూన్ 1 వరకు బెయిల్ మంజూరు చేసింది. ఇదిలా ఉంటే ఢిల్లీలో ఆరు దశలో పోలింగ్ జరగనుంది. అనగా మే 25న ఓటింగ్ జరగనుంది. జైలు నుంచి విడుదల కాగానే ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొనవచ్చని ఆప్ నేతలు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే ఆప్ శ్రేణులు సంబరాల్లో మునిగి తేలుతున్నారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం రెండు సార్లు ఈడీ కస్టడీకి అనుమతించింది. అటు తర్వాత జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో ఏప్రిల్ 1న తీహార్ జైలుకు తరలించారు. తాజాగా ఎన్నికల ప్రచారం కోసం సుప్రీంకోర్టు జూన్ 1 వరకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దాదాపు 22 రోజులు కేజ్రీవాల్‌కు బెయిల్ లభించింది. జూన్ 2న లొంగిపోవాలని కోర్టు తెలిపింది. కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు సందర్భంగా కోర్టు పలు కీలక వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తా మాట్లాడుతూ.. కేజ్రీవాల్ ఒక జాతీయ పార్టీకి నాయకుడని తెలిపారు. సమాజానికి ఎటువంటి ముప్పు కలిగించలేదని కోర్టు వ్యాఖ్యానించింది. అయినా కూడా ఇంకా దోషిగా నిర్ధారించబడలేదని అభిప్రాయపడ్డింది. ఎటువంటి నేర చరిత్రలు లేవు కాబట్టి.. సమాజానికి ముప్పులేదని పేర్కొంది. కేవలం లోక్‌సభ ఎన్నికల ప్రచారం కోసమే బెయిల్ ఇస్తున్నట్లు తెలిపింది. అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన వద్దని సూచించింది. ఈ కేసుకు సంబంధించి గత నెలలో బెయిల్ పొందిన ఆప్ నాయకుడు సంజయ్ సింగ్‌కు విధించిన బెయిల్ షరతులు వర్తిస్తాయని స్పష్టం చేసింది. దేశ వ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ జరుగుతోంది. ఇప్పటికే మూడు విడతల్లో ఏప్రిల్ 19, 26, మే 7న పోలింగ్ ముగిసింది. నాల్గో విడత మే 13న జరగనుంది. అనంతరం మే 20, 25, జూన్ 1న జరగనుంది. ఢిల్లీలో మాత్రం మే 25న ఓటింగ్ జరగనుంది. ఎన్నికల ఫలితాలు మాత్రం జూన్ 4న విడుదల కానున్నాయి.

### 'ఇండియా అవుట్' అన్న ఆ ప్రభుత్వమే భారత్‌కు విదేశాంగ మంత్రిని

## ఎందుకు పంపింది, తెర వెనక ఏం జరుగుతోంది

ప్రప్రధాని నరేంద్ర మోదీతో మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ మయిజ్జు ఇండియా, మాల్దీవుల మధ్య సంబంధాలు ఉద్రిక్తంగా మారిన వేళ మాల్దీవుల విదేశాంగ మంత్రి న్యూఢిల్లీ పర్యటనకు వచ్చారు. మాల్దీవులలోని భారత దళాల ఉపసంహరణకు మరో రోజు మాత్రమే గడువు ఉన్న నేపథ్యంలో ఆ దేశ మంత్రి మౌసా జమీర్ భారత్‌కు రావడం, ఇరుదేశాల సంబంధాలలో కొత్త మలుపుగా చూస్తున్నారు. మౌసా జమీర్ ఇండియాకు రావడానికి ముందు మాల్దీవుల పర్యాటక శాఖామంత్రి భారతీయులు మాల్దీవులలో పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. ఇండియా, మాల్దీవుల సంబంధాలు చారిత్రాత్మకమైనవని ఆయన చెప్పారు. గతంలో ఇండియా తమ దేశానికి సాయమందించిందని, మరోసారి ఇరుదేశాలు పరస్పరం కలిసి పనిచేయాలనుకుంటున్నాయని చెప్పారు. ఇటీవల ప్రధాని మోదీ లక్షద్వీప్‌ను సందర్శించినప్పుడు మాల్దీవుల మంత్రి మరియం షియునా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీంతో భారత్‌లో 'బాయ్‌కాట్ మాల్దీవ్స్' అనే ప్రచారం సోషల్ మీడియాలో ముమ్మరంగా సాగడంతో మాల్దీవులను సందర్శించే భారతీయుల సంఖ్య భారీగా పడిపోయింది. మాల్దీవులను సందర్శించే విదేశీయులలో రష్యా తరువాతి స్థానంలో భారతీయులు ఉండేవారు. కానీ ఈ వివాదం తరువాత భారతీయ పర్యాటకుల సంఖ్య ఐదవ స్థానానికి పడిపోయింది. మాల్దీవుల జీడీపీలో పర్యాటకం వాట 30 శాతం. మాల్దీవుల విదేశీ మారకంలో 60 శాతం పర్యాటక పరిశ్రమ నుంచే లభిస్తుంది.




### ఈ పర్యటనను ఎలా చూడాలి?



ప్రస్తుతం మాల్దీవుల విదేశాంగ మంత్రి భారత పర్యటనతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపడుతున్నట్టుగా భావించాలా? లేక నష్టనివారణకు మాల్దీవులు తీసుకున్న తక్షణ వ్యూహంగా చూడాలా, లేదంటే భారతదేశంతో సంబంధాలను దీర్ఘకాల వ్యూహంతో మెరుగుపరుచుకోవడంగా చూడాలా జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో సెంటర్ ఫర్ చైనీస్ స్టడీస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అర్వింద్ యెల్లేరి మాట్లాడుతూ ఇప్పుడు మాల్దీవులు ఏం చేస్తోందనేది చూడకుండా, కొంతకాలం నుంచి మాల్దీవుల వ్యవహారశైలి ఇండియాతో ఎలా ఉందనేది చూడాలని చెప్పారు. "అధ్యక్షుడు మెహమ్మద్ ముయిజ్జు పార్టీ భారత్ వ్యతిరేకి. ఆ పార్టీ అదికారంలోకి రాగానే, మాల్దీవులు చైనాతో తన సంబంధాలు మరింత పటిష్ఠం చేసుకుంది. పైగా, హిందూ మహాసముద్రం, ఇండోపసిఫిక్ ప్రాంతంలో తామొక ముఖ్యమైన శక్తి అని పదే పదే చెప్పింది" "మాల్దీవులు తాను హిందు మహాసముద్రం, ఇండో పసిఫిక్ ప్రాంతంలో కీలకమనిభావిస్తే , ఆ దేశం వ్యూహాత్మక పరిపక్వతను చూపించి ఉండాలి. కానీ తన ప్రవర్తన కారణంగా ఇండియాతో ఘర్షణ వాతావరణం సృష్టించుకుంది"అని యెల్లేరి చెప్పారు. "రాబోయే ఒకటి రెండేళ్ళలో మాల్దీవులు ఇండియాతో మెతక వైఖరితో ఉండదు. దీనికితోడు ఇండియాకు వ్యతిరేకంగా కొత్త వ్యూహాలను అనుసరిస్తూనే ఉంటుంది" అని వివరించారు. మరి మాల్దీవుల పర్యాటక మంత్రి ప్రకటనను, విదేశాంగ మంత్రి భారత పర్యటనను ఎలా చూడాలి ఈ ప్రశ్నకు యెల్లేరి బదులిస్తూ ఇరుదేశాల మధ్య సంబంధాలు ఎంత అధ్వాన్నంగా ఉన్నా, దౌత్యపరంగా ఇలాంటి లాంఛనప్రాయమైన తలుపులు తెరిచే ఉంచాలి. అయితే ఇరుదేశాల సంబంధాలను సాధారణీకరించడంలో దీన్నో పెద్ద విజయంగా చూడొచ్చు అని చెప్పారు. ఇదిలా ఉండగా హిందూ మహాసముద్రంలో మాల్దీవులు తమకు ముఖ్యమైన పొరుగుదేశమని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ పేర్కొంది. జమీర్ భారతదేశ సందర్శన ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని తెలిపింది.

### భారత్ మెతక వైఖరి

జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీలో నెల్సన్ మండేలా సెంటర్ ఫర్ పీస్ అండ్ కాన్ఫ్లిక్ట్ రిజల్యూషన్ సెంటర్‌లో ఫ్యాకల్టీ మెంబర్‌గా ఉన్న ప్రేమానంద మిశ్రా మాట్లాడుతూ గత కొంత కాలం నుంచి మాల్దీవుల పర్యాటకశాఖ భారతీయులు తమ దేశాన్ని సందర్శించాలని పదేపదే విజ్ఞప్తి చేస్తోంది. ఇటీవల కాలంలో మాల్దీవుల భారత వ్యతిరేక వైఖరిపై భారత్ నుంచి తీవ్ర ప్రతిస్పందన వచ్చే ప్రమాదముందనే భయం ఉంది. కానీ భారతదేశ ప్రతిస్పందన చాలా పరిమితంగానే ఉంది. "భారత్ తీవ్రంగా ప్రతిస్పందించకపోవడం వల్ల ఇరుదేశాల మధ్య సంబంధాలలోని విభేదాలు తగ్గడానికి దోహదపడింది" అని ప్రేమానంద మిశ్రా చెప్పారు. 'ముయిజ్జు చైనా అనుకూల వైఖరిపై కూడా భారత్ పెద్దగా అభ్యంతరం వ్యక్తం చేయలేదు. పార్లమెంటరీ ఎన్నికలలో గెలిచిన తరువాత మయిజ్జు కూడా రాజకీయంగా స్థిరపడ్డారు. దీంతో ఆయన కూడా భారత్‌తో సంబంధాలు మెరుగుపరుచుకునేందుకు ముందడుగు వేస్తున్నారు. మరోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ముయిజ్జు భారత్‌కు వస్తారు. ఇంతకు ముందు కూడా ఆయన రావడానికి ప్రయత్నించారు. కానీ భారత్ అందుకు అనుమతించలేదన్నది వేరే విషయం" అని తెలిపారు.

### క్షీణతకు కారణమేంటి?

ముయిజ్జు పార్టీ 'పీపుల్స్ నేషనల్ కాంగ్రెస్ 'ఇండియా అవుట్ ' అంటూ ఇచ్చిన నినాదంతోనే ఈ గొడవంతా మొదలైంది. ముయిజ్జు చైనాకు అనుకూలంగా ఉంటూ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ సోలిహ్, ఆయన పార్టీ మాల్దీవీయన్ డెమొక్రటిక్ భారత్ అనుకూల విధానాలను వ్యతిరేకించేవారు. 'ఇండియా అవుట్' అనే నినాదంతోనే ముయిజ్జు ఎన్నికలలో గెలిచారు. ఆయన అధ్యక్షుడు కాగానే, ముందు భారత్‌ను సందర్శించే సంప్రదాయాన్ని కాదని తొలుత తుర్కియేకు, అక్కడి నుంచి చైనాకు వెళ్ళారు. దీనికితోడు నవంబర్ 2023లో అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాకా, మాల్దీవులలోని 88మంది భారతీయ సైనికులను వెనక్కి వెళ్ళిపోవాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది జనవరిలో ప్రధాని నరేంద్ర మోదీ లక్షద్వీప్ ప్రకృతి సౌందర్యాన్ని పొగుడుతూ కొన్ని వీడియోలు పోస్టు చేయడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలలో మరింత ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మాల్దీవుల ప్రభుత్వంలోని ముగ్గురు సహాయ మంత్రులు కొన్ని అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు. ఈ కామెంట్ల తరువాతే ఇండియాలో 'బాయ్‌కాట్ మాల్దీవ్స్' అనే ప్రచారం సోషల్ మీడియాలో ఊపందుకుంది. దీంతో మాల్దీవులు సందర్శించే భారతీయుల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఈ ట్రెండ్ ఇంకా కొనసాగుతూనే ఉంది.

### మాల్దీవులకు భారత్ సాయం



ఈ ఏడాది ఫిబ్రవరిలో చైనా పరిశోధన నౌక షియాంగ్ యాంగ్ హాంగ్ 3ని మాలేలో హాల్ట్‌కు ముయిజ్జు ప్రభుత్వం అంగీకరించింది. మాల్దీవుల చర్యను భారత్ అంగీకరించలేదు. అది మిలటరీ నౌక కాదని మాల్దీవులు చెప్పింది. కానీ భారత నిపుణులు మాల్దీవుల మాటలతో ఏకీభవించినట్టు కనిపించలేదు. ఆ నౌక సేకరించే సమాచారాన్ని చైనా తరువాత ఉపయోగించుకుంటుందని భారత్ భావిస్తోంది. ముయిజ్జు భారత్‌కు దూరం జరుగుతున్నట్టు కనిపిస్తున్నప్పటికీ మల్దీవులకు భారత్ సాయం చేస్తూనే ఉంది. మాల్దీవుల ఆర్థిక రంగంలో పర్యాటకానిదే కీలక పాత్ర. మాల్దీవులను సందర్శించేవారిలో భారతీయులు అధిక సంఖ్యలో ఉంటారు. ఔషధాలు, ఆహారం, నిర్మాణ సంబంధిత వస్తువుల కసం మాల్దీవులు భారత్‌పై ఆధారపడుతోంది. కరోనా తరువాత ఇండియా మాల్దీవులకు భారీగా వ్యాక్సీన్లు పంపింది. ఏప్రిల్ 10న భారత ప్రధాని మోదీ ముయిజ్జుకు ఓ ప్రత్యేక సందేశం కూడా పంపారు. "సంప్రదాయ ఉత్సాహంతో ఈద్-ఉల్-ఫితర్‌ను జరుపుకుంటున్నప్పుడు, శాంతియుత సమ్మిళిత ప్రపంచాన్ని నిర్మించడానికి అవసరమైన కరుణ, సోదరభావం, సంఘీభావ విలువలను ప్రపంచవ్యాప్తంగా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఇది అవసరం. మేం దానిని కోరుకుంటున్నాము." అనే సందేశం పంపారు.

## ఓటు వేస్తున్నారా.. ఇలా చేస్తే జైలే..!

ఎన్నికల సమయం. ఓటు హక్కు ఉన్నవాళ్లంతా ఓట్లు వేసేందుకు పోలింగ్ రోజు బూత్‌లకు క్యూకడుతుంటారు. ఓట్ల పండుగ అంటే చెప్పేదేముంది.. అంతా హడావుడి.. రకరకాల జనం ఓటు కోసం వస్తుంటారు. ఓటు వేయడానికి ఎన్నికల సంఘం పలు నిబంధనలు రూపొందించింది. ఓటు వేసే సమయంలో తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించాల్సిందే. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయి. ఓటరు కాకపోతే పోలింగ్ బూత్‌లోకి ప్రవేశం ఉండదు. పోలింగ్ బూత్ సమీపంలో 144 సెక్షన్ అమలు చేస్తారు. ఎవరైనా గుంపులు గుంపులుగా వెళ్లినా.. న్యాసెన్స్ క్రియుట్ చేసినా వెంటనే పోలీసులు అదుపులోకి తీసుకుంటారు. పోలింగ్ బూత్ సమీపంలో ఎలాంటి ప్రచారం చేయకూడదు. ఓటరు ఏదైనా గుర్తింపు కార్డు తీసుకుని ఓటు వేయడానికి వెళ్లాల్సి ఉంటుంది. వేరే వాళ్ల ఓటు మరొకరు వేయడానికి ప్రయత్నించినా వెంటనే పోలీసులు అరెస్ట్ చేస్తారు. పోలింగ్ బూత్‌లోకి ఎలాంటి మొబైల్ ఫోన్లు, కెమెరా తీసుకెళ్లకూడదు. పోలింగ్ బూత్‌లో ఎన్నికల అధికారుల విధులకు ఓటరు ఆటంకం కలిగించినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటారు. మద్యం తాగి ఓటు వేయడానికి వెళ్లినా.. పోలింగ్ బూత్‌లో ఇతరులకు ఇబ్బంది కలిగించకూడదు. మద్యం తాగి పోలింగ్ బూత్ సమీపంలో న్యూసెన్స్ క్రియేట్ చేసినా చర్యలు తీసుకుంటారు.




### ఓటరు ఇలా చేస్తే నేరం..

ఓటు వేయడానికి వెళ్లినప్పుడు మొబైల్ ఫోన్ పోలింగ్ బూత్‌లోకి తీసుకెళ్లకూడదు. పోలింగ్ బూత్ వరకు తీసుకెళ్లినా.. స్విచ్ఛాఫ్ చేసి ప్రిసైడింగ్ ఆఫీసర్ వద్ద డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఓటు వేసేటప్పుడు మొబైల్‌లో లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, కెమెరాల్లో షూట్ చేయకూడదు. ఓటును బహిరంగపర్చడం చట్టరీత్యా నేరం కావడంతో ఓటరు తాను ఓటు వేసేటప్పుడు.. దేనికి వేశారనే విషయాన్ని బహిరంగ పర్చేలా ఏపనిచేసినా నేరమే అవుతుంది. ఎవరైనా ఓటరు ఓటు వేసేటప్పుడు దానిని ఫోటో లేదా వీడియో తీస్తే ఆ ఓటరును పోలీసులు అదుపులోకి తీసుకుని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారు. ఓటరు ఓటు హక్కు వినియోగించుకున్న తర్వాత వెంటనే పోలింగ్ బూత్‌ను వదిలి బయటకు వచ్చేయాలి. ఉద్దేశపూర్వకంగా ఎక్కువ సేపు అక్కడే నిల్చుని.. ఇతరులు ఓటు వేయకుండా ఆటంకం కలిగించినా చర్యలు తీసుకుంటారు. ఓటుకు నోటు తీసుకోవడం నేరం. ఎవరైనా డబ్బులు తీసుకుని ఓటు వేశారని రుజువైతే వారిపై చర్యలు తీసుకుంటారు.

### దొంగ ఓటు వేస్తే..

ఓటరు లిస్ట్‌లో ఎవరి పేరుందో ఆ వ్యక్తి మాత్రమే ఓటు వేయాలి. ఓటర్ల జాబితాలో పేరున్న వ్యక్తి బదులు వేరు వ్యక్తి ఓటు వేస్తే అతడిపై కేసు నమోదు చేస్తారు. దొంగ ఓట్లు వేయడం చట్టరీత్యా నేరం. అలాగే ఒక వ్యక్తి రెండు ఓట్లు వేయడం కూడా నేరంగానే పరిగణిస్తారు. ఒక వ్యక్తి దేశంలో ఒక ఓటు మాత్రమే కలిగి ఉండాలి. ఒకవేళ ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉన్నప్పటికీ.. కేవలం ఒకచోట మాత్రమే ఓటు హక్కు ఉపయోగించుకోవాలి. రెండూ చోట్ల ఓటు వేస్తే ఆవ్యక్తిపై చర్యలు తీసుకుంటారు. ఎన్నికల సంఘం నిబంధనలు పాటించి ఓటు వేస్తే ఎలాంటి చిక్కులు ఉండవు. పోలింగ్ రోజు ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనలు పాటించాలి.

## సాంకేతిక లోపంతోనే 11 కేవీ ఫీడర్ ట్రిప్..

### వర్షాలపై అప్రమత్తంగా ఉన్నాం

### సైబర్‌సిటీ సర్కిల్ ఎస్ఈ వెంకన్న

### విధుల్లో నిర్లక్ష్యం వహించిన డీఈ, ఏడీఈ, ఏఈలకు మెమోలు

హైదరాబాద్ సిటీ: వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బందితో నిరంతరం అప్రమత్తంగా ఉన్నామని సైబర్‌సిటీ సర్కిల్ ఎస్ఈ వెంకన్న తెలిపారు. ఈదురుగాలులతో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి భారీవృక్షాలు, కొమ్మలు విద్యుత్‌లైన్లపై పడటంతో తీగలు తెగి ఫీడర్లు ట్రిప్పయ్యాయని వివరించారు. అదే రోజు రాత్రి 8.30 నుంచి అర్ధరాత్రి 12 గంటల లోపు ఫీడర్లలో మరమ్మతులు పూర్తిచేసి 98 శాతం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరించామన్నారు. ఇంజనీర్స్ ఎన్‌క్లేవ్‌లో ఫీడర్‌ను మాత్రం బుధవారం ఉదయం 4 గంటలకు పునరుద్ధరించామన్నారు. రెండు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లలో సాంకేతిక లోపంతో 11 కేవీ ఫీడర్ మరోసారి ట్రిప్పవ్వడంతో చందానగర్‌లో ప్రాంతంలో సరఫరా నిలిచిపోయిందన్నారు.



### ముగ్గురు అధికారులకు చార్జి మెమోలు

విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించారంటూ రాజేంద్రనగర్ డివిజన్‌లో డీఈ, ఏడీఈ, ఏఈలకు రంగారెడ్డి జోన్ సీజీఎం చార్జ్ మెమోలు జారీచేశారు. హిమాయత్‌సాగర్ పరిధిలో విద్యుత్ తీగ తెగిపోయి అర్ధరాత్రి 50 నిమిషాలు ఓ సారి, 1.42 నిమిషాల పాటు మరోసారి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో స్థానికుల నుంఅందాయి. చి ఉన్నతాధికారులకు ఫిర్యాదులు అంతరాయాటీ ఎసఎస్పీడీసీఎల్ సీఎండీ ఆగ్రహం వ్యక్తం చేయడంతో విచారణ చేసిన అధికారులు బాధ్యులైన రాజేంద్రనగర్‌లపై డీఈ, ఏడీఈ, హిమాయత్‌సాగర్ ఏఈలకు చార్జ్‌మెమోలు జారీచేశారు. 5 నిమిషాలు విద్యుత్ సరఫరా నిలిచిపోయినా ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని, రెండు గంటలకు పైగా సరఫరాలో అంతరాయాలు తలెత్తినా క్షేత్రస్థాయి అధికారులు సమాచారం ఇవ్వలేదని ఉన్నతాధికారులు తెలిపారు.

## నారా లోకేష్ ఓటమికి జగన్ భారీ స్కెచ్



సార్వత్రిక ఎన్నికల ముందు వైసీపీ అధినేత , సీఎం జగన్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికలకు మరో రెండు రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఆయన వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. వై నాట్ 175 అనే నినాదాన్ని వినిపిస్తూ, అన్ని స్థానాల్లోనూ వైసీపీ అభ్యర్థులు గెలుస్తారని ధీమాను మొదటి నుంచి జగన్ వ్యక్తం చేస్తూనే వస్తున్నారు.దీనికి అనుగుణంగానే ప్రత్యర్థుల బలాలు, బలహీనతలను అంచనా వేసి దానికి అనుగుణంగా రాజకీయ వ్యూహాలు రూపొందిస్తున్నారు ఎన్నికల ప్రచారం చివరి రోజుల్లో ఎవరూ ఊహించని విధంగా ఆయన తన ప్రచారానికి మూడు రోజులు బ్రేక్ ఇచ్చారు. పోలింగ్ నాడు అనుసరించాల్సిన వ్యూహాలపై జగన్ పార్టీ నేతలతో చర్చించనట్టుగా తెలుస్తోంది. ముఖ్యంగా టీడీపీ బలంగా ఉన్న స్థానాల్లో పార్టీ గెలుపు గురించి నాయకులతో చర్చించారాయన. ముఖ్యంగా మంగళగిరిలో వైసీపీ గెలుపుపై ప్రత్యేక ప్రణాళికలు రచిస్తున్నారు. గత ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన నారా లోకేష్ వైసీపీ అభ్యర్థి ఆళ్ల రామకృష్ణరెడ్డి చేతిలో ఓటమి పాలైయ్యారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా లోకేష్ తిరిగి మంగళగిరి నుంచి పోటీ చేయడం ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంది. అక్కడ లోకేష్ ఓటమి కోసం వైసీపీ భారీగానే వ్యూహాలు రచిస్తోంది.ఇక్కడ లోకేష్‌పై చేనేత సామాజిక వర్గానికి చెందిన మురుగుడు లావణ్యను అభ్యర్థిగా రంగంలోకి దింపారు. ఈ నియోజకవర్గంలో చేనేత సామాజిక వర్గం ఎక్కువగా ఉండడం తమకు కలిసి వస్తుందని వైసీపీ అంచనా వేస్తోంది. గతంలో ఇక్కడ నుంచి మురుగుడు లావణ్య తల్లి కాండ్రు కమల, ఆమె మామయ్య మురుగుడు హనమంతురావు ఎమ్మెల్యేలుగా పని చేయడం ఆమెకు కలిసి వచ్చే అంశమని చెప్పాలి. దీనికి తోడు నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు సైతం అధిక స్థాయిలో అమలు చేశామని వైసీపీ నేతలు చెబుతున్నారు. పేద, బలహీన వర్గాలు తమతోనే ఉన్నాయని..మంగళగిరిలో కచ్చింతంగా వైసీపీనే విజయం సాధిస్తుందని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మంగళగిరిలో విజయమే లక్ష్యంగా స్థానిక నేతలకు జగన్ దిశానిర్దేశం చేశారు. మొత్తానికి నారా లోకేష్‌ను ఓడించడానికి వైసీపీ అధినేత గట్టిగానే పావులు కదుపుతున్నట్టు కనిపిస్తోంది.

### లబ్ధిదారుల ఖాతాల్లో డీబీటీ ద్వారా నగదు జమ..

## హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు




ఆంధ్రప్రదేశ్‌లో సంక్షేమ పథకాలకు సంబంధించిన సొమ్మును లబ్ధిదారాల ఖాతాల్లో ప్రభుత్వం డీబీటీ ద్వారా నగదు జమ చేయటంపై రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది ఈ నెల 14వ తేదీన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసుకోవచ్చని గతంలో ఇచ్చిన ఎన్నికల కమిషన్ ఆదేశాలను కొనసాగిస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇవాళ ఒక్కరోజు నగదు బదిలీ చేసేందుకు వెసులుబాటు ఇస్తూ.. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలు సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్ పై డివిజన్ బెంచ్ లో విచారణ సాగింది.. అయితే, ఈ నెల 13న పోలింగ్ ఉన్న కారణంగా తర్వాత రోజున డీబీటీ ద్వారా నగదు బదిలీ చేసుకోవాలనీ గతంలోనే ఈసీ ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో.. ఆ ఆదేశాలను కొనసాగిస్తూ ఈ నెల 14వ తేదీన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసుకోవచ్చని ఏపీ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇక, DBT ద్వారా నగదు జమ చేయటానికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు సవాలు చేస్తూ డివిజన్ బెంచ్ లో పిటిషన్ దాఖలు కాగా.. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు వినిపిస్తూ.. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చిలోనే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని.. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కొత్తగా లబ్ధిదారుల ఎంపిక జరగలేదని హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు.. ఇప్పుడు కేవలం నగదు ట్రాన్స్ ఫర్ చేయటం మాత్రమే చేస్తున్నాం.. ఇవన్నీ పాత పథకాలు తప్ప కొత్తవి కావన్నారు.. సింగిల్ బెంచ్ ఆదేశాలు ఇచ్చినా ఇప్పటి వరకు ఈసీ మాకు క్లారిటీ ఇవ్వలేదన్నారు.. ఎన్నికల కమిషన్ క్లారిటీ ఇవ్వకపోవడం వల్ల మేం ఇంకా నిధులు విడుదల చేయలేదని.. గతంలో 2019లో పసుపు కుంకుమ కోసం పోస్ట్ డిటెడ్ చెక్కులు ఇవ్వటం జరిగిందని గుర్తుచేశారు. కానీ, ఈ నెల 14వ తేదీన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసుకోవచ్చని గతంలో ఇచ్చిన ఎన్నికల కమిషన్ ఆదేశాలను కొనసాగిస్తూ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది.

## భారత్‌పై కెనడా గూఢచార సంస్థ సంచలన ఆరోపణలు..



ఖలిస్తాన్ మద్దతుదారులకు, ఇండియా వ్యతిరేకులకు మద్దతుగా వ్యవహరిస్తోంది కెనడాలోని జస్టిన్ ట్రూడో ప్రభుత్వం. ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య తర్వాత ఈ హత్యలో భారత ప్రభుత్వ ఏజెంట్ ప్రమేయం ఉందని కెనడా పీఎం ట్రూడో ఆరోపించడంతో ఒక్కసారిగా భారత్, కెనడాల మధ్య దౌత్యపోరు మొదలైంది. అయితే, ఆయన వ్యాఖ్యల్ని భారత్ తీవ్రంగా తిరస్కరించింది. రాజకీయ ప్రేరేపిత, అసంబద్ధ వ్యాఖ్యలుగా కొట్టిపారేసింది. కెనడా తీవ్రవాదులకు స్థావరంగా మారిందని మండిపడింది. ఇదిలా ఉంటే మరోసారి కెనడా భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేసింది. కెనడాలో భారత్ జోక్యం చేసుకుంటుందని, గూఢచర్యానికి పాల్పడుతోందని ఆరోపించింది. కెడడియన్ గూఢచార సంస్థ కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ ఈ వారం విడుదల చేసిన 2023 పబ్లిక్ రిపోర్ట్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. కెనడాతో పాటు ఇతర పాశ్చాత్య దేశాల్లో విదేశీజోక్యంతో పాటు గూఢచర్యానికి భారత్, చైనా, రష్యా, ఇరాన్ పాల్పడుతున్నాయని నివేదిక వెల్లడించింది. ఈ దేశాలు తమ లక్ష్యాల కోసం, ఆసక్తుల కోసం విదేశీ జోక్యం చేసుకుంటున్నాయని ఆరోపించింది. సదరు గూఢచార సంస్థ చట్టం ప్రకారం, విదేశీ ప్రభావిత కార్యకలాపాలను కెనడా ప్రయోజనాలకు హానికరం, రహస్యంగా లేదా మోసపూరితంగా లేదా ఏదైనా వ్యక్తికి ముప్పు కలిగిస్తుందని అని నిర్వచించింది. కెనడా, భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు క్షీణించిన తర్వాత కెనడాకు వ్యతిరేకంగా సైబర్ కార్యకలాపాలు నిర్వహించబడినట్లు గమనించామని, అయితే ఇందులో భారత ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేసింది. ఖలిస్తాన్ వేర్పాటువాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌ని కెనడాలోని సర్రే నగరంలో గుర్తుతెలియని వ్యక్తుల కాల్చి చంపారు. అయితే, ఈ హత్యలో ప్రమేయం ఉన్నట్లుగా ఆరోపిస్తూ ఇటీవల ముగ్గురు భారతీయులను కెనడా అధికారులు అరెస్ట్ చేశారు. అయితే, దీనికి సంబంధించి కెనడా అధికారులు తమతో ఎలాంటి సమాచారాన్ని పంచుకోలేదని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. మరోవైపు మరో ఖలిస్తాన్ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూను హత్య చేసేందుకు కుట్ర పన్నినట్లు అమెరికా ఆరోపిస్తోంది. అమెరికా ఎఫ్‌బీఐ భారత దేశ ప్రభుత్వ అధికారితో కలిసి నిఖిల్ గుప్తా అనే వ్యక్తి హత్యకు ప్లాన్ చేసినట్లు ఆరోపించింది. ప్రస్తుతం నిఖిల్ గుప్తాను ఎఫ్‌బీఐ ఆదేశాల మేరకు చెక్ రిపబ్లిక్ దేశంలో అరెస్ట్ చేశారు. అతడిని తమకు అప్పగించాలని చెక్ రిపబ్లిక్‌ని అమెరికా కోరుతోంది.


## మరో 5 రోజులు తెలంగాణలో భారీ వర్షాలు..!

### ఆ జిల్లాలకు ఎల్లో అలర్ట్




తెలంగాణకు వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ. తెలంగాణలో మరో 5 రోజులు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. తెలంగాణ అంతటా దాదాపుగా ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందంది. ఇవాళ ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ”మధ్యప్రదేశ్ పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. మహారాష్ట్ర వద్ద కేంద్రీకృతమైన ఉపరితల ఆవర్తనం ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ అంతర్గత కర్ణాటక వరకు సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతోంది. దీని ప్రభావంతో మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు క్కడ కురిసే అవకాశం ఉంది. ఇవాళ, రేపు రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వాన పడే ఛాన్స్ ఉంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీయనున్నాయి” అని హైదరాబాద్ వాతావరణ కేంద్రం డైరెక్టర్ తెలిపారు. ఈసారి ఎండలు మండిపోయాయి. రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు పెరిగాయి. సూర్యుడు నిప్పులు కురిపించాడు. దీంతో జనం విలవిలలాడిపోయారు. ఓవైపు మండుటెండలు, మరోవైపు వడగాలులు.. ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఇప్పుడా పరిస్థితి నుంచి రిలీఫ్ లభిస్తోంది. వర్షాలు కురుస్తుండటంతో వాతావరణం చల్లబడింది. ఎండవేడి నుంచి ఉపశమనం లభించింది. వాతావరణం చల్లగా మారడంతో జనం రిలాక్స్ అవుతున్నారు.

# చివరి రెండు రోజులు.. ఎవరి వ్యూహాలు వారివి..!



ఏపీలో పోలింగ్ టైమ్ దగ్గరపడింది. పొరుగూరు అంతా సొంతూళ్లకు చేరుకుంటున్నారు. ఊరు నుంచి వచ్చిన ఓటర్ల దగ్గరకు వెళ్లి పార్టీ శ్రేణులు పలకరిస్తున్నారు. ప్రయాణం ఎలా జరిగింది. అంతా కులాశానేనా.. పని ఎలా నడుస్తుంది. ఆరోగ్యం బాగుందా అంతా అప్యాయంగా పలకరిస్తూ.. చివరిలో మన గుర్తు మర్చిపోకు.. మన పార్టీకే ఓటు వేయాలంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు గ్రామాల్లో పార్టీ నాయకులు. ఇప్పటివరకు జరిగిన ప్రచారం ఒక ఎత్తు.. చివరి రెండు రోజులు మరో ఎత్తు. సరిగా రెండు రోజులు మాత్రమే ప్రచారానికి సమయం ఉంది. శనివారం ఆరుగంటలకు మైకులు మూగబోనున్నాయి. దీంతో స్థానిక పార్టీ నాయకులు మరోసారి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తున్నారు. పనిలో పనిగా ఓటర్లు కొంత మొత్తాన్ని ముట్టజెపుతున్నారు. చివరి రెండు రోజులు ఏదైనా జరగొచ్చు.. అందుకే పార్టీ నేతలంతా అలర్ట్‌గా ఉండాలని అధిష్టానం నుంచి ఆదేశాలు అందాయి. దీంతో ప్రతి అభ్యర్థి క్షేత్రస్థాయిలోని ముఖ్య నాయకులతో సంప్రదిస్తూ పరిస్థితి ఎలా ఉందో తెలుసుకుంటున్నారు. సుమారు 30 గంటల సమయం మాత్రమే ప్రచారానికి మిగిలి ఉండటంతో అన్ని పార్టీల అభ్యర్థులు తమ తమ వ్యూహాలకు పదునుపెడుతున్నారు. గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

### పక్కా వ్యూహం..

ఏపీలోని ప్రతి నియోజకవర్గంలో ఎన్డీయే కూటమి అభ్యర్థికి, వైసీపీ అభ్యర్థికి మధ్య పోటీ నెలకొంది. ద్విముఖ పోరులో ఓటరు ఎవరువైపు మొగ్గుచూపుతున్నారనేది ఇప్పటికీ స్పష్టంకాలేదు. గతంలో ఓటరు నాడి ఎన్నికలకు వారం రోజుల ముందు బయటపడేది. ప్రస్తుతం కొంతమంది తమ మనసులో మాటను బయటపెడుతున్నా.. మరికొందరు బయటపడటం లేదు. దీంతో అభ్యర్థుల్లోనూ టెన్షన్ నెలకొంది. దీంతో ఓటర్లను తమవైపు తిప్పుకునేందుకు పక్కా వ్యూహంతో ముందుకెళ్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గాల్లో సామాజిక వర్గాల వారీగా ఓటర్లను విభజించి.. తమక పక్కాగా వచ్చే ఓట్లు.. పక్కాగా ప్రత్యర్థి పార్టీకి పడే ఓట్లను విభజించారు. తటస్థంగా ఉన్నారనుకున్నవాళ్లను టార్గెట్ చేస్తున్నారు.

### ప్రత్యేక విందు..

గ్రామాల్లో తటస్థ ఓటర్లను ఎవరు ప్రభావితం చేస్తారో తెలుసుకుని.. ఆ వ్యక్తులను పిలిపించి ప్రత్యేక విందు ఏర్పాటుచేస్తున్నట్లు తెలుస్తోంది. ఆ ఓట్లను తమకు పడేలా చేస్తే గెలిచిన తర్వాత నిన్ను చూసుకుంటాం అంటూ కొంతమంది అభ్యర్థులు హామీ ఇస్తున్నారట. ప్రస్తుతానికి వ్యక్తి సామర్థ్యాన్ని బట్టి ఖర్చులకు ఉంచమంటూ రూ.10 నుంచి రూ.20 వేల వరకు ఇస్తున్నట్లు తెలుస్తోంది. చివరి రెండు రోజులు కావడంతో అభ్యర్థులు టెన్షన్ పడుతున్నారు. ఓ వైపు పంపకాల కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూనే తమపై కొంత గుర్రుగా ఉన్నారనుకుంటున్న సామాజిక వర్గం పెద్దలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇలా అభ్యర్థులు గెలుపు కోసం ఎవరి ప్రయత్నాలు వాళ్లు చేస్తున్నారు. ఓటర్లు ఎవరిని కరుణిస్తారనేది జూన్4న తేలనుంది.

# ఖాళీ అవుతున్న భాగ్యనగరం - పోలింగ్?కు పోదాం పా!



ఏపీ, తెలంగాణలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ఏర్పాట్లు పూర్తయ్యాయి. 13న తెలంగాణలో లోక్‌సభ, ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలకు పోలింగ్? జరగనుంది. అయితే.. ఈ ఓట్ల పండుగ కోసం హైదరాబాద్? మహా నగరం నుంచి జనం పెద్ద ఎత్తున తరలిపోతున్నారు. పోలింగ్?కు పోదాం పా.. అంటూ సొంతూళ్లకు పయనమయ్యారు. దీంతో హైదరాబాద్ సిటీ ఖాళీ అవుతోంది. రహదారులు, బస్సులు, రైళ్లు కిక్కిరిసిపోతున్నాయి. రద్దీకి తగ్గట్టు స్పెషల్ ట్రైన్లు, బస్సులను ఏర్పాటు చేసినా పట్టు చాలడం లేదు. దీంతో కొంతమంది లీడర్లు సొంతంగా వాహనాలను సమకూర్చి ప్రయాణ ఏర్పాట్లు చేస్తున్నారు.

హైదరాబాద్,: ఉపాధి నిమిత్తం తెలంగాణ రాజధాని హైదరాబాద్‌కు వచ్చిన చాలామంది తమ అభిమాన పార్టీకి ఓటు వేసేందుకు సొంతూళ్లకు పయనవుతున్నారు. తెలంగాణలోని పలు జిల్లాలతోపాటు.. ఏపీ వైపు వెళ్లే బస్సులు జనంతో కిక్కిరిసిపోతున్నాయి. నెల రోజుల క్రితమే రైలు రిజర్వేషన్లు అయిపోయాయి. వందల్లో వెయిటింగ్ లిస్టులు కనిపిస్తున్నాయి. ఇక.. రెండు రాష్ట్రాల ఆర్టీసీ సంస్థలు పదుల సంఖ్యలో ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినా అన్నింటిలో సీట్లు రిజర్వ్ అయిపోయాయి. అదనంగా నడిపేందుకు బస్సులు లేకపోవడంతో ఏపీఎస్ ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్‌లను సిద్ధం చేస్తోంది. సికింద్రాబాద్ నుంచి బస్సులో విశాఖకి 12 గంటలకుపైగా పడుతుండటంతో ఏపీ స్లీపర్‌కి డిమాండ్ పెరిగింది. ఎన్నికల సీజన్ కావడంతో ఎప్పుడూ లేనంతగా ప్రైవేట్ బస్సుల టికెట్ ధరలు పెంచేశాయని చాలామంది అంటున్నారు.

### కలిసి వచ్చిన వేసవి సెలవులు..

హైదరాబాద్ నుంచి విజయవాడ, నర్సాపురం, కాకినాడ, విశాఖ వైపు వెళ్లే రైళ్లలో ఈనెల 12వ తేదీ వరకే రిజర్వేషన్లు పూర్తయిపోయాయి. నెల్లూరు, తిరుపతి వైపు మార్గంలో దాదాపు ఇదే పరిస్థితి తలెత్తుతోంది. ఈనెల 10, 11న దూర ప్రాంత రైళ్లలో వందల సంఖ్యలో వెయిటింగ్‌లిస్ట్ ఉంది. మరి కొన్నింట్లో పరిమితి దాటినట్లు సమాచారం అందుతోంది. సికింద్రాబాద్ నుంచి వెళ్లే వివిధ స్పెషల్ రైళ్లలో భారీగా వెయిటింగ్ లిస్ట్ కనిపిస్తోంది. వేసవి సెలవుల దృష్ట్యా ప్రయాణికుల అవసరాలకి అనుగుణంగా టీఎస్ఆర్టీసీ అదనపు బస్సులు నడిపిస్తోంది. ముందుగా బుక్ చేసుకున్న వారికి టికెట్ ధరపై 10శాతం రాయితీ కూడా ఇస్తున్నట్లు ఎండీ సజ్జనార్ తెలిపారు. దీంతో అన్ని బస్సుల్లో ముందస్తు బుకింగ్స్? అయిపోయినట్టు తెలుస్తోంది.

### సొంతూళ్లకు ఉరుకులు, పరుగులు..

గతంలో ఆంధ్రప్రదేశ్ ఉమ్మడిగా ఉన్నప్పుడు తెలంగాణ, కోస్తాంధ్ర, రాయలసీమలో వేర్వేరు సమయాల్లో పోలింగ్ జరిగేది. దీంతో ఏపీ ఓటర్లు రెండు చోట్ల ఓట్లు వేసేవారు. 2004, 2009లో తెలంగాణతో పాటు, ఉత్తరాంధ్ర జిల్లాలకు ఓసారి, ఆంధ్రలోని మిగిలిన ప్రాంతాలకు, రాయలసీమతో కలిపి మరోసారి ఎన్నికలు జరిగాయి. 2014లో తెలంగాణ జిల్లాల్లో ఎన్నికలు ముగిసిన వారం రోజుల తర్వాత ఆంధ్ర, రాయలసీమల్లో ఎన్నికలు జరిగాయి. దీంతో హైదరాబాద్‌లో ఓటున్న సీమాంధ్రులు తొలుత తెలంగాణలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత అదే ఓటర్లు ఆంధ్ర ప్రాంతంలో ఓటింగ్‌లో తమ ఓటును వేశారు. అయితే.. ఈసారి ఇలా వీలు కావడంలేదు. ఎందుకంటే మే 13న తెలంగాణ, ఏపీలో ఒకే దఫా ఎన్నికలు జరగనుండటమే ఇందుకు కారణం.

### వరుస సెలవులూ కారణమే..

ఏపీలో అసెంబ్లీ, లోక్?సభ ఎన్నికలు జరుగుతుండగా, తెలంగాణలో లోక్?సభ ఎన్నికలు మాత్రమే జరుగుతున్నాయి. గతంలో రెండు చోట్ల ఓట్లు వినియోగించుకునే దాదాపు 40-50 లక్షల మంది ఓటర్లు ఎక్కడో ఒకచోటే ఓటు హక్కును వినియోగించాల్సి వస్తోంది. ఏపీ ఓటర్లు 13న ఏపీలోనే ఓటేసేందుకు ఆసక్తితో ఉన్నట్లు తెలుస్తోంది. పోలింగ్ 13న సోమవారం జరగనుంది. అంతకు ముందు ఆదివారం, రెండో శనివారాలు సెలవులు రానున్నాయి. వరుసగా మూడు రోజుల సెలవులతో సొంతూళ్లకు ఓటర్లు క్యూ కడుతున్నారు.

### ఈ జిల్లాల వారే హైదరాబాద్ లో ఎక్కువ..

లక్షల మంది ప్రజలు వివిధ ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు వలసలు వచ్చి ఉపాధి, విద్య, ఉద్యోగ అవసరాల కోసం ఉమ్మడి రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నివాసం ఉంటున్నారు. ఇలా 40-50 లక్షల మందికి హైదరాబాద్‌తోపాటు వారి సొంత ప్రాంతాల్లోనూ ఓటు హక్కు ఉన్నట్లు తెలుస్తోంది. రెండు చోట్ల ఓటు హక్కు కలిగిన వారిలో ఎక్కువగా తూర్పు, పశ్చిమ గోదావరి, గుంటూరు. కృష్ణా జిల్లాల వారే ఉన్నారని అనధికారిక సమాచారం. ఇలా రెండేసి చోట్ల ఓటు హక్కున్న ఓటర్లు ఎక్కువగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, మల్కాజ్‌గిరి, సనత్‌నగర్, ఎల్బీనగర్‌లలో ఉండొచ్చని అంచనా.

# ఇజ్రాయిల్, అమెరికా రెండూ దోషులే!



ఆవతలివైపు ఈజిప్టు, ఇవతల వైపు పాలస్తీనా సరిహద్దులో రాఫా వద్ద ఉన్న నడవాను స్వాధీనం చేసుకున్న ఇజ్రాయిల్ మిలిటరీ పాలస్తీనా వైపు ప్రాంతాన్ని ఒక అమెరికా కిరాయి సాయుధ సంస్థకు అప్పగించింది. వారికి అవసరమైనపుడు సాయం చేసేందుకు ఇజ్రాయిల్ -అమెరికా-ఈజిప్టు మధ్య ఒక ఒప్పందం కుదిరింది.ఈ చర్య తమ భూభాగాన్ని దురాక్రమణ చేయటమేనని, అందువలన దురాక్రమణదారులను ఎదుర్కొనేందుకు సాయుధ దాడులతో సహా తమకు అన్ని హక్కులూ ఉన్నాయని పాలస్తీనా విముక్తికోసం పోరాడుతున్న పలు సంస్థలు బుధవారం నాడు స్పష్టం చేశాయి.మూడు దేశాల ఒప్పందం ఏ విధంగా చూసినా అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాల ఉల్లంఘన తప్ప మరొకటి కాదు. ఒక వైపు కాల్పుల విరమణ గురించి కైరోలో చర్చలకు సిద్ధమంటూనే గాజా పౌరులపై మారణకాండను మరింత తీవ్రం గావించేందుకు, ఆకలి, రోగాలతో మాడ్చి చంపేందుకు పూనుకున్న ఇజ్రాయిల్కు అమెరికా, ఇతర పశ్చిమదేశాలు పూర్తి మద్దతు ఇస్తున్నాయి.మధ్యవర్తిగా ఉన్న ఈజిప్టు కూడా పరోక్షంగా వంతపాడుతున్నది.ఇదంతా కొరకరాని కొయ్యగా ఉన్న హమాస్ను లొంగదీసుకొనేందుకు తప్ప మరొకటి కాదు. గాజా సరిహద్దులో ఉన్న ఇజ్రాయిల్ ప్రాంతంపై హమాస్ జరిపిన దాడిని సాకుగా చేసుకొని గతేడాది అక్టోబరు ఏడు నుంచి సాగిస్తున్న మారణకాండ నివారణలో ఐరాస ఘోరంగా విఫలమైంది. అమెరికా ఒత్తిడి కారణంగా ప్రపంచ న్యాయస్థానం కూడా చేతులెత్తేసింది.దక్షిణాఫ్రికా, నికరాగువా దాఖలు చేసిన కేసుల విచారణను సాగదీస్తున్నది.ఈ పూర్వరంగంలో తమనెవరూ అడ్డుకోలేరన్న తెగింపుతో దారుణాలను కానసాగించేందుకు పూనుకున్నారు. ఇది ఏ పరిణామాలు, పర్యవసానాలకు దారితీస్తుందో అనూహ్యం. అనేక దేశాల మీద దురాక్రమణ, దాడులకు పూనుకున్నపుడు అమెరికన్ సైనికులు మరణిస్తే తలెత్తుతున్న స్వజన ఆగ్రహాన్ని తట్టుకోలేని అమెరికా పాలకులు ప్రపంచమంతటా అమెరికా మాజీ సైనికులు, ఇతరులతో కూడిన కిరాయి మూకలను రంగంలోకి దించుతున్నది. తమ చేతులకు మట్టి అంటకుండా అలాంటి కిరాయి సంస్థనే రాఫా క్రాస్లో కూడా నియమించి ఇజ్రాయిల్, అమెరికా ఇప్పుడు అదే చేస్తున్నాయి. రాఫా క్రాస్ను ఆక్రమించుకొనేందుకు, నగరంపై దాడి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ చేసుకుంటూనే కైరో చర్చలను సాగదీశాయని స్పష్టమైంది. కాల్పుల విరమణ ప్రతిపాదన లకు అంగీకరిం చదనే అమెరికా అంచనాలను వమ్ము చేస్తూ హమాస్ అంగీకారం తెలిపింది. దాంతో ప్లేటు మార్చి దానిలో ఉన్న అంశాలు తామనుకున్నట్లుగా లేవని ఇజ్రాయిల్ పరక్షోంగా తిరస్కరించింది. కాల్పుల విరమణకు హమసే ఆటంకంగా ఉందని అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ముందుగానే ఆరోపించాడు. ఇజ్రాయిల్ దాడుల ప్రారంభం నుంచి నెపాన్ని హమాస్ మీద నెట్టేందుకే చూస్తున్నది. ఇజ్రాయిల్ను దోషిగా చూపుతూ ఐరాసలో ప్రవేశ పెడుతున్న తీర్మానాలన్నిం టినీ అమెరికా వ్యతిరేకిస్తున్నది, భద్రతామండలిలో వీటో చేస్తున్నది. మరోవైపు మానవత్వం, మానవహక్కుల గురించి ప్రపంచానికి సుద్దులు చెప్పే అమెరికా, పశ్చిమ దేశాలకు గాజాలో అల్లాడుతున్న జనం కనిపించటం లేదు. ఇజ్రాయిల్కు బాంబులు, ఇతర మారణాయుధాలను పంపటం తక్షణావసరంగా చెబుతున్నాయి. తమ చర్యలను సమర్ధించుకొనేందుకు ఆడుతున్న నాటకాలెన్నో. రాఫాపై దాడులకు తాము వ్యతిరేకమంటూ అమెరికా ఉత్తుత్తి ప్రకటనలు చేసింది. తమ మాట వినలేదు గనుక పంపదలచిన బాంబుల అందచేత నిలిపివేసినట్లు మరోడ్రామాకు తెరతీసింది. ఇదంతా ప్రపంచాన్ని తప్పుదారి పట్టించేందుకే అన్నది స్పష్టం.వాటిని దొడ్డిదారిన పంపదని కూడా చెప్పలేము. ఆ బాంబులు ఎంత పెద్దవంటే ఒక్కొక్కటి 900 కిలోలున్నవి 1,800లు, 225 కిలోల బరువున్నవి 1,700లు పంపాలని నిర్ణయించింది. వాటిని ప్రయోగించిన చోట భవనాలు నేలమట్టం, జనాల ప్రాణాలు గాలిలో కలసిపోతాయి. ఇప్పటికే అమెరికా నుంచి వచ్చిన బాంబులు యూదు దుర హంకారుల దగ్గర గుట్టలుగా పడి ఉన్నాయి. గాజాను సర్వనాశనం చేశాయి. నిజానికి కొత్త వాటి అవసరం లేదు. రాఫా నగరం, పరిసరాలపై దాడి జరిగితే అక్కడున్న ఆరులక్షల మంది పిల్లలతో సహా పన్నెండు లక్షల మంది నిస్సహాయ పౌరుల భవిష్యత్కు ముప్పు అని ఐరాస ప్రధాన కార్యదర్శితో సహా ఎందరు చెప్పినా వినకుండా ముందుకు పోతున్న దుష్టశక్తులు, వాటికి మద్దతు ఇస్తున్న సామ్రాజ్యవాదులను శాంతిశక్తులే అడ్డుకో గలవు, ఇప్పటికే అమెరికాలో విద్యార్థులు ఆ ప్రక్రియలో ముందున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రపంచమంతా కదలాలి, మారణకాండను ఆపేందుకు పూనుకోవాలి.

# ఎన్నికల ప్రక్రియ చిత్తశుద్ధినే శంకిస్తారా?





న్యూఢిల్లీ: పోలింగ్ డేటాలోని వ్యత్యాసాలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన అనుమానాలు, ఎన్నికల ప్రక్రియ చిత్తశుద్ధిని ప్రశ్నించడంపై ఎన్నికల సంఘం తప్పుపట్టింది. ఇది ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయతపై జరిపిన దాడిగా పేర్కొంది. ఈ మేరకు ఖర్గేకు ఈసీ శుక్రవారంనాడు లేఖ రాసింది. "రాజకీయ పార్టీలు, నేతలు ఒకరినొకరు కమ్యూనికేట్ చేసుకునేందుకు ఉన్న స్వేచ్ఛా హక్కును కమిషన్ పూర్తిగా గౌరవిస్తుంది. అయితే, ఎన్నికల ప్రక్రియ పూర్తయి, ఫలితాలు వెలువడేంతవరకూ ఎన్నికలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపించే పరిణామాలపై చర్య తీసుకోవాల్సిన బాధ్యత ఈసీకి ఉంటుంది"అని ఎన్నికల సంఘం పేర్కొంది. ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న దశలో 'ఇండియా బ్లాక్' నేతలను ఉద్దేశించి ఖర్గే లేఖ రాయడం అవాంఛనీయమని స్పష్టం చేసింది. ఇలాంటి ఆరోపణల వల్ల ఓటర్లలో అయోమయం నెలకొని, సజావుగా సాగే ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని తప్పుపట్టింది. వాస్తవాలకు భిన్నంగా ఖర్గే ఆరోపణలు ఉన్నాయని, వైద్యుడు ముందుగానే ఫలితాలు చెప్పినట్టుగా ఉందని పేర్కొంది. ఓటర్ల టర్నవుట్ డాటాను వెలువరించడంలో ఎలాంటి జాప్యం కానీ, నిర్వహణాలోపం కానీ జరగలేదని ఈసీ వివరణ ఇచ్చింది. ఎన్నికల రోజు లెక్కలకు, అప్డేట్ లెక్కలకు ఎప్పుడూ ఎంతో కొంత వ్యత్యాసం ఉంటుందనేది చాలా స్పష్టమని తెలిపింది. పోలింగ్ డాటాలోని వ్యత్యాసాలపై ఖర్గే వ్యాఖ్యలు పూర్తిగా అనుచితమని, కేవలం ఓటర్లలో గందరగోళం సృష్టించేందుకు చేసిన ప్రయత్నంగానే భావించాల్సి వస్తుందని తెలిపింది. మునుముందు ఎలాంటి తొందరపాటు ప్రకటనలు చేయకుండా సంయమనం పాటించాలని ఖర్గేకు సూచించింది.

### వాళ్లెంత ఆడిపోసుకున్నా శక్తిమాత అనుగ్రహమే నన్ను కాపాడుతోంది

ఎన్నికల సంఘం విడుదల చేసిన ఓటింగ్ డేటాలోని వ్యత్యాసాలను ప్రశ్నిస్తూ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే గత మంగళవారం 'ఇండియా' కూటమికి చెందిన వివిధ పార్టీల నేతలకు లేఖ రాశారు. శక్తివంతమైన ప్రజాస్వామ్య సంస్కృతి, రాజ్యాంగాన్ని పరిరక్షించడమే తమ అందరి లక్ష్యమని, పోలింగ్ డాటా వ్యత్యాసాలకు వ్యతిరేకంగా అందరూ తమ స్వరాన్ని పెంచాలని కూటమి నేతలను ఖర్గే తన లేఖలో కోరారు.

# యూట్యూబ్ నే మోసం చేసిన ఘనుడు.. ఏకంగా 3.5 కోట్లు..



సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు పుట్టుకొస్తున్నారు. కొంతమంది యూట్యూబ్ లాంటి వాటిని కెరీర్‌గా మార్చుకుని విపరీతమైన డబ్బును సంపాదిస్తారు. అద్భుతమైన కంటెంట్‌ను ఎలా సృష్టించాలో మీకు తెలిస్తే, మీరు కోట్ల రూపాయలను సంపాదించవచ్చు. ఇందుకోసం అనేక సోషల్ మీడియాలు నిజంగా ప్రోత్సహిస్తున్నాయి. చాలా మంది యూట్యూబర్‌లు ఇప్పటికే మిలియన్ల కొద్దీ సబ్‌స్క్రైబర్ లను పొందారు. వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేశారు. కానీ ఒకరు తన ప్రతిభను చూపించి యూట్యూబ్ ను బోల్తా కొట్టించాడు. దాంతో కోట్లు సంపాదించాడు. ఘటన చైనాలో చోటుచేసుకుంది. సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ కథనం ప్రకారం.. ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆ వ్యక్తి ఖచ్చితంగా యూట్యూబ్‌లో మోసం చేయలేదు. కానీ అతని సేవలతో వినియోగదారులను ఆకర్షించాడు. అదే సమయంలో కోట్ల రూపాయలను సంపాదించాడు. నిజం ఏమిటంటే.. వాంగ్ అనే చైనా వ్యక్తి 4,600 సెల్ ఫోన్లు కొన్నాడు. అతను అన్ని ఫోన్‌లను నియంత్రించగల సాఫ్ట్‌వేర్‌ను ఏర్పాటు చేసుకున్నాడు. అతను అనేక సేవలను కూడా కొనుగోలు చేశాడు. ఇది వాంగ్ ఈ 4,600 ఫోన్‌లను కేవలం ఒక క్లిక్‌తో నియంత్రించడానికి కావాల్సిన ఏర్పాట్లను చేసుకున్నాడు. అతను యూట్యూబ్ లో ప్రత్యక్ష ప్రసారాలను అన్ని మొబైల్ ఫోన్‌లను ఉపయోగించి నకిలీ వీక్షకులను సృష్టించేవాడు.

### టీమిండియాలో పునరాగమనం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన బౌలర్..

వాంగ్ తనకు ఇష్టమైన వీడియోల లైవ్ స్ట్రీమ్‌లను చూడటానికి, షేర్ చేయడానికి సేవను ఉపయోగించారు. కేవలం నాలుగు నెలల్లో, అతను 3.4 కోట్ల రూపాయలు సంపాదించాడు. అతను తన యూట్యూబ్ ఛానెల్ లలో ప్రత్యక్ష ప్రసారం చేసే వ్యక్తులకు ఈ సేవను అందించేవాడు. ఇది లైవ్ స్ట్రీమ్‌ను తప్పు దోవ పట్టించాడు. ఇలా డబ్బు సంపాదించడం మొదలుపెట్టాడు. అక్కడి చట్టాల ప్రకారం అది మోసం. ఈ స్కామ్ ప్రత్యక్షంగా కాకపోయినా కొత్త మోసాలకు పాల్పడవచ్చని అన్నారు. దాంతో అతనికి 15 నెలల జైలు శిక్ష కూడా పడింది. అంతేకాకుండా 7,000 డాలర్స్ జరిమానా కూడా విధించింది. నిజానికి, మిస్టర్ వాంగ్ ఆలోచనతో అందరూ ఆశ్చర్యపోయారు. ఫోన్‌లను ఉపయోగించడం వల్ల రోజుకు1 డాలర్ కంటే తక్కువ ఖర్చు అవుతుందని వాంగ్ చెప్పారు. ఇది కాల్ సమయంపై ఆధారపడి ఉంటుందని ఆయన అన్నారు. మొత్తంమీద, అతను విజయవంతంగా యూట్యూబ్‌ను మోసం చేసి కోట్లను కొల్లగొట్టాడు.

# పాముని మింగిన కప్ప..



సాధారణంగా కప్పలు, చిన్న చిన్న చేపలు, పురుగులను పాములు మింగడం జరుగుతుంది. కానీ ఓ కప్ప మాత్రం రొటీన్‌కు భిన్నంగా ఏకంగా పామును నోట్లో వేసుకుని కసపిస మింగేందుకు యత్నించింది. తన వద్దకు వచ్చిన పామును గుటుక్కున నోట కరచుకుని గుటకాయ స్వాహా.. చేసేపనిలో పడింది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో హల్ చల్ చేస్తోంది. మీరూ చూసేయండి.. ఈ వీడియోలో ఓ కప్ప పాము పిల్లను నోట కరచుకుని కనిపిస్తుంది. తోక భాగం నుంచి సగం మింగిన కప్ప పాము తల భాగం మాత్రం అలా వదిలేసింది. దీంతో కప్ప నోట్లో ఇరుక్కుపోయిన పాము పిల్ల లబో..దిబో.. మంటూ మెలికలు తిరుగుతూ నోరు తిరిచి అరవడం వీడియోలో చూడొచ్చు. తప్పించుకునే దారిలేక పాము అవస్థలు అన్నీఇన్నీ కావు. గజేంద్ర మోక్షం పర్వంలో మొసలి నోటికి చిక్కిన ఏనుగు మాదిరి పాము అవస్థలు పడటం వీడియోలో కనిపిస్తుంది. ఇక ఈ వీడియోకు ఇప్పటి వరకు మిలియన్లలో వీక్షణలు లక్షల్లో లైకులు రావడంతో నెట్టింట వైరల్‌గా మారింది. ఎంతైనా రొటీన్‌కు భిన్నంగా జరిగితే అదీ ఓ వింతే..

# మహిళలకు శుభవార్త... నెలకు రూ.2500




కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా అన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠం అధిరోహించగానే మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఆరోగ్యశ్రీ కింద చికిత్స చేయించుకునే పరిమితిని రూ.10 లక్షలకు పెంచారు.

### ఈ నిర్ణయాలవల్ల రేవంత్ రెడ్డిపై ప్రజల్లో సానుకూలత ఏర్పడింది.

అభయహస్తం ప్రజాపాలన పేరుతో ఊరూరా కార్యక్రమం నిర్వహించి పేదలకు సంబంధించిన డేటాను తీసుకున్నారు. దీని ఆధారంగా తామిచ్చిన 6 గ్యారెంటీల అమలుకు ప్రయత్నాలు ప్రారంభించారు. తాజాగా మహాలక్ష్మి పథకంలో భాగంగా పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తుతోపాటు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నారు. మార్చి ఒకటోతేదీ నుంచి ప్రజలకు ఇవి అందుబాటులోకి వచ్చాయి. మార్చి 11న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద 5 లక్షల రూపాయలు ఇస్తానని ముఖ్యమంత్రి ప్రకటించారు. తాజాగా మహాలక్ష్మి పథకం అమలుపై దృష్టిసారించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో ప్రస్తుతానికి దీన్ని వాయిదా వేయడం అనివార్యమైంది. ఎన్నికలు పూర్తికాగానే కొత్త పెన్షన్లు ఇవ్వడంతోపాటు ప్రస్తుతం ఉన్న పింఛన్లను రూ.4వేలకు పెంచుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళలకు రూ.2500 అందుతాయి. ఈ విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తోంది. ఎటువంటి పింఛన్లు పొందని కుటుంబాల్లోని మహిళలకు మాత్రమే నెలకు రూ.2500 అందేలా చర్యలు చేపడుతున్నారు. జులై నుంచి దీన్ని ప్రారంభించబోతున్నారు.

# కాంగ్రెస్‌కు ఓటుతోనే సమాధానం చెప్పాలి



లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తెలంగాణలోని నారాయణపేటలో పర్యటించారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో పాల్గొని ప్రసంగించారు. మోదీ గ్యారెంటీ అంటే అభివృద్ధి, భద్రత, ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్ట పెంచడం అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదేళ్లలో 3 కోట్ల ఇళ్లు కట్టించడం.. 70 ఏళ్లు పైబడిన వారికి ఉచిత చికిత్స అందించడం అని చెప్పారు. అయితే.. తాము కాంగ్రెస్ నాయకుల్లా కాదనీ.. మోదీ గ్యారెంటీ అంటే కచ్చితంగా అమలు అవుతుందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ఇప్పుడు జరగబోతున్న ఎన్నికల వేళ ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరూ ఆలోచించుకోవాలన్నారు ప్రధాని మోదీ. ఈ ఎన్నికలు దేశ భవిష్యత్‌ను నిర్ధారించే ఎన్నికలు అని అన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు లక్షల కోట్ల రూపాయలు ఇచ్చామని మోదీ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను అవినీతి ఏటీఎంల్లోకి మళ్లించారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం నిధులు ఇస్తే.. బీఆర్ఎస్ నేతలు తమ జేబులు నింపుకొన్నారని ఆరోపించారు. ఇక తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ సర్కార్‌లాగే రాష్ట్రాన్ని లూఠీ చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ హామీలను విస్మరించి.. ఫేక్ వీడియోల దుకాణం తెరిచిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ యువరాజుకి అమెరికాలో ఓ రాజగురువు ఉన్నాడనీ.. దక్షిణ భారతీయులను ఆఫ్రికన్లతో పోల్చి అవమానిస్తాడని ప్రధాని మోదీ అన్నారు. జాతి వివక్షతో మాట్లాడే కాంగ్రెస్‌కు హిందూ దేవుళ్లను పూజించడం.. అయోధ్యకు వెళ్లడం నచ్చదని ఆరోపించారు. దేశాన్ని కులాల వారీగా విభజించాలని కాంగ్రెస్ ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్లను కాపాడేందుకు తాను చౌకీదార్‌గా ఉంటానని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. అందుకు ప్రజలంతా అవినీతికి కేరాఫ్.. అభివృద్ధికి వ్యతిరేకమైన కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్‌లో బీజేపీ తరఫున పోటీ చేస్తున్న డీకే అరుణను గెలిపించాలని ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కోరారు. మహిళ అని కూడా చూడకుండా కాంగ్రెస్ డీకే అరుణ గురించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతోందనీ.. కాంగ్రెస్ నాయకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలన్నారు.

# డీబీటీ ట్రాన్స్‌ఫర్ అంశం రాజకీయంగా దుమారం రేపుతోంది.



ఏపీలో ఇప్పుడు పెద్ద చర్చే జరుగుతోంది. శుక్రవారం అంటే మే10న స్కీమ్ లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అందరూ భావించారు. కానీ ఇంకా డబ్బులు బ్యాంక్ ఖాతాల్లో జమ కాలేదు. ఏటా అందాల్సిన డబ్బులు ఈసారి ఎందుకు టైమ్‌కు అకౌంట్లలో పడలేదు? అసలు ఇంతకీ ఏం జరుగుతోంది? ఎవరు ఈ డబ్బులు లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ కాకుండా అడ్డుకుంటున్నారు? వంటి అంశాలను ఇప్పుడు తెలుసుకుందాం. డీబీటీ లబ్ధిదారులతో టీడీపీ ముఠా చెలగాటం ఆడుతోందని వైసీపీ శ్రేణులు మాట. లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని పేర్కొంటున్నారు. మే 10న లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు డీబీటీ ద్వారా జమ చేయొచ్చని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. దీని వల్ల ప్రజల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని అందరూ భావించారు. కానీ ఇంకా డబ్బులు విడుదల కాలేదు. ప్రభుత్వం అమలు చేయనీయకుండా ఈసీపై ఒత్తిళ్లు తీసుకువస్తోందని వైసీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. డీబీటీ పథకాలను అడ్డుకుంటూ ఈసీ ఉత్తర్వులను ఇవ్వాల్టి వరకూ నిలుపుదల చేస్తూ టీడీపీ ఒత్తిడి తీసుకువస్తోందని విమర్శిస్తున్నారు. నిన్న అర్ధరాత్రి హైకోర్టు తీర్పు ఉత్తర్వులు అందుబాటులోకి వచ్చాయి. ప్రభుత్వ అధికారులు హైకోర్టు తీర్పు కాపీతో ఈసీని సంప్రదించారు. క్లారిఫికేషన్ కోసం ఈసీ వద్దకు వెళ్లారు. అయితే ఇప్పటివరకూ ఈసీ నుంచి ఎలాంటి క్లారిఫికేషన్ రాలేదు. ఎన్నికల సంఘం పరిధిలో పనిచేస్తున్నందున ఎన్నికల కమిషన్ క్లారిఫికేషన్ ఇస్తే తప్ప ముందుకు వెళ్లలేమంటున్నారు అధికారులు. అందుకే ఇంకా డీబీటీ విధానంలో స్కీమ్స్ డబ్బులు లబ్ధిదారుల ఖాతాల్లో పడలేదు. మరోవైపు ఈసీ క్లారిఫికేషన్ ఆలస్యమైతే హైకోర్టు ఇచ్చిన గడువు ముగిపోతోందని లబ్ధిదారుల ఆవేదన చెందుతున్నారు. హైకోర్టు ఉత్తర్వులను అడ్డుకునేందుకు మరోవైపు కోర్టులో టీడీపీ ప్రయత్నాలు ప్రారంభించిందని వైసీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి. నవతరం పార్టీ తరఫున పరోక్షంగా కోర్టులో టీడీపీ అప్పీల్ చేసిందని, తమకు ఫిర్యాదులు వచ్చినందునే పథకాలను నిలిపేశామన్న ఈసీ చెప్పిందని, దీన్ని ఆధారంగా చూస్తే టీడీపీ బాగోతం బయటపడిందని వైసీపీ శ్రేణులు తెలిపాయి.

# అమల్లోకి కొత్త రూల్స్..



నిత్యవసరాల ధరలు రోజు రోజుకు చుక్కలనంటుతున్నాయి. మరీ ముఖ్యంగా గ్యాస్ సిలిండర్, పప్పులు, వంట నూనె వంటి వాటి ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా గ్యాస్ సిలిండర్ ధర స్థిరంగా ఉంటుంది. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని.. అన్ని పార్టీలు గ్యాస్ సిలిండర్ ధరను ప్రధాన అస్త్రంగా వాడుకున్నాయి. తాము అధికారంలోకి వస్తే గ్యాస్ ధరలు తగ్గిస్తామని విపక్షాలు ప్రకటిస్తుండగా.. ఇక అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం.. ఇప్పటికే రెండు దఫాల్లో గ్యాస్ ధరను 300 రూపాయల మేర తగ్గించింది. ప్రస్తుతం తెలంగాణ సహా చాలా రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ ధర 500 రూపాయలుగా ఉంది. దేశంలో చాలా మంది ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా అందించే సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్లను పొందుతున్నారు. దీనికి సంబంధించి ఇకపై కొత్త రూల్స్ అమల్లోకి రానున్నాయి. గ్యాస్ సిలిండర్ పొందాలంటే.. కచ్చితంగా కొన్ని రూల్స్ పాటించాలని చమురు కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. ఆ వివరాలు.. గ్యాస్ సిలిండర్ కొనుగోలుకు సంబంధించి.. చమురు కంపెనీలు కొత్త నియమాలను అమలు చేసేందుకు రెడీ అవుతున్నాయి. త్వరలోనే ఇవి అమల్లోకి రానున్నాయి. ఇకపై పీఎం ఉజ్వల యోజన సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్ పొందాలంటే.. బయోమెట్రిక్ వివరాలు, వేలి ముద్రలు, రెటీనా స్కాన్‌లు అవసరమని చమురు కంపెనీలు నిర్ణయించాయి. అంటే ప్రధాన మంత్రి ఉజ్వల పథకం కింద సబ్సిడీ కింద గ్యాస్ సిలిండర్ పొందే వారు కచ్చితంగా బయోమెట్రిక్ వివరాలు వెల్లడించాల్సి ఉంటుంది. కస్టమర్ల వాస్తవికతను ధ్రువీకరించడానికి వేలిముద్రలు కచ్చితంగా వేయాలని చమురు కంపెనీలు ఆదేశాలు జారీ చేశాయి. దీని ప్రకారం ప్రతి వినియోగదారుడు కచ్చితంగా బయోమెట్రిక్ నమోదు చేసుకోవాలి. అలానే ఫేస్ రిజిస్ట్రేషన్ కూడా చేసుకోవాలి. బయోమెట్రిక్ కోసం వినియోగదారులు ఎలక్ట్రానిక్‌గా నమోదు చేసుకోవాలి. దీని కోసం గ్యాస్ ఏజెన్సీకి వెళ్లి వేలిముద్రలు ఇవ్వాలి. సీనియర్ సిటిజనులకైతే.. గ్యాస్ ఏజెన్సీ సిబ్బందినే వారి ఇంటి వద్దకు వచ్చి బయోమెట్రిక్ వివరాలను తీసుకుంటారు. అయితే బయోమెట్రిక్ వివరాల నమోదుకు ఆఖరి తేదీ లేదు. వేలి ముద్ర నమోదు చేయకపోయినా సరే.. సిలిండర్ కొనుగోలు చేయవచ్చు. కానీ కచ్చితంగా బయోమెట్రిక్ వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది అంటున్నారు. కస్టమర్ల వాస్తవికతను ధ్రువీకరించడానికి ఈ ప్రక్రియను అమలు చేయనున్నట్లు చమురు కంపెనీలు తెలిపాయి.

# డీఆర్‌డీవోలో భారీగా అవకాశాలు




ఇటీవల కాలంలో అనేక ప్రభుత్వ రంగ కంపెనీలు నిరుద్యోగులకు అప్రెంటీస్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నాయి. వీటి ద్వారా స్టైఫండ్‌తో పాటు వర్కింగ్ ఎక్స్‌పీరియన్స్ సాధించవచ్చు. తాజాగా ఐటీఐ పాస్ అయిన వారికి ప్రముఖ రక్షణ రంగ సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. రక్షణ శాఖలో డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పనిచేసే డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీ లో అప్రెంటీస్‌షిప్ నోటిఫికేషన్ జారీ అయింది. అర్హత ఉన్నవారు అధికారిక పోర్టల్ విజిట్ చేసి మే 31లోపు దరఖాస్తు చేసుకోవాలి. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా టర్నర్, మెకానిస్ట్, వెల్డర్, కంప్యూటర్ ఆపరేటర్, ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ ఐటీఐ అప్రెంటీస్ ఖాళీలను భర్తీ చేస్తారు. డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీలో మొత్తంగా 127 ఐటీఐ అప్రెంటీస్‌షిప్ ఖాళీలను భర్తీ చేస్తారు. అందులో ఫిట్టర్ 20, టర్నర్ 8, మెషినిస్ట్ 16, వెల్డర్ 4, ఎలక్ట్రీషియన్ 12, ఎలక్ట్రానిక్స్ 4, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ 60, కార్పెంటర్ 2, బుక్ బైండర్ ఒక పోస్ట్ భర్తీ కానున్నాయి. దరఖాస్తుదారులు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ పాస్ అయి ఉండాలి. అయితే అర్హత పరీక్ష క్వాలిఫై అయిన రెగ్యులర్ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఉన్నత విద్య చదివిన విద్యార్థులు ఈ రిక్రూట్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకోకూడదు. ఒకవేళ అప్లై చేసినా, వారిని ఎంపిక చేయరు. భ్యర్థుల వయసు కనీసం 18 ఏళ్లు ఉండాలి. గరిష్టంగా 55 ఏళ్లలోపు ఉండాలి. ముందుగా అప్రెంటీస్‌షిప్ ఇండియా అధికారిక పోర్టల్ ఓపెన్ చేయాలి. హోమ్‌పేజీలోకి వెళ్లి, అప్రెంటీస్‌షిప్-2024 లింక్‌పై క్లిక్ చేసి నోటిఫికేషన్ వివరాలను పరిశీలించాలి. 'అప్లై నౌ' అనే ఆప్షన్ క్లిక్ చేసి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభించాలి. ముందుగా వ్యక్తిగత వివరాలను ఎంటర్ చేసి రిజిస్టర్ అవ్వాలి. అనంతరం రిజిస్టర్ ఐడీతో లాగిన్ అయి అప్లికేషన్ ఫారమ్ ఓపెన్ చేయాలి. అన్ని వివరాలను ఎంటర్ చేసి అప్లికేషన్ నింపాలి. అవసరమైన డాక్యుమెంట్స్ అప్‌లోడ్ చేయాలి. అప్లికేషన్ ఫీజు చెల్లించి, చివరగా ఫారమ్‌ను సబ్‌మిట్ చేయాలి. ఐటీఐ అప్రెంటీస్‌షిప్ అప్లికేషన్ ప్రాసెస్ లేదా డాక్యుమెంట్ వెరిఫికేషన్ సమయంలో కొన్ని సర్టిఫికేట్స్ తప్పనిసరిగా అవసరం అవుతాయి. యాక్టివ్ ఇమెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ (పదో తరగతి, ఐటీఐ), ఏజ్ ప్రూఫ్ సర్టిఫికేట్, ఫోటోగ్రాఫ్, డిజిటల్ సైన్, పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికేట్, క్యారెక్టర్ సర్టిఫికేట్, ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికేట్, బ్యాంక్ పాస్ బుక్ కాపీ, ఆధార్ కార్డ్, అడ్రస్ ప్రూఫ్, కాస్ట్ సర్టిఫికేట్ వంటివి తప్పనిసరిగా సబ్‌మిట్ చేయాల్సి ఉంటుంది. ముందు పదోతరగతి, ఐటీఐలో వచ్చిన మార్కుల ఆధారంగా మెరిట్ లిస్ట్ తయారు చేస్తారు. తర్వాత ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ఆధారంగా ఫైనల్ సెలక్షన్ ఉంటుంది. సెలక్ట్ అయిన వారికి హైదరాబాద్‌లోని డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీలో ట్రెనింగ్ ఉంటుంది. సంబంధిత ట్రేడ్‌లలో అప్రెంటీస్‌షిప్ ట్రెనింగ్ ఒక సంవత్సరం మాత్రమే ఉంటుంది. అప్లై చేసుకునే సమయంలో ఎటువంటి అప్లికేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. ఎంపికయ్యే అభ్యర్థులకు స్టైఫండ్ ఎంత ఉంటుందో డీఆర్‌డీవో ఇంకా ప్రకటించలేదు. 1961 అప్రెంటీస్ చట్టం ప్రకారం ఈ ట్రెనింగ్ ప్రోగ్రామ్ ఉంటుంది.

# సర్వరోగ నివారిణి మెంతులు..

మెంతుల గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. మెంతుల గురించి అందరికీ తెలుసు. చాలా రకాలుగా మనం మెంతుల్ని ఉపయోగిస్తూ ఉంటాం. వంటల్లో, పచ్చళ్లలోకి మెంతును వాడుతూ ఉంటారు. మెంతులతో వంటలే కాకుండా ఆరోగ్యాన్ని, అందాన్ని కూడా పెంచుకోవచ్చు. ఆయుర్వేదంలో కూడా మెంతులను పలు అనారోగ్య సమస్యల్ని తగ్గించేందుకు ఔషధంలా ఉపయోగించే వారు. మెంతుల్లో పలు రకాల ఔషధ గుణాలు ఉన్నాయి. ఫోలిక్ యాసిడ్, రైబోఫ్లావిన్, కాపర్, ఐరన్, క్యాల్షియం, మాంగనీస్, విటమిన్లు ఎ, బి6, సి, కె వంటివి లభిస్తాయి. మెంతుల్ని సరిగ్గా వాడారంటే.. అనేక సమస్యలు ఈజీగా తగ్గించుకోవచ్చు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను కరిగించడంలో, అధిక బరువు, డయాబెటీస్‌ను కంట్రోల్ చేయడంలో.. మెంతులు చక్కగా పని చేస్తాయి. మెంతులతో ఎలా తీసుకుంటే ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### మెంతుల్ని నానబెట్టి తీసుకుంటే..

మెంతులని రాత్రంతా నానబెట్టి.. మరుసటి రోజు ఉదయం ఖాళీ కడుపుతో తాగితే.. బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను ఈజీగా తగ్గించుకోవచ్చు. అలాగే నానబెట్టిన మెంతుల్ని కూడా పూర్తిగా నమిలి తినాలి. అలా తింటే కడుపు క్లీన్ అవ్వడమే కాకుండా.. డయాబెటీస్ అదుపులో ఉంటుంది. అంతే కాకుండా వీటిల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. మీకు వారం రోజుల్లోనే తేడా కనిపిస్తుంది.

### మొలకెత్తిన మెంతులు తింటే..

మొలెత్తిన మెంతుల్లో గెలాక్టోమన్నన్ అనే ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలోని అదనపు కొలెస్ట్రాల్‌ను గ్రహించి.. పేగుల్లో ఎండే చెడు బ్యాక్టీరియాను బయటకు పంపిస్తుంది. పొట్ట క్లీన్ అయి.. జీర్ణ సమస్యలు తగ్గుతాయి. శరీరంలో పేరుకుపోయిన బ్యాడ్ కొలెస్ట్రాల్ కూడా బయటకు పోతుంది.

### మెంతి టీ తాగితే..

### మీరు ప్రతి రోజూ మెంతి టీ తాగితే..

క్యాన్సర్ కణాలను నశింపచేస్తాయి. మీ కొలెస్ట్రాల్ లెవల్స్ అనేవి నియంత్రణలో ఉంటాయి. ఈ మెంతి టీలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఉంటాయి కాబట్టి.. చర్మానికి, జుట్టుకు, పొట్ట ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. మెంతులను దోరగా వేయించి.. పొడి చేసి పెట్టుకోండి. ఈ మెంతి పొడిని ఒక గ్లాస్ గోరువెచ్చటి నీటిలో కలుపుకుని తరచూ తాగితే మంచి ఫలితాలు ఉంటాయి. బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. వెయిట్ లాస్ కూడా అవుతారు. కడుపుకు చాలా మంచిది. పాలల్లో కూడా కలుపుకుని తాగవచ్చు. పేగులు కూడా క్లీన్ అవుతాయి. కాలేయ వ్యాధి, మూత్ర పిండాల వ్యాధులు రాకుండా చేస్తుంది. ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు బాధ్యత వహించదు.)

లిక్కర్ కేసులో కవితపై ఛార్జిషీట్ దాఖలు..

# ఈడీ ఏం ఆరోపించిందంటే..!



ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆరో అనుబంధ ఛార్జిషీటును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసింది. రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు దాఖలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత, ఇతర నిందితులపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అనుబంధ ప్రాసిక్యూషన్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌లో కవిత మరియు ఇతరులపై 224 పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసినట్లు ఈడీ వర్గాలు తెలిపాయి. ఎమ్మెల్సీ కవిత, మరో నలుగురు నిందితుల పాత్రపై శుక్రవారం దర్యాప్తు సంస్థ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఢిల్లీ మద్యం విధానం కేసులో సూత్రధారి, పాత్రధారి కవిత అని వాదనల సందర్భంగా ఈడీ కోర్టుకు తెలియజేసింది. ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని.. విచారణలో భాగంగా సప్లిమెంటరీ ఛార్జిషీట్ దాఖలు చేస్తున్నట్లు కోర్టుకు ఈడీ వెల్లడించింది. కవిత, ఛన్‌ప్రీత్ సింగ్, దామోదర్ శర్మ, ప్రిన్స్ కుమార్, అర్వింద్ సింగ్‌ల పాత్రపై సప్లిమెంటరీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మార్చి 15న కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. అనంతరం రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా 10 రోజులు ఈడీ కస్టడీకి అనుమతి ఇచ్చింది. అనంతరం జ్యుడీషియల్ కస్టడీ విధించడంతో మార్చి 26 నుంచి కవిత తీహార్ జైల్లో ఉంటున్నారు. అనంతరం సీబీఐ విచారణకు కూడా కోర్టు అనుమతి ఇచ్చింది. మే 24న కవిత బెయిల్ పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు విచారించనుంది.

## పథకాల డబ్బులు ఇవ్వకుండా టీడీపీ అడ్డు తగులుతోంది..!

నువ్వు కాదు.. మీ జేజమ్మలు వచ్చిన చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి కాలేడు అంటూ వ్యాఖ్యానించారు



మంత్రి బొత్స సత్యనారాయణ.. విజయనగరంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలు ఇంత నీచానికి దిగితాయని అనుకో లేదు.. డీపీటీ పద్దతిలో పథకాలకు డబ్బుల వేస్తే టీడీపీ అడ్డం పెట్టి లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు.. ఆన్ గోయింగ్ ప్రోగ్రామ్ లకు డబ్బులు వేస్తుంటే అడ్డు తగలడం అన్యాయమన్న ఆయన.. టీడీపీ ఎన్నికలను అడ్డుపెట్టికొని లబ్ధిదారుల ఉసురు తీసుకుంటున్నారు.. చేయూత మూడో నెలలో సమకూర్చాం.. నాలుగో నెలలో వెయ్యాలని అనుకున్నాం.. ఎన్నికల కోడ్ అని అడ్డం పెట్టారని విమర్శించారు. రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ, విద్యా దీవెన, చేయూత ఇవ్వనియ్య కుండా టీడీపీ అడ్డు తగులుతోందని మండిపడ్డారు. ఏమీ లేకుండానే ఇప్పుడే ఇలా టీడీపీ అరాచకాలు చేస్తుంటే.. ఇలాంటి వాళ్లకి ఓటేస్తే తర్వాత మరే విధంగా ఉంటుందో ఊహించలేమన్నారు మంత్రి బొత్స.. గతంలో ఎన్నికలు అవుతుండగానే పసుపు కుంకుమ పథకం ద్వారా మీరే ఇచ్చారు.. మరి ఇప్పుడెందుకు అడ్డంపడుతున్నారో అర్థం కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈసీపై మా నిరసనను తెలియజేస్తున్నాం.. ఈసీ నిష్పాక్షికంగా వ్యవహరించాలి.. ఫిర్యాదులు వస్తే మీరు తలొగ్గుతారా..? అని నిలదీశారు.. ఎన్నికల అయినాకైనా మేమే అధికారంలోకి వస్తాం.. కోర్టుకి వెళ్లైనా తెస్తాం అన్నారు. విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. అన్నం తిన్న మనిషి అయితే ఇంతగా దిగజారుతారా..? ఈ భూమి మీది కాకుండా పోతుందనే ప్రకటనలేంటి..? అని మండిపడ్డారు. నువ్వు కాదు కదా జేజమ్మలు వచ్చిన చంద్రబాబు ముఖ్యమంత్రి కాలేడంటూ పవన్ పై మండిపడ్డారు. లబ్ధిదారులకు డీపీటీ ద్వారా ఇవ్వమని రాత్రి కోర్టు ఆర్డర్ ఇస్తే.. ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకోదే.. కోర్టు అర్డర్ ను దిక్కరించి ఈసీ అడ్డం పడటం మేం నిరసిస్తున్నాం అన్నారు. వచ్చే పదిహేను రోజులలో నైనా లబ్ధిదారులకు డబ్బులు వేస్తామని చెబుతున్నాం.. తమని కాదని ఏమైనా లబ్ధిదారులకు డబ్బుకు వేస్తే సీఎస్ పై చర్యలు ఉంటాయని బెదరిస్తారా అంటూ విపక్షాలపై విరుచుకుపడ్డారు మంత్రి బొత్స సత్యనారాయణ.


## పీఓకేను ఏ శక్తి లాక్కోలేదు..
## ప్రతిపక్ష నేతల కామెంట్స్‌పై ఫైర్..



పాకిస్తాన్ ఆక్రమిక కాశ్మీర్(పీఓకే) గురించి ప్రతిపక్ష నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి ఫైర్ అయ్యారు. పీఓకేలోని ప్రతీ అంగుళం భారత్‌కే చెందుతుందని, దానిని ఏ శక్తి లాక్కోలేదని ఆయన శుక్రవారం అన్నారు. "పాకిస్తాన్ వద్ద అణుబాంబు ఉందని, దానిని గౌవరించాలని కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ చెబుతున్నారు, కొద్ది రోజుల క్రితం ఇండియా కూటమి నాయకుడు ఫరూఖ్ అబ్దుల్లా మాట్లాడుతూ.. పాకిస్తాన్‌లో అణుబాంబు ఉందని, పీఓకే గురించి మాట్లాడవద్దని అన్నారు." ఈ వ్యాఖ్యలపై అమిత్ షా మాట్లాడుతూ.. నేను ఇండియా కూటమి నేతలు, కాంగ్రెస్ నేతలకు పీఓకే భారత్‌కి చెందినదని చెప్పాలని అనుకుంటున్నానని అన్నారు. పీఓకేని భారత్‌కి చెందినదని, ఏ శక్తి దాన్ని లాక్కోలేదని శుక్రవారం జార?ండ్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఏం జరిగిందో తెలియడం లేదని, పీఓకే భారత్‌లో భాగమని పార్లమెంట్‌లో ఏకగ్రీవ తీర్మానం చేసిన తర్వాత, ఇప్పుడు పీఓకేపై ప్రశ్నలు గుప్పిస్తున్నారని, అణుబాంబుల గురించి ప్రస్తావిస్తున్నారని మండిపడ్డారు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటేయాలని, జార?ండ్‌లో జేఎంఎం-కాంగ్రెస్ కూటమి అవినీతిలో మునిగిపోయిందని ఆయన ఆరోపించారు. జేఎంఎం కూటమి భూ కుంభకోణం, మైనింగ్ స్కామ్, ఉపాధిహామీ స్కామ్, మద్యం కుంభకోణంలో మునిగిపోయిందని, పేద ప్రజల సొమ్మును దోచుకునేందుకు వారిని బీజేపీ అనుమతించబోదని అమిత్ షా అన్నారు. జేఎంఎం-కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి కాంగ్రెస్ 70 ఏళ్లు అడ్డంకులు సృష్టించిందని, అయితే ప్రధాని మోడీ ఐదేళ్లలో గుడి కట్టారని, రాహుల్ బాబా తన ఓటు బ్యాంకుకు భయపడి రామమందిర శంకుస్థాపనకు రాలేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో ఏ గిరిజనుడిని కూడా రాష్ట్రపతిని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.


## శరద్ పవార్, ఉద్ధవ్ థాకరేలపై ప్రధాని విసుర్లు

లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోడీ మహారాష్ట్రలో పర్యటించారు. ఈ సందర్భంగా



శరద్ పవార్, ఉద్ధవ్ థాకరేలపై విరుచుకుపడ్డారు. ఆ రెండు పార్టీలు.. నకిలీ పార్టీలుగా అభివర్ణించారు. మహారాష్ట్రలోని నందుర్‌బార్‌లో శుక్రవారం లోక్‌సభ ఎన్నికల ర్యాలీలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని ప్రసంగించారు. నందుర్‌బార్ లోక్‌సభ స్థానానికి మే 13న పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఆ నియోజకవర్గంలో మోడీ పర్యటించారు. మనుగడ కోసం ప్రాంతీయ పార్టీలను కాంగ్రెస్‌లో విలీనం చేయవచ్చని శరద్ పవార్ సూచించారని.. ఈ నేపథ్యంలో శరద్ పవార్, థాకరేలు తమ పార్టీలో చేరాలని ప్రధాని మోడీ సూచించారు. శరద్ పవార్, శివసేన (యూబీటి) చీఫ్ థాకరేలిద్దరూ అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే వర్గాల్లో చేరాలన్నారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత 'నకిలీ ఎన్సీపీ, శివసేన'లు కాంగ్రెస్‌లో విలీనానికి సిద్ధమయ్యాయని మోడీ ఎద్దేవా చేశారు. బారామతిలో ఎన్నికల తర్వాత మహారాష్ట్రకు చెందిన ఒక సీనియర్ నాయకుడు చాలా టెన్షన్ పడుతున్నారని మోడీ వ్యాఖ్యానించారు. చిన్న పార్టీలను కాంగ్రెస్‌లో విలీనం చేయాలని ప్రకటన చేశారని గుర్తుచేశారు. పలువురి నేతలతో సంప్రదించిన తర్వాతే ఈ ప్రకటన చేసి ఉంటారని కచ్చితంగా అనుకుంటున్నట్లు తెలిపారు. గౌరవప్రదంగా ఉండానికి.. మీ కలలు నెరవేర్చుకోవడానికి ఏక్‌నాథ్ షిండేతో చేతులు కలపాలని మోడీ సూచించారు. బారామతికి మూడో విడతలో.. అనగా మే 7న పోలింగ్ జరిగింది. ఇక్కడ శరద్ పవార్ కుమార్తె సుప్రీయ.. అజిత్ పవార్ సతీమణి బరిలో నిలబడ్డారు. నందుర్‌బార్ స్థానంలో కాంగ్రెస్‌కు చెందిన గోవాల్ పదవీ, బీజేపీ నుంచి హీనా గవిని పోటీ చేస్తున్నారు. ఈ నియోజకవర్గానికి మే 13న నాలుగో దశలో పోలింగ్ జరగనుంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి.

# హరిత ఆర్థికం సమ్మిళితమేనా




హరిత ఆర్థిక వ్యవస్థలుగా శీఘ్రగతిన పరివర్తన చెందేందుకు ప్రపంచ దేశాలు ఆరాటపడుతున్నాయి. ఇంధన వ్యవస్థలలో బొగ్గు, గ్యాస్‌కు ప్రత్యామ్నాయంగా పునరుద్ధరణీయ పవన, సౌరశక్తి వనరులనుబీ రవాణా రంగంలో పెట్రోలియం ఉత్పత్తులకు బదులుగా విద్యుత్‌ను, పరిశ్రమలలో శిలాజ ఇంధనాలకు మారుగా హైడ్రోజన్‌ను ఉపయోగించుకునే దిశగా ప్రపంచ దేశాలన్నీ చురుగ్గా చర్యలు చేపడుతున్నాయి. అడ్డూ అదుపు లేకుండా భూ తాపం తీవ్రమవుతుండడం, తత్పర్యవసానంగా వాతావరణ వైపరీత్యాలకు కారణమవుతున్న కర్బన ఉద్గారాలను నియంత్రించేందుకు, ఇంధన వ్యవస్థలు, రవాణా రంగం, వస్తూత్పత్తి కార్యకలాపాలలో చోటు చేసుకుంటున్న మౌలిక మార్పులు దోహదం చేయగలవని ప్రభుత్వాలు ఆశిస్తున్నాయి. హరిత ఆర్థిక వ్యవస్థ దిశగా ప్రపంచ దేశాలు మరింత వేగంగా, సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన బృహత్ చర్యలతో పురోగమించవలసి ఉందనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే కొత్త హరిత ప్రపంచానికి మనం తీసుకువెళ్లే (వనరుల వినియోగ, ఉత్పాదక కార్యకలాపాల నిర్వహణ) విధానాలు, పద్ధతులు ఎలా ఉండనున్నాయి? అవి హరిత ఆర్థిక వ్యవస్థ లక్ష్యాల పరిపూర్తికి తోడ్పడుతాయా? సహజ వనరులను ఉపయోగించుకోవడంలో మనం అనుసరిస్తున్న పాత పద్ధతులలో స్వతస్సిద్ధంగా పలు సమస్యలు ఉన్నాయి. ఇవి సామాజిక, పర్యావరణ వ్యవస్థలను ప్రతికూలంగా, మరింత కచ్చితంగా చెప్పాలంటే విధ్వంసకరంగా ప్రభావితం చేస్తున్నందునే హరిత ఆర్థిక కార్యకలాపాలలో సైతం మనం పాటించే పద్ధతుల గురించి ప్రశ్నించడం అనివార్యమయింది. ఖనిజాల వెలికితీతనే తీసుకోండి- బొగ్గు, ఇనుము, అల్యూమినియం మొదలైన ఖనిజాలు మన ఆర్థిక వ్యవస్థలకు మౌలిక అవసరాలు. అయితే భూగర్భం నుంచి వాటి వెలికితీత పర్యావరణ విధ్వంసానికి దారితీస్తోంది. భారత్‌లో ఈ ముడి పదార్థాలు అడవుల కింద, వన్యప్రాణుల ఆవాస ప్రదేశాలలోను, గిరిజన ప్రాంతాలలో ఉన్నాయి. పర్యావరణ భద్రతకు, ప్రజా శ్రేయస్సుకు హాని వాటిల్లకుండా ఆ సహజ సంపదను ఉపయోగించుకోవడం ఎలా? ఇదొక విపత్కరమైన పరిస్థితి. వనరుల విపత్తు అనేది సంపద్వంత భూములు, పేద ప్రజలకు సంబంధించిన సమస్య. మన ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి అవసరమైన ఖనిజాలను సమకూర్చుకునేందుకు మనం అడవులను నరికివేస్తున్నాంబీ స్థానిక జనసముదాయాలను నిర్వాసితులను చేస్తున్నాము. ఖనిజాల వెలికితీత అనేది మనం అనుసరిస్తున్న ఆర్థికాభివృద్ధి నమూనాలో చాలా కీలకమైన కార్యకలాపం. దానివల్ల ప్రభుత్వాలకు గణనీయమైన ఆదాయం సమకూరుతున్నది. అయితే ఆ సహజ వనరులు ఉన్న ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజలు ఆ వనరుల నుంచి అతి తక్కువగా, అదీ అరుదుగా మాత్రమే లబ్ధి పొందుతున్నారు. ఇది నిజంగా ఒక విషాదం. విధ్వంసకర వాతావరణ మార్పుకు దారితీస్తున్న కాలుష్యకారక వాయువుల ఉద్గారాలు మాత్రమే మన సమస్యలకు ప్రధాన కారణం కాదు సుమా! కొత్త హరిత ప్రపంచానికి మనం తీసుకువెళ్లే (వనరుల వినియోగ, ఉత్పాదక కార్యకలాపాల నిర్వహణ) విధానాలు, పద్ధతులు ఎలా ఉండనున్నాయని ప్రశ్నించాను కదా. ఎందుకో వివరిస్తాను. కొత్త హరిత ఆర్థిక వ్యవస్థలో ప్రపంచానికి అవసరమైన ఖనిజాలు భిన్నమైనవి- లిథియం, నికెల్, కాపర్, కోబాల్ట్, గ్రాఫైట్ మొదలైనవి. అయినప్పటికీ అరణ్యాల కింద, ఆదివాసీలు, నిరుపేదలు నివశించే ప్రాంతాలలో లభ్యమయ్యే ఖనిజాలు సైతం అత్యంత అవసరమైనవే. ఇది మన దేశంలోనే కాదు, ప్రపంచ దేశాలన్నిటా వాస్తవమే. అమెరికాలో 97శాతం నికెల్, 89శాతం కాపర్, 79 శాతం లిథియం, 68 శాతం కోబాల్ట్ నిల్వలు నేటివ్ అమెరికన్ రిజర్వేషన్స్ (అమెరికా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించిన దేశీయ అమెరికన్ ఆదివాసీ జాతి పాలనలో ఉన్న భూములు)లో ఉన్నాయని న్యూయార్క్‌లోని మార్కెట్ కన్సల్టెన్సీ ఎమ్ఎస్‌సి పేర్కొంది. లాటిన్ అమెరికా నుంచి ఆఫ్రికా, ఆసియా దాకా అంతటా ఇదే పరిస్థితి ఉన్నది. భారత్‌లో ఖనిజాల వెలికితీత పర్యావరణానికి నిరపాయకరంగా, సామాజిక శ్రేయస్సుకు తోడ్పడే విధంగా ఉండేలా భారత్‌లో చాలా కాలంగా పోరాటాలు చేస్తున్నాం. అయితే సమస్యలకు కార్యసాధక పరిష్కారాలు లభించడం లేదు. చాలా సంవత్సరాల క్రితం సమతా (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ప్రభుత్వేతర సంస్థ. ఆదివాసేతరులు ఇచ్చిన భూమిని గురించి సుప్రీంకోర్టులో కేసు వేసి గెలిచింది. ఆ భూములు ఆదివాసులకే చెందుతాయనేది సుప్రీంకోర్టు తీర్పు సారాంశం) కేసు తీర్పులో గిరిజనుల భూములలో మైనింగ్ కార్యకలాపాలు, గిరిజనుల భాగస్వామ్యం లేకుండా జరగకూడదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. గనుల వ్యాపారంలో గిరిజనులు సమాన వాటాదారులుగా ఉండితీరాలనేది ఆ తీర్పు స్పష్టీకరించింది. అయితే అలా జరిగిందా? సమాధానం స్పష్టమే. ఆ తరువాతనే, మైనింగ్ కార్యకలాపాల నుంచి సమకూరే ఆదాయంలో ఆదివాసులకూ వాటా కల్పించే ప్రయత్నం జరిగింది. నిజానికి మైనింగ్ కార్యకలాపాలు జరుగుతున్న ప్రాంతాలలోని ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ఉనికి లోకి వచ్చిన డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డిఎమ్ఎఫ్) గనుల వ్యాపారంలో ఆ జన సముదాయాలను భాగస్వాములు చేసేందుకు కృషి చేసింది. అయితే ఈ సత్ప్రయత్నం పెద్దగా ఫలించలేదు. ఖనిజాల అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేసి, వారి అభ్యున్నతికి తోడ్పడాలనే సత్సంకల్పం అంతిమంగా ఖనిజాలపై అదనపు సెస్ విధింపుగా పరిణమించింది! ఈ పన్ను ద్వారా సమకూరిన ఆదాయాన్ని డిఎమ్ఎఫ్‌కు జమ చేశారు. అయితే ఆ సొమ్మును, ప్రభుత్వం తాను అభివృద్ధి పనులుగా పరిగణించిన వాటికి, ఖనిజాలను కనుగొన్న ప్రాంతాల ప్రజల భాగస్వామ్యం లేకుండానే ఖర్చు చేసేందుకు ఉపయోగించింది. పర్యావరణ, అటవీ సంబంధిత అనుమతుల విషయంలో కూడా ఇదే పరిస్థితి ఉన్నది. ఈ ప్రాజెక్టులను ఆమోదించడం లేక ఆమోదించక పోవడంపై స్థానిక జనసముదాయాలకు హక్కు ఉండేలా చేయడమేది ఒకప్పుడు లక్ష్యంగా ఉండేది. అయితే స్థానికుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవడమనేది రానురాను తగ్గిపోయింది. అభివృద్ధి సాధన పేరిట స్థానికుల మాటను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారు. అభివృద్ధి ప్రాజెక్టులపై స్థానికుల అభిప్రాయాలు, అభ్యంతరాలను విధిగా పరిగననలోకి తీసుకోవాలనే నిబంధనను చిత్తశుద్ధితో అమలుపరిచినట్టయితే సామాజికంగా సమ్మిళిత, పర్యావరణ పరంగా న్యాయమైన, భద్రమైన భవిష్యత్తును నిర్మించేందుకు దోహదం జరిగి ఉండేది. ఇప్పుడు మళ్లీ ప్రశ్న ఏమిటంటే భూతాపాన్ని పెంచని అధునాతన శిలాజేతర ఇంధనాల ఆధారిత హరిత ఆర్థికంలో, స్థానిక ప్రజలకు మేలు జరిగేలా వివాదాలను పరిష్కరించడానికి దోహదం చేసే నిబంధనలను ప్రభుత్వాలు రూపొందిస్తాయా? పరివర్తన ఆరాటంలో అవే పాత పద్ధతులను మరింత లోపభూయిష్టంగా ఆచరిస్తాయా? వాస్తవమేమిటంటే శిలాజ ఇంధనాల ఆధారిత పాత ఆర్థిక వ్యవస్థ సృష్టించిన సంపద నుంచి అత్యధిక ప్రజలు ఏ మాత్రం లబ్ధి పొందలేదు. మరి అధునాతన శిలాజేతర ఇంధనాల ఆధారిత కొత్త ఆర్థికం పర్యావరణ సమతుల్యతను కాపాడే, సామన్యుల శ్రేయస్సుకు హామీ పడే సమ్మళిత సమాజ నిర్మాణానికి దారి తీస్తుందా? అలా కాని పక్షంలో కొత్త ఆర్థికం కొత్తదీ కాదు, హరితమైనదీ కాదు.

# కమీషన్ల కాళేశ్వరాన్ని ఎంతకని సమర్థిస్తారు

ఏప్రిల్ 25, 2024 రోజున ఆంధ్రజ్యోతి దినపత్రికలో వీరమల్ల ప్రకాష్ రాసిన వ్యాసం 'కాళేశ్వరంపై అకారణంగా విషం చిమ్ముతారు ఎందుకు?' శీర్షికన ప్రచురితమైంది. ఈ వ్యాసంలో ప్రకాష్ తెలంగాణలో ఎత్తిపోతల ప్రాజెక్టును నేను వ్యతిరేకిస్తున్నట్టు ప్రస్తావించడం చూస్తే కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో జరిగిన అవకతవకల పైనుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నట్టు స్పష్టమవుతుంది. అదేవిధంగా కేవలం ఖర్చులు - ప్రయోజనాల నిష్పత్తి కోణంలో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును నేను వ్యతిరేకిస్తున్నట్టుగా ప్రకాష్ చెప్పడం పూర్తిగా అవాస్తవం. నేను రాసిన వ్యాసాల్లో కేవలం ఖర్చులు - ప్రయోజనాల నిష్పత్తి ఆధారంగా ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకోవాలని చెప్పలేదు. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన కంట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ (కాగ్) తన నివేదికలో స్పష్టంగా చెప్పింది. ఈ ప్రాజెక్టుపై ఖర్చు పెట్టే ప్రతి వంద రూపాయలకు కేవలం 52 రూపాయల ప్రయోజనం మాత్రమే లభిస్తుందని వెల్లడించింది. నేను ఇంతకుముందు రాసిన వ్యాసాల్లో సాంకేతిక సంక్లిష్టత, పర్యావరణ ముప్పు, నిర్మాణంలో నాణ్యత లోపం, ఉద్దేశపూర్వకంగా స్వప్రయోజనాల కోసం ప్రాజెక్టు ఖర్చును విపరీతంగా పెంచడం, ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే ప్రయోజనాలకు మించి నిర్వహణ ఖర్చులు ఎక్కువగా ఉండి అవి తెలంగాణ అభివృద్ధికి అడ్డుగోడగా నిలిచే పరిస్థితి... ఈ వాస్తవాలను ప్రస్తావించాను. భవిష్యత్తులో ఈ కాళేశ్వరం ప్రాజెక్టును ఇక ముందుకు తీసుకోకపోవడం ఆపి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నాను. ప్రకాష్ తన వ్యాసంలో అమెరికాలోని కొలరాడో నదిపై కట్టిన హూవర్ డ్యాము, ఈజిప్టులో నైలు నదిపై నిర్మించిన ఆస్వాన్ డ్యాము, చైనాలో యాంగ్జీ నదిపై నిర్మించిన త్రీ గార్జెస్ డ్యామ్‌లను ప్రస్తావిస్తూ కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టును సమర్థించే ప్రయత్నం చేశాడు. ఒక మామిడిపండును రేగుపండుతో పోల్చినట్లు ఉంది ప్రకాష్ చేసిన ప్రయత్నం. ఎందుకంటే చైనా, ఈజిప్టు, అమెరికాల్లో నిర్మించిన ఈ ప్రాజెక్టులు గ్రావిటీ ఆధారంగా కేవలం ఉపరితల కాలువల ద్వారా వ్యవసాయానికి నేరుగా నీరు అందించే ప్రాజెక్టులు. అంటే ప్రస్తుతం మన నాగార్జునసాగర్ ప్రాజెక్టు, జూరాల ప్రాజెక్టు వంటివి. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు విషయానికొస్తే ఇది పూర్తిగా ఎత్తిపోతల ద్వారా పనిచేసే ప్రాజెక్టు. ప్రకాష్ ఇలా ఏ విధంగా పొంతనలేని పోలికతో నేను భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు వ్యతిరేకమనే భావన కలిగించే ప్రయత్నం చేశాడు. అంతేకాకుండా మన దేశంలో, మన రాష్ట్రంలో ఉన్న గ్రావిటీ ఆధారిత ప్రాజెక్టులైన బాక్రానంగల్, తుంగభద్ర, హిరాకుడ్, నాగార్జునసాగర్ లాంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను ప్రస్తావించకుండా, తెలంగాణ ప్రజలకు చైనా అమెరికా ఈజిప్టులలో నిర్మించిన ప్రాజెక్టులపై అవగాహన లేదని భావించి, ఉద్దేశపూర్వకంగా ఏ మాత్రం పోలిక లేకుండానే ఈ భారీ నీటిపారుదల ప్రాజెక్టులతో కాళేశ్వరం ప్రాజెక్టును పోల్చారు. ఇంకా



తెలంగాణ ప్రజలు అమాయకులనే భావనలోనే కేసీఆర్ భజన మండలి ఉన్నట్టు దీన్నిబట్టి అర్థమవుతుంది. ఏప్రిల్ 11, 2024న ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన నా వ్యాసం 'కాళేశ్వరానికి ఒక పాత రష్యన్ ప్రాజెక్టు గుణపాఠం'లో రెండు ఎత్తిపోతల ప్రాజెక్టుల మధ్య ఉన్న పోలికలను ప్రస్తావించాను. పూర్వపు సోవియట్ యూనియన్ తలపెట్టిన భారీ నదీ జలాల మరలింపు ప్రాజెక్టును నిలిపివేయడానికి ఆనాటి సోవియట్ యూనియన్ ప్రణాళిక సంఘం స్పష్టంగా చెప్పిన మూడు కారణాలు ఏమిటంటే- సాంకేతికంగా ఈ ప్రాజెక్టు చాలా సంక్లిష్టమైనదని, పర్యావరణానికి పెద్ద ముప్పని, ఇంకా ఆర్థికంగా భారమని. కానీ ప్రకాష్ ఏప్రిల్ 25, 2024న ఆంధ్రజ్యోతిలో ప్రచురించిన తన వ్యాసంలో ఈ రష్యన్ నదీ జలాల మరలింపు ప్రాజెక్టును రాజకీయ కారణాలవల్ల మూసివేసినట్టుగా తన ఊహాగానంతో సృష్టించిన కారణాలను చెప్పుకొస్తూ, ఆ అనుభవాలు కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టుకు వర్తించవని చెప్పే ప్రయత్నం చేశారు. ఇది ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు. అంతేగాక నా వ్యాసంలో స్పష్టంగా తెలిపినట్టు ఈ పూర్వపు సోవియెట్ యూనియన్ భారీ నది జలాల మరలింపు ప్రాజెక్టు 1986లో పూర్తిగా మూసివేసిన తర్వాత ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఇలాంటి భారీ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మాణానికి పూనుకోలేదు. దీనికి ప్రధాన కారణం సోవియెట్ యూనియన్ అనుభవాలు. కానీ ఈ విషయాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నంలో భాగంగా ప్రకాష్ పోలిక లేని అమెరికా, ఈజిప్ట్, చైనాల్లోని గ్రావిటీ ఆధారిత భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులను కాళేశ్వరం ఎత్తిపోతల పథకంతో పోల్చారు. ఈ సందర్భంగా నీటిపారుదల ప్రాజెక్టులలో భారతదేశం ఇతర ఆసియా దేశాలకు ఏ విధంగా దిక్సూచి అయిందో తెలుసుకోవడం అవసరం. 1947లో స్వాతంత్ర్యం అనంతరం మన దేశంలో మొత్తం నీటిపారుదల కింద ఉన్న నికర విస్తీర్ణం కేవలం ఐదు కోట్ల ఎకరాలు మాత్రమే. ఈ విస్తీర్ణం కూడా దాదాపు ఎక్కువ శాతం చెరువులు, బావుల కింద ఉండేది. స్వాతంత్ర్యానంతరం భారతదేశం పేదరికం, ఆహార కొరత, కరువు, నిరుద్యోగం లాంటి సమస్యలతో కొట్టుమిట్టాడుతూ ఉండేది. వీటి పరిష్కారంలో భాగంగా తొలి ప్రధాని నెహ్రూ మొదటి మూడు పంచవర్ష ప్రణాళికలలో (1951-1966) భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి 1960వ దశకంలోనే ఏడు భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మించి దేశానికి అంకితం చేసిన సంగతి తెలిసిందే. ఆ తదనంతరం ఇదే పరంపరని కొనసాగిస్తూ వివిధ భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులను 1985 వరకు నిర్మించారు. మొత్తం దేశంలో ఉన్న జాతీయ హోదాతో కూడిన 16 భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, మరో వంద మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులన్నీ దాదాపుగా 1951 నుండి 1980 మధ్యకాలంలో నిర్మించినవే. ఇవేగాక దాదాపుగా మరో 4000 చిన్న తరహా ఇరిగేషన్ ప్రాజెక్టులను వివిధ రాష్ట్రాలలో ఇదే కాలంలో నిర్మించారు. వీటి ఫలితంగా దేశంలో నికరంగా నీటిపారుదల విస్తీర్ణం 2014 నాటికి 17 కోట్ల ఎకరాలకు చేరింది. ఆహార ధాన్యాలు ఉత్పత్తి 6 రెట్లు పెరిగి, పేదరికం గణనీయంగా తగ్గి, ఆహార భద్రతను సాధించాం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావడం ప్రత్యక్షంగా చూసాం. నెహ్రూ అభివృద్ధి విధానంలో భాగంగా నిర్మించిన భారీ ఇరిగేషన్ ప్రాజెక్టుల ప్రయోజనాలను చూసి 1965 తరువాత ఆసియా ఖండంలో వివిధ దేశాలు నీటిపారుదల ప్రాజెక్టులపై దృష్టి సారించి కొత్త ప్రాజెక్టులు నిర్మించారు. ఉదాహరణకు థాయిలాండ్, వియత్నాం, ఇండోనేషియా లాంటి ఆగ్నేయ ఆసియా దేశాల్లోనూ, ప్రకాష్ ప్రస్తావించిన చైనాలోని యాంగ్జీ నదిపై త్రీ గార్జెస్ డ్యాము (1994 నుండి 2003), ఈజిప్ట్‌లో నైలు నదిపై ఆస్వాన్ డ్యాము (1960 నుండి 1970) లాంటివి నిర్మించారు. ఈ విధంగా మన దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ నిర్మించిన అన్ని భారీ ఇరిగేషన్ ప్రాజెక్టులు గ్రావిటీ ఆదారిత భూమి ఉపరితల కాలువల ద్వారా నేరుగా వ్యవసాయానికి నీరు అందించే విధంగా మాత్రమే నిర్మించారు. ప్రపంచంలో ఎక్కడ కూడా కాళేశ్వరం లాంటి భారీ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్మించలేదు. ఇలా మన దేశంలోనూ, ఇతర దేశాల్లోనూ ఉన్న పూర్వ అనుభవాలను పరిగణించకుండా, ముఖ్యంగా పూర్వపు సోవియట్ భారీ నది జలాల మరలింపు ప్రాజెక్టు గుణపాఠాలను పూర్తిగా విస్మరించి, సొంత ఇంజనీర్ల నిపుణుల కమిటీ సిఫార్సులను తుంగలో తొక్కి కేవలం స్వప్రయోజనాలు, కమీషన్ల కోసం మాత్రమే ఈ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించారు. ఈ ప్రాజెక్ట్ భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధికి పెద్ద అడ్డు గోడగా మారే ప్రమాదం ఉంది. ఈ అడ్డుగోడను ఎంత త్వరగా తొలగించుకుంటే తెలంగాణ అభివృద్ధికి అంత ఆర్థిక వనరుల కొరత తగ్గుతుంది.

# భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది



హైదరాబాద్: గత పదేళ్లలో ఎంపీలకు నిరసన తెలిపే హక్కు కూడా లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. పార్లమెంట్‌లో విపక్ష ఎంపీలు మాట్లాడితే వెంటనే సస్పెండ్ చేశారని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లో ఏర్పాటుచేసిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడారు. ఆధారాలు, చార్జిషీట్, విచారణ లేకుండానే విపక్ష నేతలను జైల్లో పెట్టారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయి నేతల పరిస్థితే ఇలాఉంటే.. సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రతిపక్షాలనే కాకుండా మీడియా సంస్థలను కూడా బెదిరించారని ఆక్షేపించారు. " ప్రభుత్వాన్ని నిలదీస్తే.. ఈడీ, సీబీఐ, ఐటీ సంస్థలను పంపించి బెదిరించారు. సాక్షాత్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ప్రెస్‌మీట్ పెట్టి పరిస్థితి ఎలా ఉందో వివరించారు. భాజపా పాలనలో ప్రజాస్వామ్యం, వాక్‌స్వేచ్ఛ ప్రమాదంలో పడింది. ఆర్థిక విధానాల్లోనూ మోదీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. 70 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగం 40 శాతానికి పెరిగింది. నిత్యావసర ధరలు విపరీతంగా పెరగడంతో పేదలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్నారు. కానీ, అన్నదాతలు తీవ్రంగా నష్టపోయారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా నల్ల సాగుచట్టాలు తెచ్చారు. కొన్ని నెలలపాటు రైతులు తీవ్రమైన ఆందోళన చేశాక.. వాటిని రద్దు చేశారు. కేంద్ర ప్రభుత్వంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే భర్తీ చేయలేదు. అగ్నివీర్ పథకం దేశ రక్షణకు ప్రమాదకరం. గతంలో ఏ ప్రధాని కూడా మోదీ అంతలా దిగజారి మాట్లాడలేదు. పదేళ్లలో ఏం చేశారో చెప్పడం లేదు. మళ్లీ గెలిస్తే ఏం చేస్తారో చెప్పటం లేదు. మోదీ సర్కార్ తెలుగు రాష్ట్రాలకు గత పదేళ్లుగా ఇచ్చిందేమీ లేదు. తెలంగాణ, ఏపీ మధ్య బుల్లెట్ రైలు ఉండాలని కేంద్రాన్ని ఎన్నోసార్లు కోరాను. అసలు దాని గురించి ప్రస్తావనే లేదు. భాజపా నేతలకు తెలంగాణలో ఓట్లు అడిగే అర్హత కూడా లేదు" అని ఉత్తమ్ అన్నారు.

# జనం పోటెత్తి.. జాతర హోరెత్తి



నేతలు బహూకరించిన గదతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ. చిత్రంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకుల హర్షాతిరేకాల నడుమ సరూర్‌నగర్ స్టేడియంలో గురువారం రాత్రి ఆ పార్టీ నిర్వహించిన జన జాతర సభ విజయవంతమైంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన డంతో వేల సంఖ్యలో కార్యకర్తలు తరలొచ్చారు. కాంగ్రెస్ అగ్రనేతలు దీపా దాస్ మున్షీ, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, వేం నరేందర్‌రెడ్డితోపాటు పాటు చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి ఎంపీ అభ్యర్థులు జి.రంజిత్‌రెడ్డి, పట్నం సునీతారెడ్డి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. రాహుల్‌గాంధీకి జనం చప్పట్లతో స్వాగతం పలికారు. తెలంగాణలో ప్రతి కుటుంబంలో ఒక మహిళకు ఏటా రూ.లక్ష బ్యాంకులో వేస్తామన్నప్పుడు హర్షం వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని రాహుల్ తన సెల్‌ఫోనులో చిత్రీకరించారు.

### తరలివచ్చిన పార్టీ శ్రేణులు, అభిమానులు

జనజాతర సభలో ప్రధాన ద్వారం నుంచి కాకుండా అరకిలోమీటర్ దూరంలో వెనుక గేటు నుంచి పంపడంతో నేతలు, ప్రజలు ఇబ్బందిపడ్డారు. వేదికపై చల్లానర్సింహారెడ్డి అధ్యక్షత వహించగా మధుయాస్కీగౌడ్, మల్‌రెడ్డి రాంరెడ్డి, రామ్మోహన్‌గౌడ్, భాస్కర్‌రెడ్డి, కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, వజీర్ ప్రకాశ్‌గౌడ్ ఉన్నారు. సభ అనంతరం కార్యకర్తలు ఒక్కసారిగా వీఐపీగేటు నుంచి దూసుకొచ్చారు. మెట్ల కోసం ఏర్పాటు చేసిన ఓ చెక్క విరిగింది. ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. మఫ్టీలో ఉన్న పోలీసులు కార్యకర్తలను నెమ్మదిగా బయటకు పంపించారు. ఈ క్రమంలో పలువురి ఫోన్లతోపాటు బంగారు వస్తువులు చోరీకి గురయ్యాయి.

## కదులుతున్న మెట్రోలో బాలుడిపై లైంగిక వేధింపులు

కదులుతున్న మెట్రో లోనే బాలుడిపై ఓ వ్యక్తి లైంగిక వేధింపులకు దిగాడు. ఈ సంఘటన దిల్లీ లో చోటుచేసుకుంది. గత శుక్రవారం మెట్రోలో ప్రయాణిస్తుండగా తోటి ప్రయాణికుడు తనని లైంగికంగా వేధించినట్లు 16 ఏళ్ల బాలుడు ఎక్స్ (ట్విటర్) వేదికగా వరుస పోస్టులు పెట్టాడు. తన ప్రైవేట్ భాగాలను తాకడానికి సదరు వ్యక్తి ప్రయత్నించాడని, మెట్రో రైళ్లు మారే క్రమంలోనూ తనను వెంబడించాడని తెలిపాడు. దిల్లీలోని రాజీవ్ చౌక్ మెట్రో స్టేషన్‌లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పేర్కొన్నాడు. దీనికి సంబంధించి విచారణ చేపట్టిన పోలీసులు.. నిందితుడు 28 ఏళ్ల జితేందర్ గౌతమ్‌గా గుర్తించారు అరెస్టు చేశారు. డిగ్రీ పూర్తి చేసిన నిందితుడు.. ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని పట్టుకోవడానికి ఇద్దరు ఇన్‌స్పెక్టర్ల నేతృత్వంలో మెట్రో సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (మెట్రో) రామ్‌గోపాల్ నాయక్ తెలిపారు. రాజీవ్ చౌక్ నుంచి జహంగీర్ పురి స్టేషన్‌ల మధ్య ఉన్న 15 మెట్రో స్టేషన్‌లలోని పలు సీసీటీవీ ఫుటేజీలను పోలీసులు పరిశీలించారు. ఈ క్రమంలో జహంగీర్ పురి స్టేషన్‌లో నిందితుడు దిగిపోయినట్లు గుర్తించారు. అనంతరం నిందితుడి ట్రావెల్ హిస్టరీని పరిశీలించగా, అతడు కౌశాంబి మెట్రో స్టేషన్‌లో ఎక్కినట్లు గుర్తించారు. రెండు బృందాలుగా విడిపోయిన పోలీసులు.. వాయువ్య దిల్లీలోని ఓ ప్రాంతంలో గురువారం అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడికి ఎలాంటి నేరచరిత్ర లేదని, పలు కోణాల్లో విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. ఐపీసీ సెక్షన్ 355, పోక్సో సెక్షన్ 8 కింద కేసులు నమోదుచేసినట్లు రాజీవ్ చౌక్ మెట్రో పోలీసులు తెలిపారు.

## రన్‌వేపై పేలిన బోయింగ్ విమానం టైరు..!



ఇంటర్నెట్ డెస్క్: తుర్కియేలోని ఓ విమానాశ్రయంలో భారీ ప్రమాదం తప్పింది. ఓ బోయింగ్ 737 విమానం ల్యాండింగ్ సమయంలో ముందు టైరు పేలిపోయి రన్‌వే పైనే నిలిచిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాద సమయంలో విమానంలో సిబ్బందితో కలిపి మొత్తం 190 మంది ప్రయాణికులు ఉన్నట్లు తుర్కియే అధికారులు వెల్లడించారు. జర్మనీలోని కొలోన్ నుంచి తుర్కియేలోని అంటాల్యాకు కొరెండన్ సంస్థకు చెందిన విమానం చేరుకుంది. రన్‌వేపై దిగుతోన్న సమయంలో ముందు ల్యాండింగ్ గేర్ విభాగం దెబ్బతింది. టైరు పేలి అక్కడే ఆగిపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విమానంలో 184 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. వారిలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని తుర్కియే రవాణాశాఖ మంత్రి అబ్దుల్ ఖాదిర్ పేర్కొన్నారు. అప్రమత్తమైన ఎయిర్‌పోర్టు సిబ్బంది ప్రయాణికులందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు తెలిపారు. ఆ రన్‌వేను తాత్కాలికంగా మూసివేసిన అధికారులు.. విమానాలను సమీప ఎయిర్‌పోర్టులకు మళ్లించారు. దీనికి ఒకరోజు ముందు.. ఇస్తాంబుల్‌లోనూ ఈ తరహా ఘటన చోటుచేసుకుంది. ఫెడ్‌ఎక్స్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 767 కార్గో విమానం.. ముందు ల్యాండింగ్ గేరు లేకుండానే దిగింది. దీనిపై తుర్కియే అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## 10లో 625 మార్కులకి 624 మార్కులు!
## ఒక్క మార్కు కోసం రీ-కౌంట్‌కి సిద్ధం!



పరీక్షలు ముగిసి పోయాయి.. ఫలితాలు వెల్లడి అవుతున్నాయి. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో ఇంటర్, పదోతరగతి ఫలితాలు వెలువడగా.. విద్యార్థులు ప్రతిభ కనబర్చిన సంగతి విదితమే. పేద, మధ్యతరగతికి చెందిన స్టూడెంట్స్ మంచి స్కోర్ చేశారు. ఇదిలా ఉంటే.. ఇప్పుడు కర్ణాటకలో ఎస్ఎస్ఎల్సీ (పదో తరగతి)రిజల్ట్ వచ్చాయి. ఈ ఫలితాల్లో కూడా పేద విద్యార్థులు, రైతుల పిల్లలు టాపర్స్‌గా నిలవడం విశేషం. కాగా, 625 మార్కులకు గానూ .. 625 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది అందరి దృష్టిని ఆకర్షించింది రైతు బిడ్డ బాగల్ కోటేకు చెందిన అంకిత బన్నప్ప కొన్నూరు. ఆ తర్వాత 624 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు ఏడుగురు విద్యార్థులు. వారిలో ఒకరు బెంగళూరుకు చెంది మేధా శెట్టి. ఈమెకు 625కు గానూ.. 624 మార్కులు వచ్చాయి. స్టేట్ సెకండ్ ర్యాంక్ రావడంతో ఉబ్బితబ్బిబ్బు అయిపోతున్నారు ఆమె పేరెంట్స్, టీచర్స్. బెంగళూరులోని బనశంకరిలోని హోలీ చైల్డ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో చదువుకుంది మేధా. విద్యార్థిని ఇన్ని మార్కులు సాధించినందుకు అభినందనలు తెలియజేస్తున్నారు ఆమె స్కూల్ యాజమాన్యం. కానీ ఆమె ఒక్క మార్కు కోల్పోవడంపై కాస్త నిరాశ వ్యక్తం చేసింది మేధా. తాను టాపర్ అవుతానని ఊహించానని, ఒక్క మార్కు తక్కువ వచ్చి రెండో ర్యాంక్ సాధించానని ఆవేదన వ్యక్తం చేసింది. తనకు సంస్కృతంలో ఒక్క మార్కు తక్కువ వచ్చిందని, తిరిగి రీకౌంటింగ్ కోసం దరఖాస్తు చేస్తానని చెప్పింది మేధా. ఆమె మీడియాతో మాట్లాడుతూ..టీచర్ల కృషి.. తన ఫలితమే ఈ విజయానికి కారణమని వెల్లడించింది. ఆరు సబ్జెక్టుల్లో ఐదింటికి నూరు శాతం మార్కులు సాధించానని, సంస్కృత సబ్జెక్టులో ఒక్క మార్క్ తగ్గిందని, ఆ సబ్జెక్టులోనూ 100కి 100 మార్కులు రాశానని, ఒక్క మార్కు ఎలా తక్కువ వచ్చిందో తెలియదని పేర్కొంటూ.. రీ కౌంటింగ్ కోసం అప్లై చేస్తానని చెప్పింది. స్టేట్ ఫస్ట్ వస్తానని ఊహించానని పేర్కొంది. టీచర్లు ఏదీ చెబితే.. అలా ఫాలో అయిపోయాదానన్ని.. గంటల పాటు చదివినట్లు తెలిపింది. టీచర్స్, తల్లిదండ్రులు మద్దతుతోనే తాను సెకండ్ ర్యాంక్ సాధించినట్లు తెలిపింది. తనకు డాక్టర్ కావాలని ఉందని తెలిపింది. ఆ దిశగా అడుగులు వేస్తానని పేర్కొంది. కాగా, ఆమెకు బంధువలు, ఇతరులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## రేపటి నుంచి 3 రోజుల పాటు వైన్స్ బంద్



మందుబాబులకు షాక్..రేపటి నుంచి 3 రోజుల పాటు వైన్స్ బంద్ కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఎంపీ ఎన్నికలు ఉన్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ తాజాగా కీలక ఆదేశాలు జారీ చేసింది. మద్యం దుకాణాలను 3 రోజుల పాటు మూసి వేయాలని ఆదేశించింది. దీంతో ఇవాళ సాయంత్రం ఆరు గంటల నుంచి 13 సాయంత్రం వరకు మూతబడనున్నాయి వైన్ షాపులు. ఈ మే 12, మే13 రోజులను డ్రై డేగా ప్రకటించారు. మరోవైపు ఎన్నికల ఫలితాలు వెలువడే జూన్ 4న కూడా మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. దీంతో మందుబాబులు ఆందోళన చెందుతున్నారు.

# జనం కోసం 45 నిమిషాలపాటు రాహుల్ ఎదురుచూపు



చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి మూడు పార్లమెంటరీ నియోజవర్గాల ప్రచార సభ. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో పార్టీ బలప్రదర్శనకు బహిరంగ వేదిక. వచ్చింది కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ప్రధాని అభ్యర్థి, పార్టీ జాతీయ స్టార్ క్యాంపెయినర్ రాహుల్ గాంధీ. ఆయన అక్కడికి వచ్చే లోగా సభ నిండలేదు. పట్టుమని 100మంది కూడా అక్కడ లేరు. కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. జనం లేరన్న విషయం తెలుసుకున్న రాహుల్ బయటే ఆగిపోయారు. కారవాన్ కూడా దిగలేదు. కాంగ్రెస్ నేతల్లో ఆందోళన మొదలైంది. తత్తరబిత్తర అయిపోయి, ఎవరికి వారు పురమాయింపుల్లోకి దిగారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా వ్యాన్ దిగి, రోడ్డుమీదికి వచ్చారు. స్టేడియం గేటు వద్ద నిలబడి ప్రజల్ని లోపలికి పంపే పనిలోకి దిగారు. అప్పుడే డీసీఎం దిగుతున్న ప్రజలను 'లోపలికి పదండి..' అంటూ పురమాయించారు. భద్రతా సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు కూడా అక్కడున్న వారిని స్టేడియం లోపలికి పంపుతూ కనిపించారు. ఇట్లా 'జనసమీకరణ' 45 నిమిషాలపాటు సాగింది. అంతసేపూ సీఎం రేవంత్ రోడ్డుపైనే వేచి చూశారు. రాహుల్‌గాంధీ కారవాన్‌లోనే ఉండిపోయారు. చివరకు 7.10 గంటలకు రాహుల్ వేదిక మీదికి వచ్చారు. ఎట్టకేలకు కొంతమంది జనం రావడంతో సభ మొదలైంది. బహిరంగ సభ ముగిసే సమయానికీ మైదానంలో రెండు వేల మంది కూడా లేరు. రాహుల్‌కూడా నిరాసక్తంగా కనిపించారు. 16 నిమిషాల్లోనే ఆయన తన ప్రసంగం ముగించారు. ఎలాగోలా సభ ముగియడంతో అక్కడున్న కాంగ్రెస్ నాయకులు ఊపిరి పీల్చుకున్నారు. కానీ అప్పటికే రాజకీయవర్గాల్లో దుమారం చెలరేగింది. కాంగ్రెస్‌లో కలవరం మొదలైంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రం.. అందునా 14 సీట్లు గెలుస్తున్నామంటూ ముఖ్యమంత్రే చెప్పుకుంటూ తిరుగుతున్న వేళ.. సరూర్‌నగర్ సభ అట్టర్‌ఫ్లాప్ కావడం కాంగ్రెస్ నాయకత్వానికి మింగుడుపడని పరిణామంగా మారింది. పార్టీ రాష్ట్ర సారథి, ముఖ్యమంత్రి రేవంత్ స్వయంగా రోడ్డుమీదికి వచ్చి జన సమీకరణకు దిగడంతో.. కాంగ్రెస్ శ్రేణులు నివ్వెరపోయాయి. పార్లమెంటు ఎన్నికలపై అంతోఇంతో ఆశలు పెట్టుకున్న ఆ పార్టీ శ్రేణుల్లో ఒక్కసారిగా నిస్తేజం ఆవరించింది. ఇటీవల చేవెళ్ల పార్లమెంటు పరిధిలోని బాలాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి కార్నర్ మీటింగూ జనం లేక వెలవెలబోయింది. కానీ, ఈసారి దానిని మించి.. అదీ రాహుల్‌గాంధీ సభకు ఈ తరహా ప్రజావ్యతిరేకతను కాంగ్రెస్ నాయకులు ఊహించలేకపోయారు. దీంతో.. రాహుల్ ముందే రాష్ట్ర కాంగ్రెస్ పరువు గంగలో కలిసినట్టయ్యిందని వాపోయారు. జనసమీకరణలో విఫలం కావడంపై సభా వేదిక వద్ద నేతల మీద రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి.. మూడు లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల తరఫున ప్రచారం కోసం సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలో గురువారం రాహుల్‌గాంధీ సభను ఏర్పాటు చేశారు. భారీ వేదికతోపాటు మైదానం నిండా కుర్చీలు వేశారు. ఈ సభ సాయంత్రం ఆరు గంటలకు ప్రారంభమవుతుందని పార్టీ ముందుగానే ప్రకటించింది. ఈ మేరకు ఎంపీ అభ్యర్థులు రంజిత్‌రెడ్డి (చేవెళ్ల), సునీతా మహేందర్‌రెడ్డి (మల్కాజిగిరి), కిరణ్‌కుమార్ రెడ్డి(భువనగిరి)తో పాటు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన కాంగ్రెస్ నేతలు, పలువురు ప్రజాప్రతినిధులు ముందుగానే వచ్చారు. ఆ తర్వాత సరిగ్గా ఆరు గంటల సమయంలో రాహుల్‌గాంధీతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జీ దీపాదాస్ మున్షీ, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజ్‌గోపాల్‌రెడ్డి, నేతలు అంజన్‌కుమార్ యాదవ్, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి తదితరులు అక్కడికి చేరుకున్నారు. కానీ అప్పటికి సభా ప్రాంగణంలో కనీసం వంద మంది కూడా లేని పరిస్థితి. దీంతో ఏం చేయాలో తెలియక రాహుల్‌గాంధీ తన వాహనంలోనే ఉండిపోయారు. రేవంత్‌రెడ్డి పరిస్థితిని గుర్తించి%౫% స్టేడియం వెలుపలికి వెళ్లి ప్రజలు సభా ప్రాంగణంలోకి వెళ్లేలా పురమాయించారు. పైగా వస్తున్న డీసీఎంల్లో కూడా పలుచగా వచ్చే జనాన్ని వెంటనే స్టేడియం లోపలికి వెళ్లేలా సీఎం, ఇతర నేతలు, పోలీసులు సూచనలు చేస్తూ వచ్చారు. సభా ప్రాంగణానికి వచ్చిన రాహుల్‌గాంధీ ఏకంగా 45 నిమిషాల పాటు ప్రజల కోసం వేచి చూశారు. కానీ పెద్దగా ప్రజలు వచ్చే పరిస్థితి లేకపోవడంతో ఎట్టకేలకు సాయంత్రం 7.10 గంటలకు రాహుల్ సభా వేదికపైకి వచ్చారు. అప్పటికీ ప్రాంగణంలో కుర్చీలన్నీ దాదాపుగా ఖాళీగా దర్శనమిచ్చాయి. ఇక లాభం లేదనుకుని వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రసంగాన్ని ప్రారంభించారు. సీఎం ప్రసంగిస్తుండగానే చాలామంది మహిళలు వెనక్కి వెళ్లిపోవడం కనిపించింది. దీంతో రేవంత్ తన ప్రసంగాన్ని అర్ధాంతరంగా ముగించి%౫% రాహుల్‌గాంధీ మాట్లాడాల్సిందిగా కోరారు. దీంతో రాహుల్ కూడా తన ప్రసంగాన్ని త్వరగానే ముగించారు. దీంతో సభకు వచ్చిన కాంగ్రెస్ నేతల ముఖాల్లో నిరాశ, నిస్పృహలు కనిపించాయి. మల్కాజిగిరి, చేవెళ్ల లోక్‌సభ స్థానాల మధ్యలో ఉన్న ఈ సభా ప్రాంగణం చుట్టుపక్కల భువనగిరి లోక్‌సభ స్థానం పరిధిలోని ప్రాంతాలకు చెందిన వారు కూడా పెద్ద ఎత్తున నివాసముంటారు. అయినప్పటికీ సభకు ప్రజలు రాకపోవడంపై తీవ్రస్థాయిలో చర్చ జరుగుతున్నది. కాంగ్రెస్ పార్టీపై క్షేత్రస్థాయిలో ఉన్న వ్యతిరేకతకు ఇదో నిదర్శనమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రాహుల్ సభలో ఖాళీ కుర్చీలు కనబడడం కన్నా.. ముఖ్యమంత్రి సహా నేతలందరూ రోడ్డుమీదికి వచ్చి ప్రజల్ని సభలోకి పంపేందుకు ప్రయత్నించడం చూసి అక్కడున్న పాత్రికేయులూ నివ్వెరపోయారు. చిన్న సభనూ నింపడానికి కాంగ్రెస్ నాయకులు ఆపసోపాలు పడటం వారిని విస్తుపోయేలా చేసింది. 3 పార్లమెంటరీ నియోజకవర్గాల సభ ముగిసేసరికి ముఖ్యనాయకులకు మూడు చెరువుల నీళ్లు తాగినంత పనైందని పలువురు అభిప్రాయపడ్డారు. 'కాంగ్రెస్ ప్రచారఢంకా సరూర్‌నగర్ సభతో బద్దలైంది. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీ తెలంగాణలో కనీసం ఒక్క సీటయినా గెలుస్తుందా అన్న అనుమానాలు మొదలయ్యాయి. మూడు పార్లమెంటరీ నియోజకవర్గాల ఉమ్మి సభకు నాయకులు, అభ్యర్థులూ జనసమీకరణ చేయలేదా? లేక చేసినా జనం రాలేదా? అన్న ప్రశ్నలు మొదలయ్యాయి' అని సీనియర్ పాత్రికేయుడు ఒకరు చెప్పారు. చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి పార్లమెంటరీ సెగ్మెంట్లలో ఈసారి కాంగ్రెస్ కథ ఒడిసినట్టేనని, ఆ పార్టీకి ఓటమి ఖాయమైనట్టుగా కనిపిస్తున్నదని ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధి ఒకరు అభిప్రాయపడ్డారు. రాహుల్‌గాంధీ సభకు జనం రాకపోవడంపై కాంగ్రెస్ నేతలు అనధికారిక సంభాషణల్లో వింత వింత కారణాలు చెప్పుకొచ్చారు. 'సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం లోపలికి వెళ్లేందుకు మూడుదారులున్నాయి. ఇందులో రెండు దారులు సాధారణ ప్రజలకు, ఒక దారిని వీఐపీల రాకపోకలకు వినియోగిస్తారు. ఎన్నికల సమయంలో స్టేడియంను డీఆర్సీ సెంటర్‌గా వాడుతున్నారు. ఎన్నికల సామగ్రి ఉండడంతో పోలీసులు సామాన్య ప్రజలను ప్రధాన గేట్ నుంచి అనుమతించలేదు. ప్రజలను డాక్టర్స్ కాలనీ నుంచి వెళ్లమనడంతో సభకు వచ్చిన వారు లోపలికి వెళ్లేందుకు కొంత ఇబ్బందులు ఏర్పడ్డాయి' అని వారు సమర్థించుకోచూశారు. మా పార్టీ ప్రభుత్వమే అధికారంలో ఉన్న ఈ సమయంలో కనీసం జనం ఏ గేటునుంచి లోపలివెళ్లాలో కూడా పోలీసులతో చెప్పించుకోలేమా? అసలు కారణం అదికాదు అని ఇంకొకరు వ్యాఖ్యానించారు. ప్రజల రాక నెమ్మదిగా సాగుతుండడంతో సీఎం రేవంత్‌రెడ్డి స్టేడియం బయటకు వచ్చారు. ఆ సమయంలో కొందరు డీసీఎం నుంచి దిగుతున్నారు. సీఎం కాన్వాయ్‌ను స్టేడియం బయట ఆపి ప్రజలను తొందరగా లోపలికి వెళ్లేందుకు వీఐపీ గేట్ నుంచి అనుమతించినట్టు పోలీసులు చెప్పారు. రాష్ట్రంలో ఐదు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత కనిపిస్తున్నది. ముఖ్యంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు సరిగా లేకపోవడం ఒకవంతైతే.. సాగు, తాగునీరు, కరెంటు కోతలు ప్రజలను తీవ్రస్థాయిలో ఇబ్బంది పెట్టాయి. దీంతో కాంగ్రెస్‌పై ప్రజల్లో ఒక రకమైన వ్యతిరేకత వ్యక్తమవుతుంది. ఇదే సరూర్‌నగర్ రాహుల్ సభలో ప్రతిబింబించిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కేంద్రం ఏమీ ఇవ్వలేదని 'గాడిద గుడ్డు' బొమ్మతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే.. గ్యారెంటీల పేరుచెప్పి కాంగ్రెస్ కూడా తమకూ అదే ఇచ్చిందన్న భావనతో ప్రజలు ఉన్నారని, అందుకే కాంగ్రెస్ సభలకు స్పందన కొరవడిందని ప్రముఖ విశ్లేషకుడు ఒకరు అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికల ఫలితాలకు జనం రాని రాహుల్ సభే నిదర్శనమని ఆయన చెప్పారు. పోలింగ్‌కు నాలుగు రోజుల ముందు ఎన్నో అంచనాలు పెట్టుకున్న రాహుల్ సభ అట్టర్‌ఫ్లాప్ కావడం, రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులపై ప్రభావం చూపుతుందని భావించిన నాయకత్వం నష్టనివారణకు దిగింది. సభ వైఫల్యం నుంచి ప్రజలు, మీడియా దృష్టిని మరల్చేందుకు ప్రయత్నించింది. సరూర్‌నగర్ సభ తర్వాత రాహుల్‌గాంధీ అప్పటికప్పుడు ఓ సిటీ బస్ ఎక్కారు. కాంగ్రెస్ నాయకులు కూడా ఆయనను అనుసరించారు. బస్సులో కాంగ్రెస్ కరపత్రాలను రాహుల్ ప్రయాణికులకు పంచిపెట్టారు. కొద్దిసేపటి తర్వాత బస్సుదిగి తిరిగి తన కారవాన్‌లోకి వెళ్లిపోయారు. అది హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని ఇండోర్‌స్టేడియం. అక్కడ కాంగ్రెస్ ఎన్నికల సభ.. ఒకటి కాదు రెండు కాదు. చేవెళ్ల, మల్కాజిగిరి, భువనగిరి మూడు లోక్‌సభ నియోజవర్గాల ప్రచార సభ. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రంలో పార్టీ బలప్రదర్శనకు బహిరంగ వేదిక. వచ్చింది ఆషామాషీ వ్యక్తి కాదు.. వచ్చింది కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, ప్రధాని అభ్యర్థి, పార్టీ జాతీయ స్టార్ క్యాంపెయినర్ రాహుల్ గాంధీ. ఆయనతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మూడు నియోజకవర్గాల కాంగ్రెస్ అభ్యర్థులు. సభ 6 గంటలకు మొదలన్నారు. రాహుల్ సరిగ్గా ఆ సమయానికే స్టేడియం వద్దకు చేరుకున్నారు. కానీ, సభలో పట్టుమని కొన్ని డజన్ల మంది కూడాలేరు. దీంతో కాంగ్రెస్ ముఖ్యులు బిత్తరపోయారు. ఏం చెయ్యాలో అర్థంకాని పరిస్థితి. రాహుల్‌ను కారవాన్‌లోనే కూర్చోబెట్టారు. రాహుల్ దాదాపు గంటసేపు వ్యాన్‌లోనే జనం కోసం వేచిచూస్తూ ఉండిపోయారు.రాహుల్‌తో పాటే ఉన్న రేవంత్ వ్యాన్ దిగారు.. జనం ఎందుకు రాలేదు చెప్మా అని విస్తుపోయారు. అక్కడ ఉన్న పోలీసులను ఆరా తీయడం మొదలుపెట్టారు. తానే స్వయంగా రంగంలోకి దిగి బయటఉన్న కొద్దిపాటి జనాన్ని స్టేడియంలోకి పంపే పనిలో పడ్డారు.

# తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ చేస్తాం

ఈ ఎన్నికలు అభివృద్ధికి, స జిహాద్‌కు మధ్య పోరు

రాహుల్‌వి చైనా గ్యారెంటీలు, మోదీవి భారత్ గ్యారెంటీలు

కాంగ్రెస్ రామమందిరాన్ని వ్యతిరేకించింది

మజ్లిస్, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటే

షరియత్, ఖురాన్ ఆధారంగా రాష్ట్రాన్ని నడిపిస్తున్నారు



తెలంగాణలో డబుల్ డిజిట్ స్కోరు సాధిస్తాం. మూడు విడతల్లో జరిగిన ఎన్నికల్లో 200 సీట్లకు పైగా స్థానాలు గెలుస్తాం. దేశవ్యాప్తంగా 400 స్థానాలను కైవసం చేసుకుంటాం" అని బీజేపీ అగ్రనేత, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. మోదీ మూడోసారి అధికారంలోకొస్తే రిజర్వేషన్లు రద్దవుతాయంటూ కాంగ్రెస్ అబద్ధాలను ప్రచారం చేస్తోందని, తద్వారా ఎన్నికల్లో గెలిచేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. పదేళ్లు పూర్తి మెజారిటీతో ప్రభుత్వాన్ని నడిపామని.. మరి రిజర్వేషన్లు రద్దయ్యాయా? అని ప్రశ్నించారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం చేస్తూ, ఈ వర్గాల రిజర్వేషన్ల నుంచి ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు ఇస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం నుంచి 10 లోక్‌సభ స్థానాలను బీజేపీకి ఇస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని, పైగా రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్‌వన్ చేస్తామని హామీ ఇచ్చారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో బీజేపీ ఎన్నికల ప్రచారసభలో అమిత్ షా మాట్లాడారు. ఈ ఎన్నికలు మోదీ, రాహుల్‌గాంధీకి మధ్య జరుగుతున్న పోరు అని.. దేశాభివృద్ధికి, జిహాద్‌కు మధ్య జరుగుతున్న పోరు అని చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీలు చైనా గ్యారెంటీలు అని, మోదీవి భారతీయ గ్యారెంటీలు అని చెబుతూ మోదీ మేనిఫెస్టోలో ఏం చెప్పారో అవి తప్పకుండా అమలు చేస్తారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ 70ఏళ్లు అయోధ్యను పట్టించుకోలేదని, ఆ పార్టీ రామ మందిర నిర్మాణాన్ని వ్యతిరేకించిందని విమర్శించారు. కాంగ్రెస్ పరిస్థితి దయానీయంగా తయారైందని, ఆ పార్టీ తరపున పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా దొరకడంలేదని ఎద్దేవా చేశారు. రాహుల్‌గాంధీకి సన్నిహితుడైన భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్ సంతకాన్ని ఫోర్జరీచేసి సస్పెండ్ అయ్యారని, అయినప్పటికీ ఆయన కాళ్లు పట్టుకుని అభ్యర్థిగా నిలబెట్టారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, వరి రూ.500బోనస్, రైతు భరోసా కింద రూ.15వేలు, బాలికలకు స్కూటీలు, తదితర హామీల్లో ఏ ఒక్కటీ నెరవేర్చలేదని విమర్శించారు. ఏ,బీ,సీ (ఎంఐఎం నేత అసదుద్దీన్, బీఆర్ఎస్, కాంగ్రెస్) ఒక్కటేనని, షరియత్, ఖురాన్ ఆధారంగా తెలంగాణను నడిస్తున్నారని ఆరోపించారు. మజ్లిస్ బీఆర్ఎస్, కాంగ్రెస్

### 1500కోట్లతో టెక్స్‌టైల్స్ అభివృద్ధి

దేశవ్యాప్తంగా టెక్స్‌టైల్స్ పార్కుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం రూ.1500 కోట్లు కేటాయించిందని, భువనగిరిలో టెక్స్‌టైల్స్ పరిశ్రమ ఏర్పాటుకు మోదీ కృషి చేశారని అమిత్ షా తెలిపారు. భువనగిరి నుంచి భూపాలపల్లి వరకు, సూర్యపేట-సిద్దిపేట వరకు రూ.140 కోట్లతో జాతీయ రహదారులను నిర్మించామని తెలిపారు. బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను నిర్మించి పేద ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని, జనగామ నుంచి భువనగిరి వరకు రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ, కొమురవెల్లిలో అత్యాధునిక రైల్వేస్టేషన్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రసంగించే ముందు అమిత్ షా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి, స్వర్ణగిరి వెంకటేశ్వరస్వామి, కొమురవెల్లి మల్లన్న, జైన్ మందిర్‌లోని దేవుళ్లను తలుచుకున్నారు

# రఫాపై ఇజ్రాయిల్ దాడిని ఆమోదించిన బైడెన్

ఇజ్రాయిల్ గాజాలోని దక్షిణానగల నగరమైన రఫాపై దాడిని సోమవారంనాడు ప్రారంభించింది. జనాభాను ఖాళీ చేయమని ఆదేశాలు జారీ చేసింది. 12 లక్షల కంటే ఎక్కువ మంది శరణార్థులు(వీరిలో 600,000 కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నారు) ప్రస్తుతం రఫాలో తగినంత ఆహారం, నీరు, పరిశుభ్రత లేదా మందులు లేకుండా దుర్భర పరిస్థితులలో ఆశ్రయం పొందుతున్నారు. ఇజ్రాయిల్ సోమవారం గాజా అంతటా నివాస గహాలపై బాంబుదాడి చేసింది. అనేకమంది మరణించారు. వీరిలోఎక్కువగా మహిళలు, పిల్లలు ఉన్నారు. ఎంతోమంది గాయపడ్డారు. మంగళవారం ఇజ్రాయి రఫా సరిహద్దు క్రాసింగ్ను స్వాధీనం చేసుకుని గాజాలోని ఆకలితో అలమటిస్తున్న జనాభాకు కీలకమైన ఆహారాన్ని మూసివేసింది. మంగళవారం ఒక ప్రసంగంలో అధ్యక్షుడు జో బైడెన్ రఫా నగరంపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడిని సమర్థించాడు. పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణహోమాన్ని సమర్థించ డానికి నీచంగా హోలోకాస్టు ఉపయోగించుకున్నాడు. 'యూదులపై ఈ పురాతన ద్వేషం హోలోకాస్ట్తో ప్రారంభం కాలేదు ఈ ద్వేషం చాలా మంది వ్యక్తుల హదయాల్లో లోతుగాకొనసాగుతూనే ఉంది ఆ ద్వేషం అక్టోబర్ 7, 2023న ప్రాణం పోసుకుంది' అని బైడెన్ ప్రకటించాడు. ఐరోపాలో అత్యంత శక్తివంతమైన పెట్టుబడిదారీ రాజ్యమైన నాజీ జర్మనీలో అరవై లక్షలకుపైగా యూదులను హతమార్చిన హోలోకాస్టు అక్టోబర్ 7 నాటి సంఘటన లతో సమానం చేయడానికి బైడెన్ చేసిన ప్రయత్నం చరిత్రను పూర్తిగా తప్పుదారి పట్టించడమే అవుతుంది. హోలోకాస్టు, గత ఆరు నెలలుగా జరుగుతున్న సంఘటనలకు మధ్యగల ఏకైక సమాంతరం ఏమిటంటే నాజీ జర్మనీలో యూదులకు వ్యతిరేకంగా జరిగిన మారణకాండను తలపించేలా నేడు యూదు దేశమైన ఇజ్రాయిల్ గాజాలోని పాలస్తీనియన్లను హతమారు స్తోంది. గత 75 సంవత్సరాలలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ చేసిన నేరాలను, ఘోరాలను, హత్యాకాండలను బైడెన్ అసలు పట్టించుకోలేదు. బైడెన్ ప్రసంగం అన్ని ముఖ్యమైన విషయాలలో హోలోకాస్ట్ స్మారక కార్యక్రమంలో బెంజమిన్ నెతన్యాహు శుక్రవారం చేసినవ్యాఖ్యలకు అద్దం పట్టింది. రఫాపై దాడి చేసి గాజా మొత్తాన్ని లొంగదీసుకుంటానని ఇజ్రాయిల్ ప్రధాన మంత్రి ప్రతిజ్ఞ చేశాడు. 'ఎన్ని విభేదాలున్నప్పటికీ ఇజ్రాయిల్ భద్రతకు, స్వతంత్ర యూదు రాజ్యంగా ఉనికిలో ఉండటానికి నేను నిబద్ధుడై ఉన్నాను' అని బైడెన్ మంగళవారం చేసిన ప్రసంగంలో గాజాలో ఇజ్రాయిల్ మారణహోమానికి తన పూర్తి మద్దతును పునరుద్ఘాటించాడు. వాస్తవానికి, రఫా దండయాత్రతో బైడెన్ 'ఏకీభవించలేదు'అనే వాదన అబద్ధం. ఇజ్రాయిల్ పాలన ఏమి చేసినా ఎటువంటి పరిణామాలు ఉండవని బహిరంగంగా ప్రకటించడం ద్వారా గాజా జనాభాను ఊచకోత కోయడానికి వైట్ హౌస్ ఇజ్రాయిల్కు ఒక బ్లాంక్ చెక్ ఇస్తోంది. గాజా మారణహౌమాన్ని బైడెన్ సమర్థించడం, యుద్ధ వ్యతిరేక నిరసనలపై అతని అణిచివేత సెమిటిజం వ్యతిరేకతతో ప్రేరేపించబడిందనే వాదన అబద్ధం. వందలాది నిరసనకారులు బైడెన్ పోలీసు అణిచివేతకు గురయ్యారు. వీరు పోలీస్ లాఠీలను, బాష్పవాయువును, రబ్బరు బుల్లెట్లను ఎదుర్కొన్నారు. అరెస్టు చేయబడ్డారు. వారాంతంలో, న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ గాజా మారణహోమానికి వ్యతిరేకంగా నిరసనలను 'ముగిస్తాము' అని బెదిరించాడు. అయితే సెనేటర్ టామ్ కాటన్నిరసనలను 'చిన్న గాజాలు' అని పేర్కొన్నాడు. పోలీసులు నిరసనకారులను గాజాలో ప్రజలను ఇజ్రాయిల్ పరిగణిస్తున్నట్లుగానే పరిగణించాలని సూచించాడు.